ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం 31 అక్టోబర్ 2026 | Saturday 31 octobar 2026 | హైదరాబాద్ Hyderabad | ➩ పేజీలు: 12+12 | ➩ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 192 | Vol.No 28 Issue No .192 | www.visionandhra.in

మియాపూర్ 550 ఎకరాలపై
సుప్రీం తీర్పు చారిత్రాత్మక విజయం

- రూ. 50 వేల కోట్ల సర్కార్ భూమి కబ్జా నుంచి విముక్తి, తెలంగాణ ప్రజలదే ఈ గెలుపు
- రూ. 1.5 లక్షల కోట్ల భూములను కాపాడిన ప్రజా ప్రభుత్వం

తెలంగాణ స్టేట్ బ్యూరో విజన్ ఆంధ్ర అక్టోబర్ 30, ఢిల్లీ: రంగారెడ్డి జిల్లా మియాపూర్ లోని సర్వే నంబర్లు 100, 101లో ఉన్న 550 ఎకరాల భూమిపై సర్వహక్కులూ ప్రభుత్వానికే చెందుతాయని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని, ఇది తెలంగాణ ప్రజల గొప్ప విజయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, దాదాపు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడినందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు తెలంగాణ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కబ్జాదారుల కుట్రను తిప్పికొట్టాం

కాలనీల ముసుగులో మియాపూర్ లోని 550 ఎకరాల సర్కారు

మిగతా 9లో..

సింగరేణి కార్మికులకు
మరో బోనస్..

ఒక్కొక్కరికి రూ.1.10 లక్షలు!

- సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.10 లక్షల చొప్పున చెల్లింపు
- నవంబర్ 5న కార్మికుల ఖాతాల్లోకి రూ. 419 కోట్లు జమ
- దసరా, దీపావళి బోనస్‌లు కలిపి ఒక్కో కార్మికుడికి రూ. 2.65 లక్షల లబ్ధి
- సుమారు 38,000 మంది కార్మికులకు ప్రయోజనం

మిగతా 9లో..

బియ్యం మాఫియా
భయంకర దోపిడీ

- సామాన్యుడి పొట్ట మీద పిడుగు

ఎల్ నినో పేరుతో కృత్రిమ కొరత సృష్టి, కిలో రూ.95, 25 కిలోల బ్యాగ్ రూ.2,700కి అమ్మకాలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30: తెలంగాణ వ్యాప్తంగా బియ్యం మాఫియా మరోసారి తన భయంకరమైన రూపాన్ని బయటపెట్టింది. సామాన్య ప్రజల ప్రాణాధారమైన బియ్యం విషయంలోనే అక్రమాలకు పాల్పడుతూ, వారి రక్తం తాగుతోంది. ఎల్ నినో ప్రభావం పేరును అడ్డుపెట్టుకుని, వరి దిగుబడి తగ్గుతుందని, రాబోయే రోజుల్లో బియ్యం దొరకడం కష్టమవుతుందని అబద్ధపు ప్రచారాన్ని విస్తృతంగా చేస్తున్నారు. ఈ ప్రచారంతోనే ప్రజల్లో భయాందోళన సృష్టించి, గోడౌన్లలో వేలాది బస్తాల బియ్యాన్ని దాచి ఉంచుతున్నారు. బయట మార్కెట్లో బియ్యం లేనట్టు, దొరకడం కష్టమన్నట్టు కృత్రిమ కొరతను సృష్టించి, ధరలను ఒక్కసారిగా ఆకాశానికెత్తిస్తున్నారు. గత కొన్ని నెలల వరకు పరిస్థితి వేరుగా ఉండేది. మంచి రకం బియ్యం కిలో రూ.60 నుండి రూ.70 మధ్య సామాన్య ప్రజలకు సులభంగా లభించేది. మధ్యతరగతి కుటుంబాలు, పేద కుటుంబాలు నెలకు సరిపడా

మిగతా 9లో..

హైస్పీడ్ రైల్ల మార్గాల పనులు
వేగవంతం చేయండి

- నూతన రైలు మార్గాల మంజూరుకు అనుమతులు ఇవ్వండి
- అనంతారంలో మెగా ఫ్లైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు చేయండి
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ: తెలంగాణకు ప్రకటించిన హైస్పీడ్ రైల్ల పనులు వేగవంతం చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ - పుణె, హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్ - చెన్నై కారిడార్లకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించి, కొన్ని మార్పులను

మిగతా 9లో..

బిజెపి పొత్తుకే
టీఆర్ఎస్ తహతహ..

- చంద్రబాబును పొగడ్తలతో ప్రసన్నం చేసుకునే కుట్ర, బీజేపీ పొత్తు కోసమే బిఆర్ఎస్ తహతహ
- మహబూబ్‌నగర్ వదులుకుని నల్గొండ కోసం స్కెచ్, దమ్ముంటే ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించండి

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30: బీఆర్ఎస్ లోని బావ బామ్మర్దులు ఒకవైపు బీజేపీతో పొత్తు కోసం తహతహ లాడుతూ, మరోవైపు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడును తెగ

మిగతా 2లో..

పార్టీ మారే ఆలోచనలో
మంత్రి, ఆయన కొడుకు (ఎంపీ)?

- కాంగ్రెస్ లో అసంతృప్తి పెరుగుతోంది, బీజేపీ వైపు చూపు...
- ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో భారీ మార్పుకు సంకేతాలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30: తెలంగాణ రాజకీయాల్లో మరోసారి సంచలన చర్చ మొదలైంది. ఉత్తర తెలంగాణకు చెందిన ఓ కీలక మంత్రి, ఆయన కొడుకు అయిన ఎంపీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, పార్టీ మారేందుకు అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి చేసుకున్నారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలువురు నేతల అసంతృప్తి గురించి అప్పుడప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇప్పుడు ఒకే కుటుంబానికి చెందిన మంత్రి, ఎంపీ

ఇద్దరూ కలిసి పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం రావడం వల్ల ఈ చర్చ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

మిగతా 2లో..

తెలంగాణ ఓటర్లకు
ఈసీఐ ఊరట

: SIR గడువు పొడిగింపు

క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారానికి నవంబర్ 26 వరకు సమయం

తుది జాబితా ప్రచురణ నవంబర్ 30న, ఓటర్ల పేర్ల నమోదుపై స్పష్టత

మీ పేరు జాబితాలో ఉందో లేదో ఇప్పుడే తనిఖీ చేయండి: అధికారుల విజ్ఞప్తి

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

మిగతా 2లో..

రాష్ట్రంలో పంటలు వేయవద్దంటున్న
సీఎం అధికారంలో ఉండొద్దు..!

- ఆనాడు ఆదివాసీలను పిట్టలను కాల్చినట్లు కాల్చిన ఘనత కాంగ్రెస్ దే..!

- ఆదిలాబాద్ జిల్లాలో ఎకరం నీళ్లు ఇవ్వని బీఆర్ఎస్.. ఏ ముఖం పెట్టుకొని ఇక్కడ గర్జన సభ పెడుతుంది.?
- చనఖా - కొరటా ప్రాజెక్ట్ ను 368 కోట్ల నుంచి రూ. 2100 కోట్ల పెంచి భారీ అవినీతి..!
- ఈ సొమ్ము గుంటనక్క మింగిందా? బీఆర్ఎస్ ఖాతాలో చేరిందా సమాధానం చెప్పాలి..!
- సామాజిక న్యాయమని మాట్లాడటం కాదు.. చేతల్లో చేసి చూపిస్తున్నాం..
- నాగోబా తల్లి దయతో మా పార్టీ తొలి జెండా ఇక్కడ నుంచే ఎగురుతుంది..!
- ఆదిలాబాద్ పాంచజన్య సంకల్ప సభలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత..

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : విప్లవానికే వన్నె తెచ్చిన ఇంద్రవెల్లి పుణ్యభూమికి పాదాభివందనం, స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఈ ప్రాంత మహనీయులు రామ్ జీ గొండు, వన్నెల ఎల్లన్న, వెడమ రాము గార్లను గుర్తు చేసుకుంటూ, జల్, జంగల్, జమీన్ అంటూ పోరాటం చేసిన కొమురం భీమ్ లను మనస్ఫూర్తిగా తలుచుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామంటూ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లో జరిగిన తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సంకల్ప సభలో ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్కంఠ భరితంగా సభను ఉద్దేశించి ప్రసంగం ప్రారంభించారు. మొదట ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఆనాడు తమ పంటను దోచుకుంటున్న వాళ్ల నుంచి

మిగతా 2లో..

హైదరాబాద్‌లో నిరసన చేపట్టే ముందు
అమిత్ షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం
- ప్రభుత్వ భూముల పరిరక్షణ చారిత్రాత్మక విజయం,
- ఢిల్లీ నిరసనకు తెలంగాణ నుండి వేలాది మంది తరలింపు

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30, గాంధీభవన్: తెలంగాణ ప్రభుత్వం కోర్టులో సాధించిన చారిత్రాత్మక విజయంపై రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రజల పక్షాన హర్షం వ్యక్తం చేశారు. వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవడం తెలంగాణ ప్రభుత్వ న్యాయ పోరాటానికి దక్కిన గొప్ప విజయమని, ఈ విజయం సాధించినందుకు ముఖ్యమంత్రికి, న్యాయ వ్యవస్థకు

మిగతా 2లో..

మూసీ ప్రక్షాళనకు
మేము వ్యతిరేకం కాదు

- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- విపక్షాల 'మాక్ పార్లమెంట్' ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ

మిగతా 2లో..

సీఎం కుర్చీలో కూర్చున్నా
రియల్ ఎస్టేట్ వ్యాపారిలా రేవంత్ వ్యవహారం

- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ సంచలన విమర్శలు

- రేవంత్ కుటుంబం ఎక్కడ పడితే అక్కడ అప్పనంగా భూములు కబ్జా
- మియాపూర్ భూములు పేదలకే వాడాలి, మళ్లీ దందాలకు పాల్పడితే ఊరుకోం: హెచ్చరిక
- మేధావుల మౌనం దుర్మార్గుల దౌర్జన్యం కన్నా ప్రమాదకరం
- మూడేళ్లలో ఒక్క హామీ అమలు కాలేదు, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30, తెలంగాణ భవన్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కుర్చీలో కూర్చున్నా రియల్ ఎస్టేట్ వ్యాపారిలా మాత్రమే వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్లో నిర్వహించిన

మిగతా 2లో..

అర్నబ్ తుపాను చివరి బాధితుడికి
సాయం అందేవరకు విశ్రమించేది లేదు

- అర్నబ్ తుపానుతో ఏపీ అతలాకుతలం
- యుద్ధప్రాతిపదికన విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణ పనులు
- దాదాపు 3.5 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టం
- భారీ వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాలు, భూగర్భ జలమట్టాలకు గణనీయమైన ప్రయోజనం
- క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా మాట్లాడుతూ పనులను వేగవంతం చేస్తున్న ముఖ్యమంత్రి

అమరావతి : అర్నబ్ తుపాను సృష్టించిన విలయం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. "తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సహాయం అందేంత వరకు, ప్రతి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నేను విశ్రమించను" అని ఆయన స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఇదే సంకల్పంతో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత నాలుగు రోజులుగా టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు, క్షేత్ర స్థాయి పర్యటనలతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ

మిగతా 2లో..

సీఎం కుర్చీలో కూర్చున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిలా రేవంత్ వ్యవహారం

ప్రతిక సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం చేతిలోకి వచ్చిన తర్వాత పాలన కాదు, భూ దందాలే ప్రధాన అజెండాగా మారిందని ఆయన ఆరోపించారు. రేవంత్ కుటుంబం ఎక్కడ పడితే అక్కడ అప్పనంగా భూములను కబ్జా చేస్తోందని దాసోజు శ్రవణ్ ఫైర్ అయ్యారు. విలువైన ప్రభుత్వ భూములను, పేదల భూములను కూడా వదలకుండా కొల్లగొడుతున్నారని ఆరోపించారు.

మియాపూర్ భూముల వివాదంపై గొప్పలు దేనికి?

మియాపూర్ భూముల వివాదం 1995 నుంచి కోర్టుల్లో ఉందని దాసోజు శ్రవణ్ గుర్తు చేశారు. దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో ఉన్న ఈ అంశంపై ఇప్పుడు తీర్పు వస్తే అంతా తామే చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. మియాపూర్ భూములను పేదల కోసం, ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ భూములను అడ్డం పెట్టుకుని మళ్లీ దందాలు చేస్తామంటే మాత్రం ఊరుకునేది లేదని, ప్రజల తరఫున పోరాడతామని హెచ్చరించారు.

మేధావుల మౌనం ప్రమాదకరం

మేధావుల మౌనం దుర్మార్గుల దౌర్జన్యం కన్నా ప్రమాదకరమైందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, దోపిడీని చూస్తూ కూడా మేధావులు, మేధావి వర్గాలు నోరు మెదపకపోవడం వల్లనే దౌర్జన్యం పెరిగిపోతుందని విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు విషయంలో గ్రాడ్యుయేట్స్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. చదువుకున్న తమ ఓటును నమోదు చేసుకోకపోతే, అన్ని వర్గాల వారిని ఇబ్బంది పెడుతున్న రేవంత్ సర్కార్ కు ఎలా బుద్ధి చెబుతారని ప్రశ్నించారు. గ్రాడ్యుయేట్లు తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదులో బీఆర్ఎస్ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని, ప్రతి గ్రాడ్యుయేట్ ను కలిసి ఓటు నమోదు చేయించాలని దాసోజు శ్రవణ్ పిలుపునిచ్చారు.

మూడేళ్ల పాలన, ఒక్క హామీ లేదు

మూడేళ్లు గడిచినా రేవంత్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఫైర్ అయ్యారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ గాలికొదిలేసి, విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. రాష్ట్రంలో సాగునీటికి, తాగునీటికి తీవ్ర కొరత ఏర్పడిందని, రైతులు, పేదలు నీళ్ల కోసం అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్రాన్ని పట్టించుకోకుండా ఢిల్లీకి డబ్బు సంచులు మోస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ దొందూ దొందే అన్నట్లుగా ప్రజలను నయవంచనకు గురిచేస్తున్నాయని దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటి మాటలతో మోసం చేస్తే, మరొకటి చేతలతో మోసం చేస్తోందని, రెండూ ప్రజా వ్యతిరేక విధానాలతోనే ముందుకు పోతున్నాయని ఆయన అన్నారు.

అర్నబ్ తుపాను చివరి బాధితుడికి సాయం అందేవరకు విశ్రమించేది లేదు

సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇవాళ పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు ప్రాంతంలో రెండో రోజు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ముందు కూడా ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో సాధించిన పురోగతిని అధికారులు ఆయనకు వివరించారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటుండటంతో, యంత్రాంగం మొత్తం యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది.

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

తుపాను కారణంగా అతలాకుతలమైన వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టేందుకు వివిధ శాఖలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన 5,404 గ్రామాలకు గాను, శుక్రవారం ఉదయం 10 గంటల నాటికి 4,881 గ్రామాలకు (దాదాపు 90%) విద్యుత్‌ను పునరుద్ధరించారు. దెబ్బతిన్న 552 సబ్‌స్టేషన్లలో 513 (93%) తిరిగి పనిచేయడం ప్రారంభించాయి. విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరించబడింది. అయితే, తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్న కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పనులు ఇంకా కొనసాగుతున్నాయి. కోనసీమలో 316 గ్రామాలకు గాను 87, పశ్చిమ గోదావరిలో 318 గ్రామాలకు గాను 154 గ్రామాల్లోనే విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ రెండు జిల్లాల్లోనే ఇంకా 393 గ్రామాలకు విద్యుత్ అందించాల్సి ఉంది. కృష్ణా జిల్లాలో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 915 గ్రామాల్లో 867 గ్రామాలకు సరఫరాను పునరుద్ధరించారు. మరోవైపు, దెబ్బతిన్న 1,045 మొబైల్ టవర్లలో 661 పనిచేయడం ప్రారంభించాయి. ఆర్అండ్‌బీ రహదారులపై కూలిన 2,270 చెట్లను తొలగించి, 137 చోట్ల నిలిచిపోయిన రాకపోకలను 119 చోట్ల పునరుద్ధరించారు.

భారీ నష్టం.. మరోవైపు జల సమృద్ధి

తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన రంగాలు తీవ్రంగా నష్టపోయాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, 16 జిల్లాల్లో 3,52,254 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23,211 హెక్టార్లలో ఉద్యాన పంటలు నీట మునిగాయి. ఈ నష్టంపై వాస్తవ పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయి. వారికి క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని వివరించి, గరిష్ఠంగా కేంద్ర సహాయం పొందేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఒకవైపు ఇంత నష్టం జరిగినప్పటికీ, కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర జల వనరులకు ఊహించని మేలు చేశాయి. అక్టోబర్ 26 నుంచి 29 వరకు కురిసిన వర్షాల వల్ల రాష్ట్రానికి సుమారు 380 టీఎంసీల నీరు లభించినట్లు అధికారులు అంచనా వేశారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా రాష్ట్రంలోని రిజర్వాయర్లలో అదనంగా 4.68 టీఎంసీల నీటిని నిల్వ చేయగా, మరో 5-6 టీఎంసీలు చేరే అవకాశం ఉంది. చిన్న నీటిపారుదల చెరువుల్లోకి 22 టీఎంసీల నీరు చేరగా, భూగర్భ జలాలు 44 టీఎంసీల మేర పెరిగాయి. రాబోయే ఐదు రోజుల్లో గొట్టా బ్యారేజీకి 16.24 టీఎంసీలు, మద్దువలసకు 12.01 టీఎంసీల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

బిజెపి పొత్తుకే టిఆర్ఎస్ తహతహ..

పొగుడుతున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఆరోపించారు. వారి చీకటి ఒప్పందం ఏమిటో ఇప్పుడు తెలంగాణ ప్రజలందరికీ అర్థమైపోయిందని చెప్పారు. ఏ నోటితో చంద్రబాబు నాయుడు గురించి అనరాని మాటలు మాట్లాడారో బిఆర్ఎస్ నాయకులకు గుర్తుందా అని ప్రశ్నించిన మహేష్ కుమార్ గౌడ్, ఇప్పుడు బీజేపీతో పొత్తులో భాగంగానే చంద్రబాబును ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో ఆ బావ బామ్మర్దులు నిమగ్నమయ్యారని విమర్శించారు.

చీకటి ఒప్పందం అర్థమైంది : కాంగ్రెస్ పార్టీ మీద అడ్డగోలుగా అబద్ధాలతో యాగి చేసే బిఆర్ఎస్ సోషల్ మీడియా, చంద్రబాబును, టీడీపీని, బీజేపీని ఏమీ అనకుండా పూర్తి మౌనంగా ఉంటున్నప్పుడే వారి చీకటి ఒప్పందం బయటపడిపోయిందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీజేపీతో పొత్తుకు బిఆర్ఎస్ పూర్తిగా సిద్ధమైపోయిందని, అందుకోసమే చంద్రబాబుతో సయోధ్యకు వారు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

సవాల్, స్కెచ్ బయటపెట్టిన టీపీసీసీ చీఫ్ : దమ్ము, ధైర్యం ఉంటే మీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ముందుగా ప్రకటించి చూడాలని బిఆర్ఎస్ కు మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీజేపీకి సాయం చేయడం కోసమే బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని వదులుకుంటోందని, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో వారి సాయం కోసమే ముందే స్కెచ్ వేసుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. మీ దొంగచాటు బంధాన్ని, ఈ చీకటి ఒప్పందాన్ని తెలంగాణ ప్రజల ముందు సాక్ష్యాలతో సహా బయటపెడతామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

పత్రిక ప్రకటన

డాక్యుమెంట్లు పోయినవి

నేను మహమ్మద్ ఫారూక్ తండ్రిపేరు బిఎం హుస్సేన్, నివాసం కొత్తగూడ గ్రామము, ఇంటి నెంబర్ 2-62గా కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా వాసిని . ఈనెల తేదీ 19/9/2026 నాడు కందుకూరు నుండి హైదరాబాద్ కు బస్సు లో ప్రయాణము చేస్తుండగా నా ప్లాట్ కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయి. sale deed link document డాక్యుమెంట్ నంబర్: 1436/2018 పైన పేర్కొన్న డాక్యుమెంట్ల కోసం వెతికినప్పటికీ లభించలేదు. కావున ఈ డాక్యుమెంట్లు ఎవరికైనా లభించినట్లయితే కందుకూర్ పోలీస్ స్టేషన్‌కు లేదా 8125400500 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించగలరు.

పేరు: మహ్మద్ ఫారూక్
మొబైల్ నంబర్: 8125400500
తేదీ: 30/10/2026
స్థలం: కొత్తగూడ (జ) కందుకూరు (ఎ)రంగారెడ్డి జిల్లా

తెలంగాణ ఓటర్లకు ఈసీఐ ఊరట

ప్రక్రియకు సంబంధించి భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల నుంచి వచ్చిన క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలపై నోటీసులు జారీ చేయడం, వాటిని పరిష్కరించే గడువును నవంబర్ 26 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. అలాగే, తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని నవంబర్ 30గా నిర్ణయించింది. దీంతో SIR ప్రక్రియలో భాగంగా పేర్ల నమోదు, సవరణ కోసం ఎదురుచూస్తున్న ఓటర్లకు కొంత ఊరట లభించినట్టైంది.

ఎందుకు ఈ పొడిగింపు?

SIR ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించారు. ఈ సమయంలో కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునేవారు, తమ పేర్లలో తప్పులు సరిదిద్దుకోవాలనుకునేవారు, అలాగే అనర్హుల పేర్లను తొలగించాలని అభ్యంతరాలు తెలిపినవారు అధిక సంఖ్యలో క్లెయిమ్స్ దాఖలు చేశారు. ఆ క్లెయిమ్స్, అభ్యంతరాలన్నింటిపై నోటీసులు జారీ చేసి, విచారణ జరిపి, పరిష్కరించడానికి అధికారులకు తగినంత సమయం ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఈసీఐ ఈ గడువు పొడిగింపు నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఏ ఒక్క ఓటరు కూడా అన్యాయానికి గురికాకుండా, ప్రతి దరఖాస్తును పరిశీలించి తుది జాబితాను ప్రచురించే అవకాశం కలుగుతుంది.

తుది జాబితా ఎప్పుడు?

ఈసీఐ షెడ్యూల్ ప్రకారం నవంబర్ 26 లోపు అన్ని క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించనున్నారు. ఆ తర్వాత నవంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈ తుది జాబితానే రాబోయే ఎన్నికలకు ప్రామాణికంగా ఉంటుంది.

ఓటర్లకు ముఖ్యమైన సూచన

ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మీ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో వెంటనే పరిశీలించుకోండి. మీ పేరు, చిరునామా, వయసు, ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే నిర్ణీత గడువు అయిన నవంబర్ 26 లోపు సంబంధిత అధికారులను సంప్రదించి సరిదిద్దుకోండి. ఓటు అనేది ప్రతి పౌరుడి అత్యంత విలువైన హక్కు. ఆ హక్కును వినియోగించుకోవాలంటే ముందుగా ఓటర్ల జాబితాలో మీ పేరు సరిగ్గా ఉండటం తప్పనిసరి. ఒక్కసారి తనిఖీ చేసుకోండి, మీ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోండి.

హైదరాబాద్‌లో నిరసన చేపట్టే ముందు అమిత్ షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

తాము ప్రత్యేకంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని వివరించారు. ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో 'ఓట్ బచావో - దేశ్ బచావో' నినాదంతో, 'ఓట్ చోర్ - గద్దీ చోర్' అంటూ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం జరుగుతోందని పేర్కొన్నారు. రేపు ఢిల్లీలో జరిగే ఈ మహా నిరసన ప్రదర్శనలో తెలంగాణ నుండి వేలాది మంది కార్యకర్తలు పాల్గొంటారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్లు, లైబ్రరీ చైర్మన్లు సహా ముఖ్య నాయకులందరూ ఢిల్లీకి బయలుదేరినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఈ పోరాటంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందని స్పష్టం చేశారు.

అమిత్ షా పర్యటనపై సూటి ప్రశ్నలు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వచ్చే నెల 2వ తేదీన హైదరాబాద్ కు వస్తున్న నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా ప్రశ్నలు సంధించారు. దేశ హోంమంత్రిగా హైదరాబాద్ కు ఎవరైనా స్వేచ్ఛగా రావచ్చు, పోవచ్చు, అనుమతులు ఇస్తామని చెప్పిన ఆయన, కానీ రాజకీయంగా కొన్ని ప్రశ్నలకు మాత్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల, తెలంగాణ అమరవీరుల త్యాగాల పట్ల పార్లమెంటు సాక్షిగా అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీలు తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఒక ఓటు, రెండు రాష్ట్రాలు అని మీరే కాదు, దేశంలోనే రెండు రాష్ట్రాలను ఏర్పాటు చేసి తెలంగాణను సాధించింది అన్న విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించారు. ఢిల్లీలోనే కాదు, హైదరాబాద్ లో కూడా దీపావళి ఉందని, మొహంజహీ మార్కెట్ లో పెద్ద వ్యాపారం జరుగుతోందని, కేవలం కిలోమీటర్ ర్యాలీ కోసం ఎందుకు అంత ఆర్భాటం, హంగూ ఆర్భాటాలు అని ప్రశ్నించారు. అమిత్ షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కాంగ్రెస్ విజయం

కేంద్ర హోంశాఖ మంత్రి స్వయంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని యాత్ర చేపడుతున్నారంటే, అదే కాంగ్రెస్ పార్టీ విజయమని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానిదే కదా, అది చేయకపోవడం నరేంద్ర మోదీ ప్రభుత్వ వైఫల్యం కాదా అని నిలదీశారు. 'అప్ కి బార్ చార్ సౌ పార్' అనే లక్ష్యం నెరవేరకపోవడంతో బీజేపీ దొడ్డి దారిన గెలవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇష్టం లేకపోతే ప్రజలు ఎన్నికల్లో మార్చుకునే అవకాశం ఉంటుంది, కానీ అలా మార్చుకోకుండా ఓట్లనే తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అడ్డా లోనే ఓడిపోయిందని, బీహార్ లో బీజేపీ అధ్యక్షుడు పోటీ చేసినా ఓడిపోయారని గుర్తు చేశారు. ఆర్ ఎస్ ఎస్ అడ్డా నాగపూర్ లో, మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లో కూడా బీజేపీ ఓడిపోయిందని, దీనికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

బీసీ కులగణనపై డిమాండ్

తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అధికారికంగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. బీసీల స్థితిగతులు మెరుగుపడాలన్నా, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా కులాల వారీ గణాంకాలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పశువులు, గొర్రెల లెక్కలు తీస్తున్న కేంద్రం, కోట్లాది మంది ఓబీసీల లెక్కలు ఎందుకు తీయడం లేదని నిలదీశారు. ఆనాడు మీరే ప్రకటించినట్టుగా జన గణనలో బీసీ కుల గణనను చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ బీసీ నాయకులు ఎంపీ లక్ష్మణ్, బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ తదితరులు చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేర్చాలని అమిత్ షాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ లతో పాటు ఓబీసీ జనాభా ఎంత అనేది ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు.

మణిపూర్, ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటించాలి

అల్లర్లు, చైనా సరిహద్దు సమస్యలతో అట్టుడికిపోతున్న అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్ వంటి ఈశాన్య రాష్ట్రాల్లో హోంశాఖ మంత్రి పర్యటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చైనా ఆక్రమణలు, మణిపూర్ లో మహిళలపై జరుగుతున్న దాడులు, విదేశీ శక్తుల కుట్రలు వంటి కీలక అంశాలను గాలికొదిలేసి, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం పర్యటించడం సరికాదని విమర్శించారు. ఇన్ని సంవత్సరాలుగా దేశంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్ర స్వతంత్ర సంస్థలను ఎన్నడూ నిర్వీర్యం చేయలేదని, కానీ బీజేపీ పాలనలో మాత్రం రాజ్యాంగబద్ధమైన సంస్థలను కుట్రపూరితంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా పేదల ఓట్లను తొలగిస్తున్నారని, ప్రశ్నపత్రాల లీకేజీ, ఓటు చోరీ, ఆర్థిక అవకతవకలు వంటివి జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరగా, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఓడినా గెలిచినా కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజాస్వామికంగానే వ్యవహరించిందని, ఎక్కడా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో దేశ ప్రజలే బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు. వారితో మాజీ ఎమ్మెల్యే తో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రోహిత్ తదితరులు ఉన్నారు..

రాష్ట్రంలో పంటలు వేయవద్దంటున్న సీఎం అధికారంలో ఉండొద్దు..!

కాపాడుకునేందుకు ఆదివాసీలు సమావేశం పెట్టుకోవాలని చూస్తే, ఆ మీటింగ్ వచ్చే ఆదివాసీలను పిట్టలను కాల్చినట్లు కాల్చిన పాపం కాంగ్రెస్ దే అని గుర్తు చేశారు. ఆ దుఃఖానికి సంబంధించి స్థూపం ఇక్కడే ఉంది. అయినా సరే కాంగ్రెస్ వాళు ఇక్కడకు వచ్చి క్షమాపణ అడిగితే నాలుగు సీట్లు ఇచ్చిన గొప్ప మనసు ఇక్కడి ఆదివాసులదని వారిని కొనియాడారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి వీరులకు రూ. 25 లక్షలు ఇస్తామన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోలేదని, కేవలం రూ. 5 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇంద్రవెల్లి అంటేనే హక్కుల కోసం వీరోచితంగా పోరాడిన వీరులు గుర్తుకు వస్తారని, వారిని ఆదర్శంగా తీసుకొని మనం ఏ పోరాటమైనా చేస్తాం అన్నారు. అలాంటి ఆదివాసీ బిడ్డలను ఈ ముఖ్యమంత్రి మోసం చేశారన్నారు.

టి ఆర్ ఎస్ తొలి జెండా ఇక్కడినుండే ఎగురుతుంది...

నాగోబా తల్లి దయతో మా పార్టీ తొలి జెండా ఇక్కడ నుంచే ఎగురుతుందని గట్టిగా నమ్ముతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ అంటేనే ఆదివాసులు, అడవులు, సహజ సంపద ఉన్న జిల్లా అని, ప్రకృతి ఈ జిల్లాకు అన్ని ఇచ్చినప్పటికీ నాయకులకు మాత్రం అభివృద్ధి చేసే మనసు రావటం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ కూడా ఇక్కడ చాలా పేదరికం ఉంది. 750 ఊళ్లకు కనీసం స్కూల్ లేదంటే ఎంతో బాధాకరం అని, రంగారెడ్డి లో తలసరి ఆదాయం 11 లక్షలు ఉంటే ఉమ్మడి ఆదిలాబాద్ లో 2 లక్షలు కూడా లేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కువ ఆదాయం ఆదిలాబాద్ జిల్లా నుంచే వచ్చేదని కానీ ఇప్పుడు 27 వ స్థానంలో ఉందన్నారు. అధికారంలోకి వచ్చాక రెండు నెలలకు ఒక్కసారి జిల్లాకు వస్తానన్న ముఖ్యమంత్రి మూడేళ్లలో రెండుసార్లు మాత్రమే వచ్చాడని, ఆయన ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని ఆరోపించారు.

రాష్ట్రంలో కొత్త రాజకీయ శక్తిగా ఎదుగుతాం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజలకు మేలు చేసేందుకు కొత్త రాజకీయ శక్తిగా వచ్చామని స్పష్టం చేసారు. తెలంగాణ తెచ్చుకున్న తర్వాత మనం ఆశించినంత అభివృద్ధి జరగలేదని, కాగజ్ నగర్ లో లక్షా 5 వేల ఎకరాలకు నీళ్లు రావాల్సి ఉంటే 6 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారని పేర్కొన్నారు. కేపీ రావు, జగన్నాథ ప్రాజెక్టులు ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని, 12 ఏళ్లుగా తుమ్మిడి హెట్టి పేరు చెప్పి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజలను మురిపిస్తున్నాయే తప్ప ఆ ప్రాజెక్ట్ కట్టలేదన్నారు. తుమ్మిడి హెట్టిని పూర్తి చేసి ఉంటే ఈ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవని, కరువు వచ్చిందని చెబితే ఇళ్లు అంటుకున్న తర్వాత బాయి తవ్వినట్లు ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారు. తుమ్మిడి హెట్టి కోసం ఇప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్తున్నాడు? ఇన్నాళ్లు ఏం చేసినట్లు అని ప్రశ్నించారు. ముందు మీరు 152 మీటర్లకు ప్రాజెక్ట్ కట్టి, ఒప్పందం ప్రకారం 148 మీటర్లకే నీళ్లను నిల్వ చేయండని ప్రభుత్వానికి సూచించారు. చరిత్రలో రైతులను పంటవేయవద్దని చెప్పిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. వ్యవసాయం తప్ప వేరే పని తెలియని రైతులను పంట వేయవద్దంటే వారిని ఏ విధంగా ఆదుకుంటారో చెప్పాలి కదా? రైతులను పంటలు వేయవద్దన్న ముఖ్యమంత్రి మరి పదవిని వదిలేస్తాడా? కరువు వస్తది అని తెలిసి కూడా ఈ ముఖ్యమంత్రి ఇన్ని రోజులు ఏమీ పట్టించుకోలేదు. అనేక కుట్రలు, మోసాలు చేస్తూ ప్రజలను వంచిస్తున్నారని పేర్కొన్నారు. వారి మోసాలను, కుట్రలను ప్రజలకు తెలియజేసేందుకే మేము మీ ముందుకు వచ్చాం.

పాంచజన్యం పేరుతో ఐదు కీలకమైన అంశాలు..

పాంచజన్యం పేరుతో ఐదు కీలకమైన అంశాలను మేము ప్రాధాన్యంగా పెట్టుకున్నామని, అందులో ప్రైవేట్ లో మెరుగైన ఉచిత విద్య, వైద్యం ఇస్తామని నేను మీకు భరోసా ఇస్తున్నామన్నారు. యువతకు వారి ఆలోచనలకు అనుగుణంగా రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు వ్యాపారం చేసుకునేందుకు రుణం ఇస్తాం అని స్పష్టం చేసారు. ఒక్కసారి ఆరోగ్యం బాగాలేకపోతే నాలుగు నెలల జీతం ఖర్చయ్యే పరిస్థితి ఉంది, అందుకే మనకు కచ్చితంగా ప్రైవేట్ లోనూ మెరుగైన ఉచిత విద్య, వైద్యం కావాల్సిందే. అది నేను ఇచ్చి చూపిస్తా అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రిమ్స్ లో పిల్లలు చనిపోతే వచ్చేందుకు ఈ ముఖ్యమంత్రికి తీరిక లేదు, రైతులకు నీళ్లు, కరెంట్, యూరియ ఇవ్వటం లేదు. వాళ్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు మేలు చేస్తూ వారు గౌరవం పొందేలా తమ పార్టీ చర్యలు చేపడతుందన్నారు. ఐటీడీఏ లో జీవో 57 తో సహా 27 జీవోలను మళ్లీ అమలు చేయాలి, అదేవిధంగా 1972 లో ఆస్తులు కొనుక్కున్న ఆదివాసీలకు న్యాయం జరగాలి, ఆదివాసీ మహిళలు రక్త హీనతం బాధపడుతున్నారు. ఐటీడీఏ నుంచి పోషకాహారం పెడతామని పెట్టటం లేదని ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేశారు. రిమ్స్ హాస్పిటల్ దగ్గర ఉన్న హెల్త్ సెంటర్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయన్నారు.

ఆదిలాబాద్ కు యూనివర్సిటీ ఇస్తామన్న కేసీఆర్ ఎందుకు ఇవ్వలేదు?

అధికారంలోకి వస్తే ఆదిలాబాద్ కు యూనివర్సిటీ ఇస్తామని కేసీఆర్ చెప్పినప్పటికీ ఎందుకు ఇవ్వలేదు? ఈ ప్రాంతానికి పదేళ్లలో ఒక్క యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కాలేజ్ ఇవ్వలేదని అన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ మిల్లు కోసం ప్రైవేట్ వ్యక్తులకు వెయ్యి కోట్లు ఇచ్చారు. కానీ కార్మికులకు మాత్రం ఏమాత్రం మంచి చేయలేదని పేర్కొన్నారు. పదేళ్లలో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను, నిజామాబాద్ లో షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్ లోని సీసీఐ ని మీరు కాపాడి ఉంటే ఇవ్వాళ పరిస్థితి వచ్చేది కాదని, సీసీఐ ని తెరిపించకుండా మోసం చేసిన పాపంలో బీఆర్ఎస్ మొదటి స్థానంలో ఉంటే కాంగ్రెస్ రెండో స్థానంలో, బీజేపీ మూడో స్థానంలో ఉందన్నారు. ఈ జిల్లాలో ఉన్న పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బీజేపీ ఎమ్మెల్యేలుగా ఉండి రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వటం లేదని ఆరోపించారు. ఆదిలాబాద్ లో 80 లక్షల క్వింటాళ్ల పత్తి పండుతుంది. అప్పుడు పరిశ్రమల శాఖ మంత్రి గా ఉన్న కేటీఆర్ కనీసం ఇక్కడ టెక్స్ టైల్ పార్క్ ను కూడా ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు ? గోదావరి పుష్కరాల కోసం రూ. 2 వందల కోట్లు కేటాయించి ఇంకా ఒక్క పని ప్రారంభించలేదని అన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే రౌడీ అని, ఆయన కనీసం మంత్రిని కూడా అక్కడికి రానివ్వటం లేదని, ఆయన కారణంగా మంచిర్యాల ప్రజలకు అన్యాయం జరుగుతోందన్నారు.

రైతులకు నీళ్లు ఇవ్వని వారు రైతు గర్జన సభ ఎలా పెడుతారు..!!

ఇక బీఆర్ఎస్ పార్టీ ఇక్కడ గర్జన సభ పెడుతుందంట. వాళ్ల గర్జన కాదు తర్జన భర్జన పడుతున్నారని కవిత పేర్కొన్నారు. సిద్దిపేట బాబు సభ పెట్టుకొని సిరిసిల్ల బాబుని పిలవలేదంట అందుకే సిరిసిల్ల బాబు ఆదిలాబాద్ గర్జనకు సిద్దిపేట బాబును పిలవటం లేదని అన్నారు. సిరిసిల్ల, సిద్దిపేట బాబుల పంచాయితీలో ఆ పార్టీ కార్యకర్తలు సందిగ్ధంలో ఉన్నారన్నారు. రైతు గర్జన పేరుతో ఆదిలాబాద్ కు వస్తున్న కేటీఆర్ ను నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్న... గోదావరి, ప్రాణహిత నదులు ఉన్నప్పటికీ ఎందుకు ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. తుమ్మిడి హెట్టి కట్టి ఉంటే రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవని, మొత్తంగా జిల్లాలో ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉన్న ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వని మీరు రైతు గర్జన పేరుతో ఏ మొఖం పెట్టుకోని వస్తున్నారు. చనఖా కొరటా ప్రాజెక్ట్ రూ. 368 కోట్లు ఉంటే దాన్ని వ్యయాన్ని ఏకంగా 2100 కోట్లకు పెంచారు ? రా మెటీరియల్ ధర ఎంత పెరిగిన సరే ప్రాజెక్ట్ కాస్ట్ 2100 కోట్లకు పోతుందా? యువత ఆలోచించాలని సూచించారు. ఈ అవినీతి సొమ్ములు మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జోగు రామన్న ఇళ్లకు పోయాయా? లేదంటే గుంటనక్క మింగేసిందా? లేక బీఆర్ఎస్ పార్టీ అకౌంట్ లోకి పోయాయా చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లాలో అన్ని ప్రాజెక్ట్ లను పెండింగ్ పెట్టి ఇరిగేషన్ కు నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

టిఆర్ ఎస్ తోనే సామాజిక న్యాయం

అన్ని పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని, మేము మీ గొంతుకగా మీ కోసం పోరాటం చేస్తాం అని, సామాజిక న్యాయం అంటే మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం అన్నారు. రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ తరపున బీసీ అభ్యర్థులకు అవకాశం ఇచ్చామని, ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్, డబ్బులు లేని శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్ లు తమ అభ్యర్థులని, కానీ వాళ్లు చదువుకున్న యువకులు, తెలంగాణ కోసం పనిచేసిన వాళ్లని, ఇలాంటి వాళ్లకు అవకాశం ఇస్తే రాజకీయాలు మారుతాయన్నారు. రాజకీయాలు మారితే రాష్ట్రం మారుతుందన్నారు. ఆదివాసీలు, ఆదిలాబాద్ జిల్లా ప్రజల ఆశీర్వాదం కోసం ఇక్కడకు వచ్చానని, మీ అందరి ఆశీర్వాదంతో జిల్లాలోని అన్ని సీట్లలో మా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆశిస్తున్నామని ప్రజలను కోరారు.

పార్టీ మారే ఆలోచనలో మంత్రి, ఆయన కొడుకు (ఎంపీ)?

కార్యకర్తలుగా కూడా చూడటం లేదనే ఆవేదన

తాము పార్టీ కోసం ఎంతో కష్టపడినా, కాంగ్రెస్ పార్టీలో తమను కనీసం కార్యకర్తలుగా కూడా చూడటం లేదని ఆ తండ్రీ కొడుకులు తీవ్రంగా భావిస్తున్నారని సమాచారం. పార్టీ నిర్ణయాల్లో తమ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని, ముఖ్యమైన సమావేశాలకు కూడా తమకు సరైన సమాచారం ఇవ్వడం లేదని వారు వాపోతున్నట్టు తెలుస్తోంది. ఈ నిర్లక్ష్య ధోరణే వారిని పార్టీ మార్పు ఆలోచన వైపు నెట్టిందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇదే అసంతృప్తితో బీజేపీలోకి వెళ్లేందుకు జోరుగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. బీజేపీ నేతృత్వం కూడా ఈ ఇద్దరిని పార్టీలోకి

తీసుకోవడానికి సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ఫైల్ తిరస్కరణతో మొదలైన అసంతృప్తి

సదరు మంత్రి అసంతృప్తికి మూల కారణం ఒక కీలక ఫైల్ వ్యవహారం అని చెబుతున్నారు. తన శాఖ పరిధిలోని ఓ ముఖ్యమైన ఫైల్ ను ఆమోదం కోసం పార్టీలోని అత్యంత ముఖ్యమైన నేతకు పంపారని, అయితే ఆ ఫైల్ ను తిరస్కరించారని సమాచారం. ఆ ఫైల్ విషయంలోనే మొదటి విభేదాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఆ ఫైల్ ఆమోదం పొంది ఉంటే, సదరు మంత్రి కుటుంబం ఆర్థికంగా మరింత బలపడడంతో పాటు, రాజకీయంగా అందుకోలేని స్థాయికి వెళ్తుందనే ఉద్దేశంతోనే దానిని తిరస్కరించినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అంటే, పార్టీ అధిష్ఠానం తన ఎదుగుదలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందనే అభిప్రాయం ఆ మంత్రిలో బలపడిందని తెలుస్తోంది. దీంతో పార్టీలో తనకు తగిన గుర్తింపు, గౌరవం లేదనే భావన మరింత బలపడిందని సమాచారం.

ఎంపీకి కూడా అదే అసహనం

అదేవిధంగా సదరు మంత్రి కొడుకు, ఎంపీ కూడా తీవ్ర అసహనంతో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. సొంత నియోజకవర్గంలో తనను కనీసం కార్యకర్తలా కూడా చూడటం లేదని, పార్టీ కార్యక్రమాల్లో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఎంపీగా గెలిచిన తర్వాత కూడా నియోజకవర్గంలో తన మాటకు విలువ లేకుండా పోయిందనే ఆవేదన ఆయనలో ఉందని సమాచారం. తండ్రీ కొడుకులు ఇద్దరూ ఒకే సమయంలో ఒకే రకమైన అసంతృప్తిని వ్యక్తం చేయడం, ఇద్దరూ కలిసి తీసుకున్న నిర్ణయమే పార్టీ మార్పు అనే చర్చకు మరింత బలం చేకూరుస్తోంది. కుటుంబం మొత్తం కలిసి ఒక నిర్ణయానికి వచ్చిందని, అందుకే ఈ మార్పు ఖాయమనే సంకేతాలు వస్తున్నాయి.

కీలక బీజేపీ నేతలతో మంతనాలు

ఈ నేపథ్యంలోనే సదరు మంత్రి, ఎంపీ కీలక బీజేపీ నేతలతో ఇప్పటికే మంతనాలు జరిపినట్టు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ స్థాయి నేతలతో కూడా ఈ విషయంపై చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. పార్టీ మార్పునకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్టు, కేవలం అనుకూల సమయం కోసం మాత్రమే ఎదురుచూస్తున్నారని కూడా చెబుతున్నారు. బీజేపీ వ్యూహం కూడా స్పష్టంగానే ఉంది. ఉత్తర తెలంగాణలో బలమైన పట్టు ఉన్న కుటుంబాన్ని తన వైపు తిప్పుకోవడం ద్వారా ఆ ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయవ చ్చని ఆ పార్టీ భావి స్తోందని విశ్లేషకులు అంటున్నారు.

కాంగ్రెస్ కు పెద్ద షాక్

మొత్తంగా, ఉత్తర తెలం గాణలో కాంగ్రెస్ కు ఇది పెద్ద షాక్ గా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక కీలక మంత్రి, అదే సమయంలో ఆయన ఎంపీ కొడుకు కూడా పార్టీని వీడితే, ఆ ప్రాంతంలో పార్టీ నిర్మాణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇప్పటికే అసంతృప్తితో ఉన్న మరికొంత మంది నేతలు కూడా వీరి వెంట వెళ్లే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ మొత్తం వ్యవహారంపై సంబంధిత మంత్రి, ఎంపీ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు కూడా ఈ ప్రచారాన్ని ఖండించలేదు, ధృవీకరించలేదు. దీంతో ఈ చర్చ మరింత ముదిరే అవకాశం ఉంది. వచ్చే రోజుల్లో ఈ చర్చకు ఎలాంటి మలుపు తిరుగుతుందో అనేది తెలంగాణ రాజకీయాల్లో అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు.

CHANGE OF NAME

I, TAPPADU RAJARATNAM S/O SAYANNA (Old Name) Aadhaar Card Number 9563 8213 1637 hereby Changing my Name and henceforth in future I would be known as TAPPUDU RAJARATNAM S/O TAPPUDU SAYANNA (New Name) R/O H.No. 18-13-55/10/33, Patel Nagar, Bandlaguda, Chandrayanagutta, Hyderabad – 500005, Telangana.

TAPPUDU RAJARATNAM
S/O TAPPUDU SAYANNA

Place : Bandlaguda Date : 30/10/2026

తెలంగాణ ప్రభుత్వం
సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ సర్కిల్::నారాయణపేట
ఓపెన్ టెండర్ (షార్ట్ టెండర్) నోటీసు నెం. 02/2026-27
అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్., నారాయణపేట ఆపరేషన్ సర్కిల్‌లో సివిల్ పనుల నిర్వహణ మరియు ఓ & ఎం సామగ్రి సరఫరా కోసం ఓపెన్ టెండర్ (షార్ట్ టెండర్) ద్వారా సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.
సమస్త సమాచారం సర్కిల్ కార్యాలయం/నారాయణపేట నుండి పొందవచ్చు, సర్కిల్ కార్యాలయ ఫోన్ నెం.: 8712470297
గమనిక: ఓపెన్ టెండర్ (షార్ట్ టెండర్) పనులకు, కొనుగోలు షెడ్యూళ్లు సర్కిల్ కార్యాలయం/నారాయణపేట నుండి లభిస్తాయి.
సం/- బి. నవీన్ కుమార్
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్::నారాయణపేట.
DIPR RO NO 12788-PP/CL/ADVT/2026-27 తేదీ 30-10-2026

సంపాదకీయం

రాజకీయ మనుగడగా నిత్యావసరాలు

రాజకీయాల్లో ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రగిలేందుకు పెద్ద పెద్ద సమస్యల్లో లేదా సిద్ధాంతపరమైన విభేదాల్లో అవసరం లేదు. సగటు సామాన్యుడి రోజువారీ కిచెన్ బడ్జెట్ తలకిందులైతే చాలు! కడుపు నిండా తినే కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటినప్పుడు, ప్రజల్లో వ్యక్తమయ్యే ఆగ్రహం నేరుగా పాలకపక్షాల గ్రాఫ్‌ను వేగంగా పడదోస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిన ఎల్ నినో తీవ్రత వల్ల ఏర్పడిన అకాల వర్షాలు, పండగల రద్దీ, వాతావరణ మార్పుల ధాటికి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనూ నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరల మంట ప్రజావ్యతిరేకతగా మారకముందే అదుపుచేసేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రూ.కోట్ల ఆర్థిక భారాన్ని మోసేందుకు సిద్ధపడుతుండటం ఆసక్తికరమైన రాజకీయ సమీకరణగా మారింది.ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, పెరుగుతున్న ధరల నుంచి సామాన్యుడిని కాపాడేందుకు ప్రత్యేక కౌంటర్లు, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించింది. నెలకు సుమారు రూ. 100 కోట్ల వరకు అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, బహిరంగ మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తోంది. రూ.100కే కిలో కందిపప్పు, రూ.125కే లీటర్ పామాయిల్, రూ.25కే గోధుమపిండి అందించడంతో పాటు, ధరణి బ్రాండ్ బియ్యాన్ని ప్రత్యేక వాహనాల ద్వారా అందుబాటులోకి తెస్తూ మార్కెట్ ధరలపై ఒత్తిడి పెంచి అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.మరోవైపు తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల అసంతృప్తిని చల్లబరిచేందుకు ఏకంగా రేషన్ కార్డుదారులకు ప్రత్యేక నిత్యావసరాల కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోంది. కేవలం బియ్యం మాత్రమే కాకుండా, పప్పు దినుసులు, వంటనూనెలు, గోధుమపిండి, చక్కెర వంటి 6 రకాల నిత్యావసరాలతో కూడిన సబ్సిడీ కిట్లను అందించడం ద్వారా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పౌరసరఫరాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. బహిరంగ మార్కెట్లో ధరలను విచ్చలవిడిగా పెంచే వ్యాపారుల నిర్బంధ తనిఖీలతో పాటు, ప్రభుత్వం నేరుగా ఈ సబ్సిడీ కిట్లను ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుకూలత తెచ్చుకోవాలని భావిస్తోంది.ఆర్థికంగా తీవ్ర లోటు, రుణభారంతో సతమతమవుతున్నప్పటికీ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకై ఇంత భారీగా నిధులు వెచ్చించడానికి ప్రధాన కారణం ఓటు బ్యాంకు ముప్పు! ఉచిత పథకాలు ఎంత అందజేసినా, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరిగితే సామాన్యుడి పాకెట్ మనీ ఖాళీ అయిపోతుంది. దీనివల్ల ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఇంపాక్ట్ సున్నాగా మారి, హామీలు ఇచ్చారు కానీ పొట్ట నింపడం లేదు అనే నిరసన స్వరం గ్రామాల్లో బలంగా వినిపించే ప్రమాదం ఉందనేది పొలిటికల్ సర్వేల హెచ్చరిక. ఈ నిత్యావసరాల ధరల నియంత్రణ అంశం రెండు ప్రభుత్వాలకు సంజీవనిలా మారనుంది. బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతరం నిఘా ఉంచడం, లభ్యత కొరత రాకుండా ముందస్తుగా దిగుమతులు చేసుకోవడం ద్వారా ప్రజాసంతోషాన్ని కాపాడుకోవడమే ఏపీ, తెలంగాణ సీఎంల ప్రధాన అజెండా.జాతీయ, అంతర్జాతీయ వాతావరణ మార్పుల వల్ల ఏర్పడిన నిత్యావసరాల కొరతను కేవలం పరిపాలనా సమస్య గా చూడకుండా, 'రాజకీయ మనుగడ' సమస్యగా భావించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు భారాన్ని తమ భుజాన వేసుకోవడం రాజకీయంగా అత్యంత వ్యూహాత్మకమైన అడుగుగా భావించవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

హసన్‌పరి పోలీస్ సేషన్‌ను సదరిచిన సెటల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీ పిగిలి పశాత్ రెడి

హసకొడజిలా పతినిధి అకోబర్ 30 (విజన్ ఆధ) వరగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పరి పోలీస్ సేషన్‌ను వారిక తనిఖీలలో భాగగా సెటల్ జోన్ డీసీపీ దారా కవిత శుకవార సదరిచారు. ఈ సదరగా సేషన్‌కు చేరుకున డీసీపీ కి పోలీసు సిబది ఘనగా గౌరవ వదన సమరిచారు. ఈ తనిఖీలలో డీసీపీ వెట కాజీపేట డివిజన్ ఏసీపీ (ఏసీ పి) పిగిలి పశాత్ రెడి మరియు హసన్‌పరి ఇన్‌పెకర్ ఏ. మహేదర్ పాలొనారు.వారిక తనిఖీలలో భాగగా డీసీపీ పోలీస్ సేషన్‌లోని పలు విభాగాలను క్షుణగా పరిశీలిచారు. ముఖగా సేషన్‌కు సబధిచిన రికారులను, అలాగే సనిహిత వరికల్ కానిసేబుల్ గీత, కోమల, రైటర్ వరికల్ సుమన్, పూరాచారి, సైబర్ కైమ్ వరికల్ రాజ్ కుమార్, టెక్ టీమ్ వరికల్ సోమన, కోరు హెడ్ కానిసేబుల్ వి. రవీదర్, మరియు కోరు కానిసేబుల్ ఈ. రాజేదర్ ల పనితీరును ఆమె పతక్షగా తనిఖీ చేశారు. సాకేతికతను జోడిచి నేరాల నియతణలో టెక్ టీమ్ మరియు సైబర్ కైమ్ విభాగాలు మరిత అపమతగా వవహరిచాలని సూచిచారు.గజాయి కేసు ఛేదిచిన కానిసేబుళకు అభినదనలు: ఇటీవల హసన్‌పరి పోలీస్ సేషన్ పరిధిలో గజాయి కేసును సమరవతగా దొరకబటి, నిదితులను పటుకోవడలో కీలక పాత పోషిచిన కైమ్ పారీ కానిసేబుళు తిరుపతి, వెకటసామి మరియు బావు సిగ్ లను డీసీపీ దారా కవిత పతేకగా అభినదిచారు. వారి పతిభను కొనియాడుతూ, భవిషతులోనూ ఇదే తరహా అకితభావతో పనిచేయాలని పిలుపునిచారు.రికారుల నిరహణ, పెడిగ్ కేసుల పురోగతిని సమీక్షిచిన అనతర డీసీపీ సిబదితో మాటాడారు. శాతిభదతల పరిరక్షణలో మరియు పజలకు మెరుగైన సేవలు అదిచడలో సిబది నిబదతతో పనిచేయాలని, వరికల్ వారీగా బాధతలను పకడదీగా నిరహిచాలని ఆమె తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ వారిక తనిఖీ కారకమలో హసన్‌పరి ఏఎస్ఐ ఆర్. మలికారున్, హెడ్ కానిసేబుళు డి. యాదగిరి, బి. లక్షణ్, ఆర్. శకర్, బి. మజుల, కైమ్ పారీ సిబది మరియు సేషన్ సిబది పూరిగా పాలొనారు.

రాహుల్ గాంధీ పిలుపు మేరకు 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటంలో పాల్గొనేందుకు సిద్ధం

హన్మకొండజిల్లా ప్రతినిది అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర)అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు నవంబర్ 1వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు నామిండ్ల శ్రీనివాస్ తో కలిసి ఢిల్లీకి పయనమయ్యారు. దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సంరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ ఉద్యమంలో భాగస్వాములు కావడానికి ఎమ్మెల్యే నాగరాజు ఢిల్లీకి బయలుదేరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ప్రజల ఓటు హక్కుకు భంగం కలగకుండా, ఎన్నికల ప్రక్రియపై

ప్రజల్లో విశ్వాసం పెంపొందించే దిశగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించనున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సాగుతున్న పోరాటంలో వర్ధన్నపేట నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి వందల మంది నాయకులు, కార్యకర్తలు తరలి వస్తున్నారని అన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర) ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు మెనూ ప్రకారం ఆహారం వడ్డించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటగది, వంట సామగ్రి, సరుకుల నిల్వ గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, ఆహార మెనూ అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడి వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాలు, భోజనం, ఇతర సమస్యల గురించి ఆరా తీశారు. వంట సిబ్బందితో మాట్లాడి ఆహార తయారీలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.వసతి గృహ పరిసరాలు, వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ తనిఖీలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జాదవ్ అంబాజీ, వసతి గృహ సంక్షేమ అధికారి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల జీవనోపాధికి తోడ్పాటు

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా 450 మంది దివ్యాంగులకు జీవనోపాధి దివ్యాంగులు ఆర్థికంగా ఎదిగేందుకు 25వేల రూపాయల సామగ్రి పంపిణీ రామేశ్వర్ సేవలకు జిల్లా దివ్యాంగుల సంఘం ఘనంగా సన్మానం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : దివ్యాంగులు ఆర్థికంగా ఎదిగేందుకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా 25వేల రూపాయల విలువగల వస్తు సామగ్రిని ఇప్పించామని జిల్లా కోఆర్డినేటర్ రామేశ్వర్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా లబ్ది పొందిన దివ్యాంగులు శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ పాండేషన్ గతంలో పనిచేసిన జిల్లా కోఆర్డినేటర్ రామేశ్వర్

మాట్లాడుతూ.... వికారాబాద్ జిల్లాలో డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా 450 మంది దివ్యాంగులకు జీవనోపాధి కల్పించడంతోపాటు వారికి ఆర్థికంగా ఎదగడానికి 25 వేల రూపాయల విలువగల వస్తువులను పంపిణీ చేయడం జరిగిందని, వాటి ద్వారా వికలాంగులు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడిందని తెలిపారు. సమాజ అభివృద్ధిలో దివ్యాంగులు ముందుండాలని కోరారు. దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరూ చేయూతని అందించాలని కోరారు. వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ మాట్లాడుతూ...డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ రామేశ్వర్ ద్వారా జిల్లాలోని వికలాంగులు అభివృద్ధికి ఎంతో కృషి చేసారని అన్నారు. దివ్యాంగులకు ఆర్థిక సహాయం అందించిన సందర్భంగా రామేశ్వర్, శంకర్ రెడ్డి,శ్రీశైలం, యాదయ్యలకు సన్మానం నిర్వహించి అభినందనలు తెలియజేశారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగులకు అండగా నిలిచి, వారి అవసరాలను గుర్తించి ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దివ్యాంగులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసం నింపే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.దివ్యాంగుల సంక్షేమం కోసం ముందుకు వచ్చి సహాయం అందించిన డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారాలబ్ధి పొందిన బాలరాజ్,జానీ మహేష్, అలవేలు, రాధ,సరళ, భాగ్యమ్మ, అన్నపూర్ణ మంజుల,లలిత,భాస్కర్, సత్యమ్మ,వెంకట్, దేవి బాయి, సావిత్రమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర సరుకుల లభ్యత, ధరలపై ప్రత్యేక సమీక్ష

– ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు సరుకుల నిల్వలు అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 30(విజన్ఆంధ్ర)ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిత్యావసర సరుకుల లభ్యత, పప్పుధాన్యాల నిల్వలు, మార్కెట్ ధరలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులు, వ్యాపారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నిత్యావసర సరుకుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు నిత్యావసర సరుకులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మార్కెట్‌లో సరుకుల డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు కనీసం 30 నుంచి 45 రోజుల పాటు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. నిత్యావసర సరుకుల ధరలను కృత్రిమంగా పెంచడం, అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో నిత్యావసర సరుకుల లభ్యత, ధరలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తూ సరుకుల నిల్వల వివరాలు, నిల్వల రిజిస్టర్లు, కొనుగోలు, విక్రయ బిల్లులను పరిశీలించాలని సూచించారు. సరుకుల కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు.ప్రజలు నిత్యావసర సరుకుల విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, అనవసరంగా అధిక మొత్తంలో సరుకులు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో సరుకుల సరఫరా, ధరల నియంత్రణకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, స్థానిక వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పుట్టబోయే ప్రతి బిడ్డకు హెచ్ఐవీ రహిత జీవితాన్ని అందించడమే లక్ష్యం

గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలి
హెచ్ఐవీ నివారణకు 95-95-95 లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలి
ఎయిడ్స్ సురక్ష ప్లస్ కార్యక్రమం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలి
ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా జిల్లాను సురక్ష జిల్లాగా తీర్చిదిద్దిన వైద్యాధికారులకు కలెక్టర్ అభినందన
హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండజిల్లా ప్రతినిది అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) పుట్టబోయే ప్రతి బిడ్డకు హెచ్ఐవీ వైరస్ సోకకుండా నివారించి, హెచ్ఐవీ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయడమే ప్రధాన లక్ష్యమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కర్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన సమ్మాన్--సమారోహ్, ఈవీటీఎస్ క్లినికల్ ఆడిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ, గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్న పరీక్షలు, చికిత్స్ విధానాలు, తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నిశితంగా సమీక్షించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు గర్భధారణ ప్రారంభ దశలోనే యాంటినేటల్ కేర్ (ఏఎన్‌సీ) పరీక్షల్లో భాగంగా హెచ్ఐవీ, సైఫిలిస్ , హెచ్బిఎస్ ఎజి పరీక్షలు తప్పనిసరిగా

నిర్వహించాలని సూచించారు. ప్రసవానికి ముందు కూడా అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో తగిన వైద్య చికిత్స అందించాలన్నారు. హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన గర్భిణీలకు యాంటీ రిట్రోవైరల్ థెరపీ (ఏఆర్‌టీ) మందులు క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని దేశించారు.నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ (ఎన్ఏసీపీ-5) నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హెచ్ఐవీ ఉన్నవారిని గుర్తించడం, గుర్తించిన వారందరికీ ఏఆర్‌టీ చికిత్స అందించడం, వైరల్ లోడ్‌ను నియంత్రణలో ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎయిడ్స్ సురక్ష ప్లస్ (ఎంఏఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవీతో పాటు సిఫిలిస్, హెపటైటిస్ బి (హెచ్బిఎస్ ఎజి) పరీక్షలను కూడా నిర్వహించాలని.. వీటిని త్రివిధ వ్యాధుల నివారణ విధానంలో భాగంగా పరిగణించి, అవసరమైన చికిత్స అందించాలన్నారు. తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ, సిఫిలిస్ వంటి వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో ఏప్రిల్ 2026 నుంచి ఇప్పటివరకు సుమారు 10296వేల మంది గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించామని సమావేశంలో వైద్యాధికారులు, కలెక్టర్ కు వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి వచ్చే సమాచారాన్ని కూడా సమగ్రంగా సేకరించి వలస కార్మికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి జిల్లాలో నివసిస్తున్న వారి ఆరోగ్య వివరాలను కూడా గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖలో అందుబాటులో ఉన్న సమాచార వ్యవస్థలు, ఆరోగ్య గణాంకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, హెచ్ఐవీతో పాటు ంఎజూప్త్రఅశ్రీఅం, ఎమోూస్త్ర షుగర్ వంటి అసంక్రమిత వ్యాధుల నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి వైద్యాధికారి, క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన లక్ష్యాలు, బాధ్యతలు కేటాయించి, పనితీరును నిరంతరం సమీక్షించాలన్నారు. హెచ్ఐవీ నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ, పుట్టబోయే ప్రతి బిడ్డకు హెచ్ఐవీ రహిత జీవితాన్ని అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా జిల్లాను సురక్ష జిల్లాగా తీర్చిదిద్దిన క్రమంలో వైద్యాధికారులను కలెక్టర్ జ్ఞాపికలు అందజేసి, సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శేషాద్రి,వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్. మదన్మోహన్ ఆర్ ఏ ఓ, డాక్టర్. విజయలక్ష్మి జిఎంహెచ్ సూపరింటెండెంట్, బి డబ్ల్యు ఓ విశ్వజ, ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ గ్యానేశ్వర్, ఎం సి హెచ్ పిఓ డాక్టర్. రజిత ఆర్ట్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ . సూర్య ప్రకాష్, డాక్టర్. రవి సూపర్డెంట్ చెస్ట్ హాస్పిటల్, డాక్టర్. వంశీ కృష్ణ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇతర వైద్యాధికారులుతదితరులు పాల్గొన్నారు.

వియత్నాం విద్యా విధానాలపై అధ్యయనం.. జిల్లాలో అమలుకు ప్రణాళిక

వియత్నాం దేశంలో విద్యా విషయక కార్యక్రమాలను అధ్యయనం చేసిన జిల్లా బృందం

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నుంచి ముగ్గురు సభ్యులతో కూడిన బృందం వియత్నాం దేశంలో పర్యటించి అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, విద్యా అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేసింది. ఈ పర్యటనలో జిల్లాకు చెందిన గడ్డం శశికళ, కట్ట సుజాత, మద్ది లక్ష్మణ్ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా వియత్నాంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడ అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, బోధనా విధానాలు, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడి విద్యా రంగంలో అనుసరిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆదిలాబాద్ జిల్లాలోనూ అమలు చేసేందుకు అనువైన అంశాలను గుర్తించి, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను క్యాంపు కార్యాలయంలో కలిసి తమ వియత్నాం పర్యటన విశేషాలను వివరించారు. అక్కడ పరిశీలించిన విద్యా విధానాలు, జిల్లాలో అమలు చేయడానికి రూపొందించిన ప్రణాళికను కలెక్టర్‌కు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు అశోక్, లక్ష్మణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారించాలి -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 30, విజన్ ఆంధ్ర:మల్కాజిగిరి నియోజక వర్గంలో నెలకొన్న పలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన,మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలపై ఎమ్మెల్యే, సుదీర్ఘంగా చర్చించారు. అల్వాల్ గ్రామకంఠంలో ఇప్పటికే మంజూరైన ఫైర్ స్టేషన్ నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి, నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో ప్రతిపాదించిన సీఆర్ ఎంపీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఏటీసీ పరిధిలో అదనపు రహదారుల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయినందున, పనులు ప్రారంభించేందుకు అవసరమైన వర్క్ స్టార్ట్ పర్మిషన్ మంజూరు చేయాలని కోరారు. సఫిల్‌గూడ లిమిటెడ్ హైట్ సబ్‌వే (ఎల్ హెచ్ ఎస్) నిర్మాణానికి సంబంధించి ఆర్మీ భూముల పరిధిలో ఎదురవుతున్న అడ్డంకు లను తొలగించి, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. నేరేడ్‌మెట్ సర్వే నంబర్ 222లో బ్రాహ్మణ కమ్యూ నిటీకి ప్రతిపాదించిన స్థలానికి సంబంధించి తహసీల్దార్ పొజిషన్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌకూర్ ఫైర్ రేంజ్ సమీపంలో రక్షణ శాఖ నుంచి అవసరమైన ఎన్ ఓసీ అనుమతులు పొందకుండానే నాలా ఆక్రమణకు పాల్పడి ఎత్తైన భవనాల నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. మచ్చబొల్లారం ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఇందుకోసం డైరీ ఫామ్ రోడ్డులోని ఆర్మీ భూముల్లో ఒక ఎకరం స్థలాన్ని కేటాయించేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని కోరారు. రోడ్ డెవలప్ మెంట్ ప్లాన్ కింద యాప్రాల్ జంక్షన్ అభివృద్ధితో పాటు అల్వాల్ హైటెన్షన్ లైన్ పరిధిలో రహదారి అభివృద్ధి, జవహర్ నగర్ నుంచి యాప్రాల్ వరకు రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. అల్వాల్ చిన్నరాయుని చెరువు పరిధిలో ఎఫ్ టీ ఎల్ కాకుండా బఫర్ ల్యాండ్‌ను అప్పగించే వారికి టీడీఆర్ కల్పించే అంశాన్ని పరిశీలించాలన్నారు. బండ చెరువును ఆధునికంగా అభివృద్ధి చేసి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విమలాదేవి నగర్‌లోని బావి స్థలంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్ కే పురం ఫుట్‌బాల్ గ్రౌండ్, డిఫెన్స్ కాలనీలో బ్యాడ్మింటన్ కోర్టు, మౌలాలిలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, బండ చెరువు అభివృద్ధి కోసం ఇప్పటికే మంజూరైన నిధులను విడుదల చేసి పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్‌లు, స్మశాన వాటికల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన పలు మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను మంజూరు చేయాలని కోరారు. దీనికి
ఎంఎంసీ కమిషనర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఎంసీ ప్రాజెక్టు అధికారులు శ్రీనివాస్, రోహిణి, రేణుక, సుజిత్, మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, కేబుల్ రమేష్, మోహన్ రెడ్డి,మా శెట్టి అనిల్, కిరణ్ ముదిరాజ్, లక్ష్మణ్ యాదవ్, లక్ష్మణ్ వజీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కీడా పాఠశాల విదారులకు కీడా కిట పపిణీ

ఆసిఫాబాద్ జిలా పతినిధి అకోబర్ 30:(విజన్ ఆధ)గిరిజన కీడా పాఠశాల విదారులు కీడలో రాణిచి జిలాకు, రాషానికి మచి పేరు తీసుకురావాలని జిలా కలెకర్ కే. హరిత అనారు,శుకవార ఆసిఫాబాద్‌లోని గిరిజన కీడా పాఠశాలలో చదువుతున విదారులకు కారొరేట్ సామాజిక బాధతనిధుల దారా రవి ఫుడ్, చీప్ టు గిడ్ మరియు 3ఖీ ఇడసీస్ లిమిటెడ్ ససల సహకారతో ఉచితగా కీడా కిటను కలెకర్ చేతుల మీదుగా పపిణీ చేశారు. ఈ కిటలో విదారులకు అవసరమైన టాక్ సూట్, షూస్, టీ–షర్ మరియు షార్ ఉనాయి.?ఈ సదరగా జిలా కలెకర్ మాటాడుతూ, కీడా పాఠశాల విదారుల పగతికి జిలా యతాగ మరియు వివిక ససల సహకార ఎలపుడూ ఉటుదని, లభిచిన అవకాశాలను సదినియోగ చేసుకుటూ విదారులు ఉనత శిఖరాలను చేరుకోవాలని ఆకాక్షిచారు.?ఈ కారకమలో టైబల్ వెలేర్ డిపూటీ డైరెకర్ జె. అబాజీ, జిలా అథెటిక్ అసోసియేషన్ అధక్షులు కోటాక విజయ్ కుమార్, ఖూూ షేకు, యగ్ ఇడియా నోడల్ ఆఫీసర్ మీనా రెడి, గిరిజన కీడా పాఠశాల పధానోపాధాయులు లిబరావు, ూ+ఖీ సెకటరీ రామోహన్, కోచ్‌లు విదాసాగర్, అరవిద్, తిరుమల్, గుడ లక్షణ్ పాఠశాల విదారులు పాలొనారు.

పారదర్శకంగా అంగన్వాడీ టీచర్ నియామక ఇంటర్వ్యూలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 30)విజన్ ఆంధ్ర)అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ల నియమానికి సంబంధించిన ఇంటర్వ్యూ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. ఉట్నూర్ మండలంలో ఖాళీగా ఉన్న వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ నియమానికి దరఖాస్తు చేసుకున్న మహిళ అభ్యర్థులకు గురువారం కేబీ కాంప్లెక్స్ పిఎంఆర్సి సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో మంద మకరందు తో కలిసి ఆయన ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా, శిశు సంక్షేమానికి అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని, వాటిని బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం టీచర్, హెల్పర్ నియామకాలను చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి అభ్యర్థికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపట్టామన్నారు. ఉట్నూర్ మండలంలో 27 టీచర్ పోస్టులకు అర్హత సాధించిన 92 మందిలో 89 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరయ్యారని వివరించారు. ఎంపిక ప్రక్రియలో పూర్తిగా మెరిట్, నిబంధనలకే పెద్దపీట వేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రక్రియలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిడబ్లుఓ మిల్కా, డి. ఎం. ఎచ్. ఓ డా.సాధన, సిడిపిఓలు, అభ్యర్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో మార్పులకు రైతులు సిద్ధం కావాలి..... కలెక్టర్ రాజర్షి షా

నేల, నీటి సంరక్షణతోనే సుస్థిర వ్యవసాయం సాధ్యం రైతులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు

పిప్పల్‌కోటిలో నేల, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన సదస్సు

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర)సాంప్రదాయ సాగు పద్ధతులకు స్వస్తి పలికి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ విధానాలను అనుసరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా రైతులకు పిలుపునిచ్చారు. నేల సారాన్ని కాపాడుకుంటూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. శుక్రవారం భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), ఆధ్వర్యంలో నిర్వహించిన 'సాగుభూమి సంరక్షణ' రైతు అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో సాధారణం కంటే 35 నుంచి 36 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, భీంపూర్ మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిందని తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని, ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతుల పట్ల బ్యాంకర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పాత బకాయిలు, రుణాల వసూళ్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయరాదని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై త్వరలో బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతులకు అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిప్పల్‌కోటి రిజర్వాయర్ భూసేకరణ ప్రక్రియకు సంబంధించి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే ప్రక్రియను పూర్తి చేసి భూములు కోల్పోతున్న రైతులందరికీ నిబంధనల ప్రకారం పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జందాపూర్, చందాటి ప్రాంతాల్లో మత్తడి వాగు సమస్యలు, రైతుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. అంతకుముందు గ్రామంలో వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ (వీబీ–జీ రామ్ జీ) పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఫార్మ్ పాండ్ (వ్యవసాయ క్షేత్ర నీటి కుంట) పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన ఇంకుడు గుంతలను పరిశీలించి పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. వ్యవసాయంలో నేల యాజమాన్యం, నీటి నిర్వహణ, భూసార పరిరక్షణకు సంబంధించి కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరై, నిర్మాణ పనులు త్వరగా పూర్తికావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షాను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డి ఎ ఓ రవీందర్ సింగ్, డీఆర్‌డీఓ పీడీ రాథోడ్ రవీందర్, కేవీకే శాస్త్రవేత్త రాంగోపాల్ వర్మ, తహశీల్దార్ రమేష్ నాయక్, ఎంపీడీఓ గోపాలకృష్ణ రెడ్డి, స్థానిక సర్పంచ్ రమేష్, నాయకులు భోజారెడ్డి, నారాయణ, ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను సురక్షిత్ ప్లస్ హోదా దిశగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో కృషి చేయాలి

హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణలో సాధించిన ప్రగతిని కొనసాగించాలి -- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ -- సురక్ష కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా సురక్షిత్ హోదా సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ -- సురక్ష కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవీ,ఎయిడ్స్ నివారణకు సమన్వయంతో కృషిచేసిన అధికారులు,వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్రస్థాయిలో నివారణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. జిల్లా సాధించిన సురక్షిత్ హోదా ఒక ముఖ్యమైన విజయమని,ఈ గుర్తింపుతో బాధ్యత మరింత పెరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు సాధించిన ప్రగతితో సంతృప్తి చెందకుండా,ఇదే స్ఫూర్తి, అంకితభావంతో ముందుకు సాగాలని తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువయ్యేలా మొబిలైజేషన్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖలు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసీటీసీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు, కమ్యూనిటీ ఆధారిత సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయడం ద్వారానే ఆశించిన ఫలితాలను సాధించగలమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, అర్హులైన వారికి పరీక్షలు, కౌన్సెలింగ్,చికిత్స, అవసరమైన సహాయ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా,వారికి గౌరవం, భరోసా కల్పించే విధంగా సమాజంలో అవగాహన పెంపొందించాలని తెలిపారు. జిల్లా సాధించిన జాతీయ స్థాయి గుర్తింపును స్ఫూర్తిగా తీసుకొని, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, జోగులాంబ గద్వాల జిల్లాను సురక్షిత్ ప్లస్ హోదా దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమష్టి బాధ్యతతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురక్షిత్ హోదా సాధనలో విశేష కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, కౌన్సెలర్లు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బందిని జిల్లా కలెక్టర్ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి,జిల్లా ప్రోగ్రాం అధికారి రాజు,దిశ సీపీఎం రమేష్, సీఎస్ఓ రవీంద్ర రెడ్డి,డీఎంఓడీ సాయికుమార్,వైద్య సిబ్బంది, ఐసీటీసీ,పీపీటీసీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణలో మెగా రక్తదాన శిబిరం

రక్తదానం ప్రాణదానంతో సమానం.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి సేవలను ప్రజలకు తెలియజేసే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పలు అవగాహన, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సైకిల్ ర్యాలీ, బైక్ ర్యాలీ, వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలతో పాటు అన్ని సబ్ డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రక్తదానం అనేది కేవలం ఒక సేవా కార్యక్రమం మాత్రమే కాదని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా కార్యమని ఎస్పీ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉ ందని, స్వచ్ఛంద రక్తదానం ద్వారా అలాంటి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని, ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, రాజకీయ ప్రముఖులు, పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు దివ్యాంగులు సైతం ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం రక్తదాతలకు పండ్లు, పండ్ల రసాలను పంపిణీ చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తిని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ, సమాజ హితం కోసం పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎంహెచ్ఓ తుకారం నాయక్, డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, జితేందర్, యాసిన్, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, నరేష్, ఆర్ఐలు రవి, లాల్‌బాబు, కృష్ణారావు, పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ప్రజాస్వామ్య పరిరక్షణ మహా ర్యాలీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు:

జెండా ఊపి ప్రారంభించిన బండి రమేష్,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో) :బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ప్రజల ఓటు హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని నిరసిస్తూ, అగ్రనేత రాహుల్ గాంధీ సాగిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి మద్దతుగా నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ పంటలనైనా జిల్లా కలెక్టర్ ఐ ఎన్ డి ఐ ఏ కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మహా ర్యాలీలో పాల్గొనేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సుల్లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు.
ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ప్రత్యేక బస్సులకు బండి రమేష్ స్వయంగా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సాగనంపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఆరేపల్లి గ్రామంలో భూ భూ సర్వే పక్రియలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి30 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల గజ్వేల్ మండలం ఆరేపల్లి గ్రామంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి– భూముల రీ సర్వే అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని భూభారతి రిసర్వేని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో భూముల రీ సర్వేలో భాగంగా మొదటి, రెండో విడతలో 103 గ్రామాల్లో రీసర్వేపూర్తిచేయబోతున్నామని అన్నారు. ముందుగా చిన్న గ్రామాలను ఎంచుకొని ఆ గ్రామంలోని భూ సమస్యలను త్వరగాపరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆరేపల్లి గ్రామ విస్తీర్ణం 656 ఎకరాలలో ముందుగా ప్రభుత్వ స్థలాలు, గ్రామ సరిహద్దులు సర్వే చేశాక పట్టా భూములను సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే ప్రక్రియను అధునాతన యంత్రం రోవర్సు సహాయంతోఖచ్చితత్వం,పారదర్శకంగా గూగుల్– జీపిఎస్ ట్రాకింగ్ తో పగడ్బందీగా హద్దులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. రోజువారిగా సర్వేయర్, జీ పి ఓ, రెవెన్యూ రికార్డు తో 35 నుండి 40 ఎకరాలు సర్వే చేస్తారని, సర్వే జరిగే భూ యజమానులు, రైతులు మీ భూమి యొక్క హద్దులు, సర్వే ప్రక్రియను గమనించాలని, హద్దుల విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలిపి మళ్ళీసర్వేచేయించుకోవాలని సూచించారు. భూ సమస్యలు లేని గ్రామంగా మార్పుకై భూ యజమానులు, రైతులు అధికారులకుసహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వే ల్యాండ్ సుదర్శన్, గజ్వేల్ తహసిల్దార్, గ్రామ సర్పంచ్, సర్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న జీయర్ స్వామి 70వ జన్మదిన సందర్భంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో భక్తి కార్యక్రమాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర):శ్రీశ్రీశ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి70 వతిరునక్షత్ర (జన్మదినము) ప్ర యుక్త సందర్భంగా స్వామివారి మంగళాశాసనములతో వికాసతరంగిణి మానుకోట జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో దిగ్విజయముగా ప్రతిరోజు ఏకధాటిగా జరుగుతున్న ఇంటింటా సత్సంగంలో భాగముగా 95వ రోజు 95వ సత్సంగము 29/10/2026 బేస్తవారం సాయంత్రం6:00 గంటలకు వద్దు ల మహేందర్ రెడ్డి' సునీత గారు గృహములో విష్ణు సహస్ర పారాయణం' యతి రాజ వింశతి''దాటిపంచకం హనుమాన్ చాలీసా' తిరుప్పావై 4 వ పాశురం పారాయణము వికాస తరంగిణి మానుకోట జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరిగినది స్వామివారి ఆదేశానుగుణంగా 30/10/2026 నుండి ప్రతిరోజు సాయంత్రం6 గంటలకు స్థానిక రామాలయంలో వికాస తరంగిణి మానుకోట జిల్లా శాఖ వారిచే పారాయణము జరుగును భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్ధన

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30:(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసించే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగది, వంట సామాగ్రి, సరుకుల నిల్వల గదిని పరిశీలించారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినులు, పనిచేస్తున్న వంట సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వంటగది మూత్రశాలలు స్నానపు గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జాదవ్ అంబాజీ, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణిలో కంపెనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీలు ప్రారంభం

క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలి క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి దోహదం: జీఎం సీహెచ్ వెంకటరమణ

కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)సింగరేణి సంస్థలో ఉద్యోగుల క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో కంపెనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీ స్థాయి చెస్, క్యారమ్స్ టోర్నమెంట్‌ను శుక్రవారం రుద్రంపూర్‌లోని సీఈఆర్ క్లబ్‌లో ఘనంగా ప్రారంభించారు. అక్టోబర్ 30, 31 తేదీల్లో రెండు రోజులపాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం జి.వి. కిరణ్ కుమార్, జీఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సీ ఎ.జె.ఎం. మురళీధర్ రావు, జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ కె. అజయ్ కుమార్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ

సందర్భంగా ముఖ్యఅతిథి, ఇతర అతిథులు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో కంపెనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీలకు కొత్తగూడెం ఏరియా ఆతిథ్యం ఇవ్వడం సంతోషకరమని అన్నారు. క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర స్నేహభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. చెస్ ఆట కేవలం చదరంగం బోర్డుపై పావులను కదిలించడం మాత్రమే కాదని, ఇది పూర్తిగా మేధస్సు, వ్యూహాత్మక ఆలోచన, ముందుచూపుతో కూడిన మైండ్ గేమ్ అని వివరించారు. ప్రత్యర్థి ఆలోచనలను, ఆటతీరును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యూహాలు రూపొందించిన వారే ఈ ఆటలో విజయం సాధిస్తారని తెలిపారు. సింగరేణి క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో పాల్గొని అత్యధిక బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా కొత్తగూడెం ఏరియా క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం, కేజీఎం (ఏ) వైస్ ప్రెసిడెంట్ డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఎం. గోవిందరావు, పీఎం ఎల్. తిరుపతి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, సత్తుపల్లి ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సుధాకర్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే స్పోర్ట్స్ సూపర్వైజర్లు ఎం.సి. పాస్నెట్, చ. అశోక్, ఎం. నరేందర్ రెడ్డి, పర్స శ్రీనివాస్‌తో పాటు పర్సనల్, ఎస్ అండ్ పీసీ, ఈ అండ్ ఎం, సివిల్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఆరు ప్రాంతాలకు చెందిన జట్లు పోటీపడుతున్నాయి. ఆర్జీ-1 అండ్ 2, ఆర్జీ-3 అండ్ బీహెచ్‌పీఎల్, బీపీఏ అండ్ ఎంఎం, ఎస్ఆర్‌పీ, వైఎల్‌డీ అండ్ ఎంఎన్‌జీ, కార్పొరేట్ అండ్ కేజీఎం జట్లు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నాయి. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో విజయం సాధించేందుకు క్రీడాకారులు ఉత్సాహంగా సిద్ధమయ్యారు.

నేరరహిత వరంగల్ డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం

'వరంగల్ సిపి ఎన్.శ్వేత, ఐపీఎస్

వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర);- వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందిఇందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభునిపేట, శివనగర్, ఎల్.బి. నగర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు, సమాజ భద్రతకు తీవ్ర ముప్పు అని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యసనానికి గురైన వారికి చికిత్స, కౌన్సెలింగ్ అందించి సాధారణ జీవనంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ తనిఖీలో భాగంగా రౌడీషీటర్లు, పాత నేరస్థులు, డ్రగ్స్ కేసుల్లో ప్రమేయం ఉన్నవారు, అనుమానితులతో కలిపి మొత్తం 107 మందిని అదుపులోకి తీసుకొని డ్రగ్స్ పరీక్షలు చేయగా, వారిలో 29 మందికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందని, వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తెలిపారుఅలాగే సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 17 ద్విచక్ర వాహనాలు, 2 కార్లు, 3 ఎలక్ట్రిక్ మోటార్ పంపులను నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకున్నామని, అలాగే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో మానవ అక్రమణ (గాంజా) యాక్ట్ చట్టం కింద ఒక కేసు నమోదు చేశామని తెలిపారు. కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలతో మాట్లాడి ఆయా ప్రాంతాల్లోని నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించామని, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి కాలనీలో కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారుఇకనుండి ఇదేవిదమైన ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, డ్రగ్స్ వినియోగం, విక్రయాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే డయల్ 100 / 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని స్థానిక ప్రజలను కోరుతూ, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారుఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత వరంగల్ ఇంచార్జ్ ఏసిపి నరసింహారావు మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ, మడికొండ, ఐటి కోర్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టువ్యాధి లక్షణాల గుర్తింపు సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించినరాష్ట్ర స్థాయి అధికారి డాక్టర్. జరినా భాను

గద్వాల అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. సంధ్యా కిరణ్మయి ఆధ్వర్యంలో, జిల్లా లెప్రసి ప్రోగ్రామ్ అధికారి డా. జి. రాజు, డి పి ఎం ఓ. నందిశ్వర్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న లెప్రసి కేసుల గుర్తింపు కార్యక్రమం అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయి అధికారి డాక్టర్. జరినా భాను జిల్లా కేంద్రంలో ఎంసిఎచ్. సెంటర్ పరిధిలోని షెరెల్లి వీధి ని సందర్శించారు. ఈ సందర్భంగ రాష్ట్ర స్థాయి బృందం గ్రామంలో నిర్వహిస్తున్న కుష్టువ్యాధి లక్షణాల గుర్తింపు సర్వేను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న కార్యక్రమాలను క్షుణ్ణంగ పరిశీలించింది. సర్వే నిర్వహణ విధానం, అనుమానిత కేసుల గుర్తింపు, ప్రజలకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించడం వంటి అంశాలను సమీక్షించి, కార్యక్రమాన్ని సమర్థవంతంగ నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. కుష్టువ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ఎల్ సి డి సి. కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. కుష్టువ్యాధి లక్షణాలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి, వారికి సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వార ఉచితంగ వైద్య పరిక్షలు, చికిత్స అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు చర్మంపై స్పర్శజ్ఞానం తగ్గిన మచ్చలు లేద కుష్టువ్యాధికి సంబంధించిన అనుమానిత లక్షణాలను గుర్తించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండ, వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరిక్షలు

చేయించుకోవాలని అధికారులు సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వార వైకల్యాలను నివారించవచ్చని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎల్ సి డి సి. కార్యక్రమాన్ని సమర్థవంతంగ అమలు చేస్తూ, కుష్టువ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు వ్యాధి నిర్మూలన లక్ష్య సాధన దిశగ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలో సూపర్వైజర్ వెంకటసుబ్బమ్మ, ఏ ఎన్ ఎం- అజూబ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాన్ని తెలుసుకోండి బాల్యాన్ని కాపాడండి

బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, 2012పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొన్న న్యాయమూర్తులు

గద్వాల అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గద్వాల పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్, విశ్వేశ్వరయ్య హైస్కూల్, బెటర్ లైఫ్ మోడల్ స్కూల్, మల్దకల్ మండలంలోని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కానూన్ జానో, బచ్పన్ బచావో (చట్టాన్ని తెలుసుకోండి -- బాల్యాన్ని కాపాడండి) అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం బాలలపై జరిగే లైంగిక నేరాల నివారణ, బాలల హక్కుల పరిరక్షణ, పోక్సో చట్టం, 2012పై అవగాహన కల్పించడం, అలాగే బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలన, బాధిత బాలలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయ సేవల గురించి విద్యార్థులకు తెలియజేయడం. ఈ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి. శ్రీనివాస్, ప్రత్యేక సెషన్స్ జడ్జి, పోక్సో కోర్టు గద్వాల,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక సెషన్స్ జడ్జి వి. శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై పోక్సో చట్టం, 2012 ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని వివరించారు. పిల్లలు తమకు ఎదురయ్యే వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన గురించి భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా జి. నిష్కా పాత్రుడు మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి భయం లేని, సురక్షితమైన బాల్యాన్ని కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాలల హక్కులను కాపాడటంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

సమిష్టిగా కృషి చేయాలని, బాలలపై జరిగే నేరాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వై. మొగలయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ లు, బీచుపల్లి, పారా లీగల్ వాలంటీర్ టి. వెంకటరాముడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) వరలక్ష్మీదేవి మాట్లాడుతూ, బాలల హక్కులను పరిరక్షించడానికి చట్టాలు కల్పించిన రక్షణలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, చట్టవిరుద్ధమైన చర్యలు జరిగినప్పుడు బాధితులకు న్యాయం అందేలా సహకరించాలని తెలిపారు. భరోసా బృందం సభ్యురాలు శిరీష మాట్లాడుతూ, ఆపదలో ఉన్న బాలలకు భరోసా కల్పించడం, వారి సమస్యలను గుర్తించి అవసరమైన సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ నాలుగు పాఠశాలల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా కానూన్ జానో, బచ్పన్ బచావో -- చట్టాన్ని తెలుసుకోండి, బాల్యాన్ని కాపాడండి అనే సందేశాన్ని విద్యార్థులకు చేరవేస్తూ, బాలలపై జరిగే నేరాల నివారణ, బాలల హక్కుల పరిరక్షణ, సురక్షితమైన బాల్యాన్ని కల్పించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వై. మొగలయ్య, పాఠశాలాల ప్రిన్సిపాల్ లు, ప్రధాన ఉపాధ్యాయులు,పారా లీగల్ వాలంటీర్ టి. వెంకటరాముడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ అందించాలి అంబాల అనిల్ కుమార్

భూపాలపల్లి జిల్లా 30 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోచింగ్ సెంటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎజఖ (విముక్త చిరుతల పార్టీ) రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ:- భూపాలపల్లి జిల్లాలో ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందలేక పోటీ పరీక్షలకు దూరమవుతున్నారని అన్నారు. అలాంటి విద్యార్థులకు అండగా నిలిచేందుకు జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, పేద విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ,

జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి, అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని, కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసేంతవరకు విద్యార్థుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎజఖ జిల్లా నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సీతారాం పల్లి లో భూభారతి రీ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 30 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)వర్గల్ మండలం సీతారాం పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భూ భారతి - రీ సర్వే అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - రీసర్వే కార్యక్రమం ద్వారా భూ యజమానుల సమస్యలు తీర్చడం తో పాటు రెవెన్యూ వ్యవస్థను మరియు రికార్డ్ లను బలోపేతం చేయనుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రెండు విడతల్లో 103 గ్రామంలో సర్వే పూర్తి చేస్తున్నట్లు, ముందుగా ఆయా మండలాల వారిగా చిన్నచిన్న గ్రామాలను ఎంపిక చేసుకుని సర్వే నిర్వహించి భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిదనున్నట్లు తెలిపారు.

సీతారాం పల్లి గ్రామ విస్తీర్ణం 390 ఎకరాలు, అధునాతన యంత్రాలు రోవర్స్ సహాయంతో డిటి, సర్వేయర్, జిపిఓ రోజువారీగా 35 నుండి 40 ఎకరాలు సర్వే చేయడం జరుగుతుందని, ముందుగా గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, కాలి బాటలు సర్వే చేశాక పట్టా భూములు సర్వే చేయడం జరుగుతుందని, భూ యజమానులకు, రైతులకు ఒక రోజు ముందుగానే సర్వే జరుగుతున్నట్లు సమాచారం అందించి, వారి భూమిలో సర్వే చేయడం జరుగుతుందని, రైతులందరూ సర్వే ప్రక్రియను గమనించి ఏమైనా సందేహాలు ఎదురైతే వెంటనే అధికారులకు

తెలిపాలని సూచించారు. ఈ రీ-సర్వేను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, రైతులు భూ యజమానులు సహకరించాలని, సర్వే నంబర్ల గందరగోళం, హద్దులు ఇతరత్ర సమస్యలు ఉంటే తాసిల్దార్ కు అర్జీ పెట్టుకోవాలని నిర్ణీత కాలం వ్యాధి లోపు పరిష్కారం ఉంటుందని సూచించారు. గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యులు భూభారతి-రి సర్వే ప్రక్రియ గురించి భూ యజమానులకు రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని చేరుకునేలా, వారికి తెలిపి భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, సర్వే అధికారులు, గ్రామ సర్పంచ్ అండాలు, పాలకవర్గం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టబద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి

ఓటు హక్కు ద్వారానే మన హక్కులు సాధ్యం బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

అయిజ అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కృష్ణవేణి స్కూల్, జివిఆర్ఎం, విద్యా అరణ్య, నవభారతి, బ్రైట్ స్టార్, ఠాగూర్ స్కూల్ వంటి పలు ప్రయివేట్ విద్యా సంస్థ లలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య శుక్రవారం ఏమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్స్ ను కలిసి పట్టభద్రులు అయిన మీరు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి అని అన్నారు. అదేవిధంగా ఓటు నమోదు పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ముడు సంవత్సరాలు అయితే కూడా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయలేదు జాబ్ క్యాలెండర్ వేయలేదు. ఆరు గ్యారెంటీలు 420 హామీలు మాటలకే తప్ప ఆచరణకు నోచుకోలేదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



ప్రజలకు ఇచ్చిన హామీలు మూడేళ్లు గడిచినా అమలు చేయలేదన్నారు. రైతులకు కరెంట్ కష్టాలు తీసుకొచ్చిందని,సాగు నీరం దించడంలో సర్కారు విఫలమైందన్నారు. బియ్యం, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కేసీఆర్ పేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగుల్లో కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత పెరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో టీచర్ పట్టబద్రులు,నాయకులు వీరేష్, మైబు, స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర మల్లయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎం.మనోజ్ గౌడ్

వరంగల్ జిల్లాప్రతినిధి అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర) ;-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలం గోపనపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్ గారి తండ్రి లిసూర మల్లయ్యలి గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఎం. మనోజ్ గౌడ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర మల్లయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ గారు, గోపనపెల్లి బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని రవీందర్, వార్డు సభ్యులు కవిత రాజు,బోయిని రమేష్ బెల్లం వినోద్,గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి జిల్లా 30 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం రేగొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య మంత్రికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని బహూకరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు. అంతకుముందు ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి పరిశీలించారు. కాంప్లెక్స్ నిర్మాణం, నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ కంపెనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొన్నా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏస్.రామచంద్రారెడ్డి

అయిజ అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపల్ లో ఎఫ్ఏసిటి, ఐపీఎల్ డ పి పి ఎల్ . ఫర్టిలైజర్ కంపెనీ వారు ఏర్పాటు చేసిన పీఎం కిసాన్-- 24 వ విడుత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రధానమంత్రి మోదీజీ రైతు బాంధవుడు అని, కరోనా వచ్చిన, కరువు వచ్చినా, యుద్ధాలు వచ్చిన రైతులకు పీఎం కిసాన్, ఎరువులు నిరంతరంగా అందజేశారని అన్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటివరకు 24 విడుతలు గా 4.70 లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ప్రపంచంలో ఎన్ని యుద్ధాలు జరిగిన రైతులకు నిరాటంకంగా ఎరువులు సరఫరా చేస్తున్నారని అన్నారు. రైతులు నానో యూరియా , డి ఏ పి. వాడాలని, సేంద్రియ ఎరువులు వాడి బుమాత ను కాపాడాలని ఈ సందర్భంగా రైతులను కోరారు.
ఈ కార్యక్రమం లో ఎఫ్ ఏ సి టి . ఎస్ ఓ. సాయితేజ ఐపీఎల్. ఎస్ఓ మహ్మద్ హుస్సేన్,రైతులు ,బీజేపీ పట్టణ అధ్యక్షులు తెలుగు నర్సింహ, తూముకుంట అంజి,రజక నర్సింహ,భీమన్న,రఘు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ రోడ్లకు అనుకూలమైన టైర్లు విడుదల చేసిన మిచెలిన్

హైదరాబాద్, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ టైర్ తయారీ సంస్థ మిచెలిన్ భారతదేశంలో అత్యంత ఇంధన సామర్థ్యం కలిగిన ఆల్ పొజిషన్ ట్రక్, బస్ టైర్ 'ఎక్స్ మల్టీ ఎనర్జీ జీ2'ను విడుదల చేసినట్లు మిచెలిన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శాంతను దేశ్‌పాండే శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ రహదారి పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రముఖ పోటీదారుల టైర్లతో పోలిస్తే 6 నుంచి 13 శాతం వరకు ఇంధన ఆదా, 25 శాతం అధిక మైలేజ్, 11 శాతం మెరుగైన పటిష్టతను అందిస్తుందని వెల్లడించారు. ఈ టైర్లలో 30 శాతం వరకు పునర్వినియోగ పదార్థాలను వినియోగించినట్లు తెలిపారు. ఫ్లీట్ యజమానుల నిర్వహణ ఖర్చులు తగ్గించి, ఉత్పాదకత, లాభదాయకత పెంచడమే ఈ టైర్ లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా మిచెలిన్ టైర్స్ అండ్ సర్వీస్ స్టోర్లు, సుమారు 300 అధీకృత డీలర్ల వద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు.

మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం --ఎస్సై గురు స్వామి

అయిజ అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థుల కోసం మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలోమాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండటం యొక్క ప్రాముఖ్యత, వ్యసనపరులను సరైన చికిత్స, పునరావాసం కోసం వ్యసన విముక్తి కేంద్రాలకు పంపడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు, ఇతర అవసరమైన సమాచారం కూడా అందించబడిందని ఎస్సై గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొలాం వీరరత్నం కుంరం సూరు ఆశయాలు ఆదివాసీ సమాజానికి స్ఫూర్తిదాయకం: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

జైనూర్‌లో కుంరం సూరు 29వ వర్ధంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 :(విజన్ ఆంధ్ర) ఆదివాసీ కొలాం వీరరత్నం, అమరజీవి కుంరం సూరు 29వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంరం సూరు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. ఆదివాసీ కొలాం సమాజ హక్కుల పరిరక్షణ కోసం కుంరం సూరు చేసిన పోరాటం, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆదివాసీ సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుంరం సూరు వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం, వారి ఆశయాలను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షైక్ రషీద్, జాదవ్ రమేష్,సర్పంచ్ కనక ప్రతిభ,తులసి,నాయకులు ఇందిరా, రహీమ్, అంబాజీ, భుజంగ్ రావ్, అబ్బు,మహేష్, విక్రమ్, లచ్చు సిద్దు,సార్ మేడి మెస్రం బాధి రావ్, ఆదివాసీ నాయకులు భగవంత్ రావ్.. కొలం సూరు నిర్వహణ కమిటీ సభ్యులు భుజంగ్ రావ్, బాపూరావ్, కొండూ, భీమ్ రావ్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడాలి

సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన -- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం వీరాపూర్ గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన పరీక్షా ఫలితాలపై ఆరా తీశారు. విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి అందుకు అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశాలను తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్న నైపుణ్యాలు అవసరమని, అందుకు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై తరచూ అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం డ్రగ్స్, బెట్టింగ్, తదితర వ్యసనాలు యువతను పట్టిపీడిస్తున్నాయని ఇలాంటి వ్యసనాల బారిన విద్యార్థులు పడకుండా సమస్కారంతో కూడిన విద్యను అందజేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. చక్కగా చదివి మంచి స్థాయిలో స్థిరపడే వయసులో వ్యసనాల బారిన పడితే విద్యార్థుల భవిష్యత్తు మొత్తం దెబ్బతింటుందని, వారిపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు మానసిక వేదన అనుభవించాల్సి వస్తుందన్నారు. కాబట్టి విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడేలా విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలన్నారు. ఇటీవల నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై ఆసక్తితో చదివేలా ప్రయోగపూర్వకంగా బోధించాలన్నారు. గతేడాది ఎస్ఎస్సి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన వారి కంటే ఈ ఏడాది పరీక్ష ఫలితాల్లో ఇంకా మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, రాత, పాఠ్య పుస్తకాల కొరత లేకుండా అందజేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. గురుకులంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, తాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకులం వాష్రూమ్స్ శుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తే అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి వాకబ్ చేశారు. ప్రథమ చికిత్స కిట్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయడమే కాక వారి రక్షణ విషయంలోనూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నిబంధనల ప్రకారం విద్యార్థులను కలిసేందుకు వారి తల్లిదండ్రులకు అవకాశం కల్పించాలని సూచించారు. విద్యార్థులతో ఫోన్స్ ఉండడానికి వీల్లేదని, ఈ విషయంలో తగు పర్యవేక్షణ చేస్తుండాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

మనోహరాబాద్ అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర):మనోహరాబాద్ మండలంలోని పరికిబండ, గౌతోజిగూడ, పోతారం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డి నుంచి గొట్టిముక్కుల, గోమారం, గౌతోజిగూడ, పరికిబండ, పోతారం మీదుగా తూప్రాన్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని విజ్ఞప్తి చేశారు. బస్సు సౌకర్యం లేక గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన అజయ్ కుమార్

నారాయణపేట , అక్టోబర్ 29(విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అజయ్ కుమార్ గత వారం రోజుల క్రితం నారాయణపేటలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గురువారం రాత్రి గద్వాల జిల్లాలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో తన ప్రతిభను కనపర్చి ఉత్తమ క్రికెట్ అవార్డును అందుకున్నారు. శుక్రవారం నారాయణపేట పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటిన అజయ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాగర్ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆయా క్రీడా రంగాలలో పాటు చదువులో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. చదువులో రాణిస్తూ క్రీడారంగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డులు పొందుతున్నారని అన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతి పని చాటిన విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ రాజేష్ గౌడ్ అజయ్ పిఈటి అనిల్ బైరం కొండ ఆశప్పలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

భూపాలపల్లి జిల్లా 30 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)శుక్రవారం ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో చిట్యాల మండలం వడితల గ్రామంలో 2.2.కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ :-- విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీటి సదుపాయాల కల్పనతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్లలో ఉప ముఖ్యమంత్రి చొరవతో జిల్లాలో 12 కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్ పరంగా రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. భూగర్భ జలాల ఆధారంగా వ్యవసాయం చేసే రైతులకు బోర్లు, మోటార్ల ద్వారా సాగు చేసుకునేందుకు విద్యుత్ సదుపాయాలను మెరుగుపరుస్తూ అండగా నిలుస్తున్నామని వివరించారు. గోదావరి నది జలాలను, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను రైతులకు చేరువ చేసేందుకు డీబీఎం-38 ద్వారా నీటిని అందించే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నీటి వసతి కల్పించడంతో పాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చేలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, మహిళలకు బస్సు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సుమారు రూ. 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమం, విద్యుత్, సాగునీరు, విద్యా రంగాల అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేస్తున్నారని మంత్రి విద్యుత్తు సిబ్బందిని అభినందించారు. విద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని సుమారు 14 వేల మెగావాట్ల నుంచి 21 వేల మెగావాట్లకు పెంచిందని తెలిపారు. రైతులకు సాగు అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గాంధీనగర్ గుట్ట ప్రాంతంలో కూడా 33/11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. గోదావరి జలాలను వినియోగించుకుంటూ డీబీఎం-38 ద్వారా 44,770 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఎస్సారెస్పీ పరిధిలోని మరో 70 వేల ఎకరాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నియోజకవర్గం వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ పొదుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ రాహుల్ శర్మజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నూతన విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభంతో ఐదు గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు విద్యుత్ వృథాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవసరం లేనప్పుడు విద్యుత్ పరికరాలను ఆపివేయాలని, విద్యుత్‌ను విచక్షణతో, పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ఎంపిడిసిఎల్ డైరెక్టర్ మోహన్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సదానందం, సర్పంచ్ భగవాన్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బురాన్ పల్లిలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అవగాహన గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో జీవించాలి

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదు
బాల బాలికలను సమాన దృష్టితో చూడాలి
గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన వికారాబాద్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ రాందాస్ రాథోడ్ నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగపరచరాదని వికారాబాద్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ రాందాస్ రాథోడ్ నాయక్ హెచ్చరించారు. గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి ఐకమత్యంతో అన్నదమ్ముల్లా జీవించాలని హితవు పలికారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోగల బురాన్ పల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ గ్రామ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని వారు తెలిపారు. చీటికిమాటికి తగవులు పెట్టుకొని ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ఉపయోగించుకోవద్దని వారు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ సంతానాన్ని సమాన దృష్టితో పెంచాలని వారు పేర్కొన్నారు. బాల బాలికలను ఎప్పుడూ కూడా ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే భేదభావం కలిగించరాదని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వినోద్ కుమార్ జిపిఓ భీమయ్య ముదిరాజ్ ట్రైబల్ వెల్ఫేర్ వినోద్ కుమార్ ముదిరాజ్ బోయిన శ్రీనివాస్ ముదిరాజ్ ఆరవ వార్డు మెంబర్ రాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ ముందు వార్డు సభ్యుల ఆందోళన

మనోహరాబాద్, అక్టోబర్ 30 (క్విక్ టు డే న్యూస్):మనోహరాబాద్ మండలం రంగాయపల్లి శివారులోని ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ ముందు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఆందోళన చేపట్టారు. గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డీఎల్‌పీఓ, పంచాయతీ కార్యదర్శి కంపెనీకి సంబంధించి పన్ను అంచనా (ట్యాక్స్ అసెస్మెంట్) నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కై పన్ను తగ్గించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో వార్డు సభ్యులు సంతోష్, బాబు, మహేశ్, స్వామితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

సాగు భూముల సంరక్షణపై రైతులకు అవగాహన

మాగనూరు అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని నేరడగంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో శుక్రవారం భాగంగా రైతులకు సాగు భూముల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ భూసారాన్ని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని అన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించాలని సూచించారు. నేలలో సేంద్రియ కర్బనం పెంచడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూమి ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. వరి కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని, కంపోస్టుగా వినియోగించాలని తెలిపారు. వరి తర్వాత పప్పుధాన్యాల పంటలు సాగు చేయడం ద్వారా భూసారం పెరగడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ సాగు ఖర్చులను తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. జీవామృతం, ఘనజీవామృతం తయారీ, వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. నేలను సంరక్షించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు సుస్థిర వ్యవసాయాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్, గ్రామ సర్పంచ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన అజయ్ కుమార్

నారాయణపేట , అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అజయ్ కుమార్ గత వారం రోజుల క్రితం నారాయణపేటలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గురువారం రాత్రి గద్వాల జిల్లాలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో తన ప్రతిభను కనపర్చి ఉత్తమ క్రికెట్ అవార్డును అందుకున్నారు. శుక్రవారం నారాయణపేట పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటిన అజయ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాగర్ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆయా క్రీడా రంగాలలో పాటు చదువులో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. చదువులో రాణిస్తూ క్రీడారంగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డులు పొందుతున్నారని అన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతి పని చాటిన విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ రాజేష్ గౌడ్ అజయ్ పిఈటి అనిల్ బైరం కొండ ఆశప్పలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణుల సమావేశం లో పాల్గొన్న బిఆర్ఎస్. ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి డా. అంజనేయ గౌడ్

గట్టు అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో శ్రీ అంబా భవాని దేవస్థాన కమిటీ హాల్లో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు శ్యామల హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్ నగర్- హైదరాబాద్ - రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహించిన మండల స్థాయి పార్టీ శ్రేణుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. అంజనేయ గౌడ్ హాజరై, పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ,దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రతిష్టాత్మకమైనవని అన్నారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ను ఓటరుగా నమోదయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని

సూచించారు. ఓటరు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరిని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా అవగాహన కల్పించాలని, ఓటరు నమోదు ప్రక్రియలో పార్టీ శ్రేణులు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. పట్టబద్రులు ఓటు నమోదు చేసుకునేందుకు నియోజకవర్గంలోనీ పలు ప్రాంతాలలో ఉచిత ఓటర్ నమోదు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు అమూల్యమైనదేనని ,బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రాడ్యుయేట్స్ ను కలిసి ఓటు నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన కెరీర్ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్‌లో ఉద్యోగుల సంఖ్య మూడేళ్లలో దాదాపు 150 శాతం పెరగడంతో ఆర్ఎస్ఎం యూఎస్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నగరంలోని ఫీనిక్స్ ఈక్వినాక్స్‌లో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు సంస్థ ఇండియా హెడ్ అశోక్ కుమార్ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రతిభావంతులైన నిపుణులతో గ్లోబల్ ప్రాజెక్టులకు మరింత బలోపేతం కల్పించడంతో పాటు, ఉద్యోగులకు మెరుగైన కెరీర్ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. కన్సల్టింగ్, ట్యాక్స్, అష్యురెన్స్, టెక్నాలజీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇన్నోవేషన్, బిజినెస్ ఆపరేషన్స్ విభాగాలకు ఈ కార్యాలయం సేవలు అందించనుందని తెలిపారు. ఐజీబీసీ సర్టిఫికేషన్ పొందిన ఈ కార్యాలయంలో ఆధునిక సాంకేతికత, స్మార్ట్ మీటింగ్, లెర్నింగ్ స్పేస్‌లు, వెల్‌నెస్ సదుపాయాలు ఏర్పాటు చేశసినట్లు తెలిపారు.

"సమ్శోధిని'26" గొప్ప ప్రారంభోత్సవం

విద్యార్థి సంఘం ద్వారా నైపుణ్యాభివృద్ధి కోసం సృష్టించండి, సహకరించండి మరియు ఆవిష్కరణలు చేయండి - ముఖ్య అతిథి టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్, ఒక దార్శనిక సందేశం

హ?మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర)కిట్స్ వరంగల్ లో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ యస్ టి ఈ) కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉ సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు)వారి యొక్క టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)తో పాటుగా 11 విభాగాలు సంయుక్తంగా జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం యొక్క "సమ్ శోధిని'26" అక్టోబర్ 30 ఉ 31, 2026 లలో నిర్వహిస్తున్నాయి అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈరోజు, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ ఉ గౌరవ అతిథిగా టీసీఎస్, అకడమిక్ అలయన్సెస్ (హైదరాబాద్) రీజియన్ హెడ్ అయిన రిచర్డ్ కింగ్ చత్రగడ్డ పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు ఉ కోశాధికారి పి. నారాయణ రెడ్డి ఉ హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే ఉ కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ, వి. సతీష్ కుమార్ కార్యనిర్వాహక సాక్ అధ్యాపక బృందంను, అధ్యాపక సమన్వయకర్తలు మరియు విద్యార్థి సమన్వయకర్తల బృందాన్ని ఇంజనీరింగ్ ఉ యం బి ఎ విద్యార్థి నీ విద్యార్థుల ప్రయోజనం కోసం విద్యార్థి సాంకేతిక సింపోజియం "సమశోధిని'26" నిర్వహించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ టీజీఎన్‌పీడీసీఎల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, కర్నాటీ వరుణ్ రెడ్డి, ఐఏఎస్, విద్యార్థులు ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోవడానికి, సంప్రదింపులు మరియు సంభాషణ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి పని సంస్కృతి, విలువలు, పాఠ్యపుస్తకాలను చురుకుగా చదవడం ద్వారా ప్రాథమిక

అంశాలపై పటిష్టమైన జ్ఞానం, సూక్ష్మ మరియు స్థూల లక్ష్యాలపై దృష్టి పెట్టాలని నొక్కి చెప్పారు. ప్రజలతో భౌతికంగా మరియు భావోద్వేగపరంగా అనుసంధానమై ఉండాలని, అనువర్తన మరియు పరిష్కార-ఆధారిత దృక్పథాన్ని కలిగి ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలు, స్టార్టప్‌లతో ముందుకు రావాలని, ఇవి వారిని టెక్నాలజీలో మంచి నాయకులుగా, విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మరియు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుతాయని ఆయన సూచించారు. విమర్శనాత్మక మరియు విభిన్న ఆలోచనా విధానాలను పెంపొందించుకోవాలని, ఏఐతో కూడిన విధ్వంసకర సాంకేతిక పరిజ్ఞానం వాడకాన్ని నివారించాలని, విశాల దృక్పథంతో ఉండాలని సలహా ఇస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారుఈ సందర్భంగా గౌరవ అతిథిగా విచ్చేసిన, కిట్స్ డబ్ల్యు గర్వించదగిన పూర్వ విద్యార్థి (1990), హైదరాబాద్ టీసీఎస్ రీజియన్ హెడ్ - అకడమిక్ అలయన్సెస్, రిచర్డ్ కింగ్ చత్రగడ్డ, సమస్య పరిష్కార నైపుణ్యం అత్యంత ముఖ్యమైనదని, సంక్లిష్టమైన విషయాలను పరిష్కరించగలిగేలా మార్చడం, జీవిత నైపుణ్యాలు ఎంతగానో అవసరమని, అయితే ఉద్యోగం సంపాదించడంలో నిజమైన నైపుణ్యాలు కీలకమని సూచించారు. గెలవడం ముఖ్యం కాదని, సాధన చేయడం మరియు అభివృద్ధి చెందడానికి మార్గాలను కనుగొనడం ముఖ్యమని పేర్కొంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ప్రకారం, సుంశోధిని'26 యొక్క థీమ్ "సాంప్రదాయ ఆలోచనలకు అతీతంగా" సాంకేతిక పరిశోధన ద్వారా అన్వేషణ, ఆవిష్కరణకు ముఖ్యమైన సమస్యలను గుర్తించడం అవసరం అని సగర్వంగా తెలిపారు. 11 విభాగాలు సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈ సీ ఈ),కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సి ఎస్ ఎం), ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వి ఎల్ ఎస్ ఐ - ఈ సీ వి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తో కూడిన ఇంజనీరింగ్ విభాగాలు మరియు యం బి ఎ వారు వివిధ సాంకేతకపరమైన 12 వర్క్‌షాప్ లు నిర్వహిస్తారు. సుంశోధిని ఫెస్ట్ సందర్భంగా పేపర్ ప్రెజెంటేషన్‌లు అన్ని శాఖలకు సాధారణ కార్యకలాపం గా గోచరిస్తుంది. అంతే కాకుండా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఇన్నోవిజన్, 50 పై చిలుకు సాంకేతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే ఉ కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ, వి. సతీష్ కుమార్ అధ్యక్షోపన్యాసం చేశారు. విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, ఏకాగ్రత కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 52 కళాశాలల నుంచి 1707 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి, ఆలోచనలను పంచుకోవడానికి చేసే అన్వేషణ మేధావుల సమ్మేళనానికి దారితీస్తుంది. మీ నైపుణ్యాలు ఎంత ఎక్కువగా ఉంటే, మీకు అంత మంచి ప్యాకేజీ లభిస్తుంది. లిస్టార్టప్ సంస్కృతి మరియు వ్యవస్థాపకత కోసం సృష్టించండి, సహకరించండి మరియు ఆవిష్కరించండి ఫెస్ట్ కన్వీనర్ మరియు డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, మొత్తం 4500 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రకటించారు. సంవత్సరానికి రూ. 45 లక్షల విలువైన గ్రంథాలయంలో అందుబాటులో ఉంచిన పరిశోధన జర్నల్స్ కాపీలను ఉపయోగించి విద్యార్థులు తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ యాజమాన్య సభ్యులు మరియు పారిశ్రామికవేత్త ఇ. వెంకట్రామ్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ఉ ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్.కె. శ్రీధర్, ఐ యస్ టి ఈ కిట్స్ చాప్టర్ ఛైర్మన్ మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డా. టి. మధుకర్ రెడ్డి, కో-కోఆర్డినేటర్స్, డాక్టర్ ఎస్. సునీల్ ప్రతాప్ రెడ్డి ఉ బి. శశికాంత్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ మరియు పిఆర్ఓ డా.డి. ప్రభాకరా చారి, డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్ఓడీలు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, ఐయస్ టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ కె. సాయి సిద్ధార్థ రెడ్డి, టెక్నికల్ క్లబ్ విద్యార్థి అధ్యక్షుడు నిఖిల్ మాదరవేన, 4500 మందికి పైగా విద్యార్థులు ఈ ఘన విజయం కోసం చురుకుగా పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స

హైదరాబాద్, అక్టోబరు 30 (విజన్ ఆంధ్ర) : రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స ఫలితాలు సాధించవచ్చని కేర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు తెలిపారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్‌లో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రొమ్ములో గడ్డలు, ఆకారం, చర్మం, చనుమొనల్లో అసాధారణ మార్పులు కనిపిస్తే నొప్పి లేకపోయినా వైద్యులను సంప్రదించాలని సూచించారు. యువతుల్లోనూ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, కుటుంబ చరిత్ర లేకున్నా వ్యాధి సోకవచ్చని పేర్కొన్నారు. ఆధునిక చికిత్సలు, రేడియేషన్ థెరపీపై అపోహలు వీడి సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌ను జయించిన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎ.వేణుగోపాల్, రాము దాములూరి, కంద్ర ప్రశాంత్‌రెడ్డి, ప్రవీణ్ అడుసుమిల్లి, అజయ్ చాణక్య వల్లభనేని, రాహుల్‌రెడ్డి లేవాక, సాయి మాధురి చెన్నారెడ్డి, సునీల్‌కుమార్ మలిపెద్ద, ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.ప్రమోద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

18వ రోజుకు చేరుకున్న ఎన్‌హెచ్‌ఎం రిలే దీక్షలు

దీక్షలకు మద్దతుగా రక్తదానం చేసిన 11 మంది దాతలు

నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటితో 18వ రోజుకు చేరుకున్నాయి. ఇన్ని రోజులుగా ఉద్యోగులు శాంతియుతంగా నిరసన కొనసాగిస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. అయినప్పటికీ తమ సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రిలే దీక్షలకు మద్దతుగా పలువురు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. దీక్షా శిబిరం వద్ద నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో మొత్తం 11 మంది రక్తదాతలు పాల్గొని మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసిన వారిలో డాక్టర్ వెంకటరమణ, అంజనేయులు, గౌతమ్, ఎం.డి. అబ్దుల్ మజీబ్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రోహిణి, రాఘవేంద్ర, డాక్టర్ సమీనా బేగం, హరిబాబు, అంజలీదేవి, రాము ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం జిల్లా నాయకులు డాక్టర్ నరసింహ రావు సగరి, మోనేష్ చారిలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. తమ సమస్యలకు పరిష్కారం లభించే వరకు ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

కామ్రేడ్ మేకల రవి మరణం పార్టీకి తీరని లోటు

నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ వ్యక్తి మేకల రవి
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు
మేకల రవి భౌతిక దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

హన్మకొండ జిల్లా ప్రతినిది అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ వ్యక్తి కామ్రేడ్ మేకల రవి అని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వరంగల్ నగరానికి చెందిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ వరంగల్ అర్బన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మేకల రవి(57) అనారోగ్యంతో మరణించారు. రవి మరణవార్త విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాసరావు గారు హుటాహుటిన వారి గృహానికి వెళ్ళి రవి భౌతిక దేహంపై సిపిఐ జెండాను కప్పి పూల మాల వేసి నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మేకల రవి అనారోగ్యంతో అమరత్వం పొందడం బాధాకరమని, రవి కష్టనష్టాల్ని ఎదుర్కొని మంచితనంతో, కలుపుకోలుతనంతో ఎంతో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని అన్నారు. మేకల రవి అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) లో వరంగల్ నగర కార్యదర్శిగా పని చేసి, అనంతరం సిపిఐ వరంగల్ నగర కార్యదర్శిగా మూడు పర్యాయాలు, మాజీ వరంగల్ అర్బన్ జిల్లా కార్యదర్శిగా పని చేసి పార్టీ రాష్ట్ర సమితి

సభ్యులుగా కొనసాగుతూ పార్టీ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేయడం జరిగిందని అన్నారు. నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ వ్యక్తి మేకల రవి అని అన్నారు. రవి మరణం ఆ కుటుంబానికి, సమాజానికి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా, హనుమకొండ జిల్లా కర్రే బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు తోట బిక్షపతి, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, నాయకులు మద్దెల ఎల్లేష్, గన్నారపు రమేష్, ఎన్ ఎ స్టాలిన్, గుండె బద్రి, సంగి ఎలెందర్, శంకరయ్య, అక్కెపల్లి రమేష్, జన్ను రవి, సంద్ర కుమార్, మునిగాల బిక్షపతి, సాంబమూర్తి, పరికరాల రమేష్, యాకంబ్ర చారి, మాలోత్ శంకర్ నాయక్, ల్యాదల్ల శరత్, మస్కా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖ లో ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ కె హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30:(విజన్ ఆంధ్ర) ఆయుష్ శాఖ జాతీయ ఆయుష్ మిషన్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని ఆయుష్ శాఖ వివిధ శాఖల్లో విధులు నిర్వహించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు . ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత అర్హతలు కలిగి ఉండాలని, నియామక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలను పాటించాలని సూచించారు. మల్టీపర్పస్ వర్కర్ పోస్టుల కొరకు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరికీ తేదీ 3.11. 2026 ఉదయం 11 గంటలకు జిల్లా కార్యాలయం సముదాయం నందు లిఖిత పూర్వకంగా పరీక్ష నిర్వహించబడునని దరఖాస్తు చేసూకున్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఉదయం 11:00 గంటలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం కలెక్టరేట్లో అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత , సమయానికి హాజరుకావాలని తెలిపారు

కామారెడ్డి మున్సిపల్ లో కల్లోలం "బెదిరింపులు, గూండాయిజం

వసూళ్ల గ్యాంగ్ పేర్లు బయట పెట్టండి - కౌన్సిలర్ గంగాధర్ రావు
- అవినీతి సిబ్బందిని మార్చడం తప్పా? కౌన్సిలర్ కొత్తపల్లి లలిత
-కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్య సై అంటే సై
- పోటాపోటీగా పాత్రికేయుల సమావేశం
- మున్సిపల్ చైర్మన్ గా ఇప్ప ఉమారాణి, వైస్ చైర్మన్ గా కాసర్ల గోదావరి మధ్య చిచ్చు

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 30(విజన్ఆంధ్ర)కామారెడ్డి మున్సిపల్ లో కల్లోలం నెలకొంది. గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో భిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి తో పాటు టిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ పై చేసిన ఆరోపణలు, విమర్శల పై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో ఛైర్మన్ గా కాంగ్రెస్, వైస్ చైర్మన్ గా బి ఆర్ ఎస్ పదవులు దక్కించుకున్నాయి. ఇప్పటివరకు ప్రశాంతంగా సాగిన పరిపాలన శుక్రవారం నిర్వహించిన భిఆర్ఎస్ పార్టీ పాత్రికేయుల సమావేశం తో కలకలం నెలకొంది. బుధవారం బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారుల పనితీరుపై బీజేపీ నిరసన వ్యక్తం చేసింది. గతంలో మున్సిపల్ లో బిజెపి నిరసన, ధర్నా, అధికార పక్షంపై ప్రశ్నాస్త్రాలు సంధించేది. ప్రస్తుతం అధికారం లో ఉన్న చైర్మన్, వాయిస్ చైర్మన్ మధ్య వివాదం ఎలా మొదలైందో? రోజురోజుకి కారస్థాయికు చేరింది. మున్సిపల్ కార్యాలయానికి వచ్చి మెడలు పట్టి బయటకు గెంటేస్తామంటూ గూండాయిజం చేస్తున్నారు. తాజా ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించినా మీ వెంచర్లను కాపాడుకోవడానికి కో ఆప్షన్ పదవి తెచ్చుకుని డ్రామాలు ఆడుతున్నారు. మీ ప్రెస్‌మీట్‌లో ఉన్న వారిని ముందు మెడలు పట్టి బయటకు గెంటిన తర్వాత ఇతరుల గురించి మాట్లాడండి" అని హెచ్చరించారు. - కౌన్సిల్ సమావేశం పై డ్రామాలు తగదుకౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని 9-9-2026, 19-10-2026 తేదీల్లో రెండుసార్లు కమిషనర్‌కు లిఖితపూర్వకంగా తెలిపామని, అయినా సమావేశం ఏర్పాటు చేయని కమిషనర్‌ను ప్రశ్నించకుండా తమపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. - అవినీతి సిబ్బందిని మార్చడం తప్పా? 16వ వార్డులో ఇంటి నిర్మాణానికి మున్సిపల్ సిబ్బంది డబ్బులు అడిగారని బాధితులు ఫిర్యాదు చేశారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ కమిషనర్‌కు చెప్పడం తప్పా అని నిలదీశారు. "అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందికి వత్తాసు పలుకుతున్నారా?" అని ప్రశ్నించారు. చైర్‌పర్సన్ భర్త నలుగురు ఉద్యోగులను తన వద్ద పెట్టుకున్నారనే ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశార- వసూళ్ల గ్యాంగ్ పేర్లు బయట పెట్టండి..వసూళ్ల గ్యాంగ్‌ను తయారు చేశారని ఆరోపిస్తున్న మీకు దమ్ముంటే వారి పేర్లు బహిరంగంగా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. "వార్డులకు సంబంధం లేకుండా ఇతర వార్డులకు వెళ్లి వసూళ్లు చేస్తున్నారని చెబుతున్నారు. వారితో మీకున్న సంబంధం ఏమిటి? ఈ వసూళ్లలో మీకు వాటా ఉందా?" అని ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డుకు రూ.6 లక్షలు కేటాయించి అభివృద్ధి చేస్తుంటే, అవినీతికి పాల్పడే వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. - సీసీ కెమెరాల దొంగతనం పై విచారణ కావాలి..సీసీ కెమెరాల యాక్సెస్ చైర్‌పర్సన్ భర్త వద్ద ఉందని ఏ ఆధారాలతో ఆరోపిస్తున్నారని నిలదీశారు. "గత పాలకవర్గం నుంచే కెమెరాలు ఉన్నాయి. కొన్ని నెలల క్రితం కెమెరాలు కనిపించకుండా పోయాయని గుర్తించి సమగ్ర విచారణ జరిపించాలని, ఫైల్స్ ఏమైనా మాయమయ్యాయా అని పరిశీలించాలని కమిషనర్‌కు లిఖితపూర్వకంగా లేఖ ఇచ్చాం. ఇప్పటివరకు స్పందన లేదు. కమిషనర్‌ను ప్రశ్నించాల్సింది పోయి మాపై నిరాధార ఆరోపణలా?" అని అన్నారు. దమ్ముంటే ఎస్పీ ఆఫీసుకు రావాలని సవాల్ విసిరారు. "ప్రజలు తిరస్కరించినా పార్టీల బలంతో పదవిలో ఉన్న రవి.. ఖబర్దార్! సీసీ కెమెరాల దొంగతనంలో నీ పాత్ర లేకపోతే దేనికి భయం? దా.. మీ వైస్ చైర్‌పర్సన్, మీ కౌన్సిలర్లను తీసుకుని ఎస్పీ ఆఫీసుకు రా.. అక్కడే తేల్చుకుందాం అనీ. సీసీ కెమెరాలు ఎలా మాయమయ్యాయి, యాక్సెస్ ఎవరికి ఉందో ఫిర్యాదు చేసి విచారణ"జరిపించేలా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లుకొత్తపల్లి లలిత చిట్టిబాబు, గంగాధర్ రావు, సావిత్రి, సత్యం, బబ్లు, అంజద్, వాజిద్, జావిద్, సునీత, సుల్తానా యూనుస్, తహిసున్నీసా లడ్డు తదితరులు పాల్గొన్నారు.

కిశోర దశలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ జాగ్రత్తలపై అవగాహన

--ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అస్గర్ అలీ

గద్వాల అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్ మై ఆదేశాల మేరకు శుక్రవారం రాఘవేంద్ర కాలనీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అస్గర్ అలీ సందర్శించి పాఠశాలలో అమలవుతున్న ఆర్‌బీఎస్‌కే, ఆర్‌కేఎస్‌కే కార్యక్రమాల కార్యకలాపాలు, పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగ విద్యార్థులకు కిశోర దశలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆర్‌బీఎస్‌కే, ఆర్‌కేఎస్‌కే కార్యక్రమాల ద్వార కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కేఎస్‌కే. కౌన్సిలర్,పిఎచ్ఎన్– తిర్మలరాణి పాల్గొన్నారు.

ఘనంగా ‘బాల సురక్ష అభియాన్’ చట్టపరమైన అవగాహన సదస్సు

హన్మకొండజిల్లా ప్రతినిది అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) నేటి బాలలే రేపటి పౌరులు, ప్రతి విద్యార్థి సమాజంలో తమకున్న హక్కులను చట్టాలను తెలుసుకొని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి వరంగల్ జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి ఎం.పద్మజ. అన్నారు. స్థానిక బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ప్రాంగణంలో న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, హక్కుల సంరక్షణ ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘బాల సురక్ష అభియాన్’ డ్రైవ్‌లో భాగంగా శనివారం ఒక భారీ ప్రత్యేక చట్టపరమైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెండో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.పద్మజ, విశిష్ఠ అతిధిగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి కందుకూరి. పూజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.సురేష్, మరియు పాఠశాల చైర్మన్ ఎన్.వెంకటేశ్వరరావు, జనరల్ మేనేజర్ అనుపమ, ప్రిన్సిపాల్ జై, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో న్యాయమూర్తి ఎం.పద్మజ విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా, స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. "బాల్యం అనేది ఒక వ్యక్తి జీవితంలో అత్యంత అమూల్యమైన మరియు సున్నితమైన కాలం. ఈ వయస్సులో పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణం ఎంతో అవసరం. నేటి సమాజంలో బాలలపై జరుగుతున్న రకరకాల అన్యాయాలను, వేధింపులను అరికట్టడానికి భారత రాజ్యాంగం మరియు న్యాయవ్యవస్థ అనేక కఠినమైన చట్టాలను తీసుకువచ్చాయి. పోక్సో చట్టం వంటివి బాలల సంరక్షణ కోసం కవచంలా పనిచేస్తాయి. విద్యార్థులు తమకు జరిగే అన్యాయాల పట్ల భయపడకుండా గొంతు విప్పాలి. మీ చుట్టూ ఏదైనా అసాధారణమైన లేదా ప్రమాదకరమైన పరిస్థితి కనిపిస్తే వెంటనే స్పందించాలి. చట్టం ఎల్లప్పుడూ మీ వైపు ఉంటుందని, మిమ్మల్ని

రక్షించడానికి సిద్ధంగా ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలి. చట్టపరమైన విజ్ఞానాన్ని ప్రాథమిక స్థాయి నుంచే అలవర్చుకోవడం వల్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చు. ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా ఉపయోగపడుతుందో, అంతే స్థాయిలో దుర్వినియోగం కూడా అవుతోంది. కావున సెల్ ఫోన్లకు దూరంగా ఉండటం మంచిది అని పేర్కొన్నారు."డి.ఎల్.ఎస్.ఎ. కార్యదర్శి కందుకూరి పూజ (జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి):"జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం సమాజంలో బలహీన వర్గాల కోసం, ముఖ్యంగా బాలల సంక్షేమం మరియు వారి హక్కుల రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తోంది. ‘బాల సురక్ష అభియాన్’ అనే ఈ సుదీర్ఘ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం పాఠశాల మరియు కళాశాల విద్యార్థులలో చట్టాలపై పూర్తిస్థాయి చైతన్యాన్ని తీసుకురావడమే. నేడు చాలా మంది పిల్లలకు తమకున్న హక్కుల గురించి కానీ, ఆపద సమయంలో ఎవరిని సంప్రదించాలో కానీ తెలియడం లేదు. చట్టం ప్రకారం ఉచిత న్యాయ సహాయాన్ని పొందే హక్కు పిల్లలందరికీ ఉంది. విద్యార్థులు భయపడాల్సిన పనిలేదు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యాలయాన్ని ఎప్పుడైనా ఆశ్రయించవచ్చు. మీ పాఠశాలలో లేదా మీ నివాస ప్రాంతాలలో ఎలాంటి వేధింపులు జరిగినా, వాటిని మీ ఉపాధ్యాయుల దృష్టికి లేదా తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాలి. విద్యార్థులు చట్టాలను తెలుసుకోవడంతో పాటు తోటి స్నేహితులకు కూడా ఈ విషయాలను వివరించి వారిని కూడా చైతన్యవంతులను చేయాలి."ఆర్.సురేష్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ "నేటి తరం విద్యార్థులు ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి. సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్ వినియోగంలో స్వీయ నియంత్రణ ఎంతో అవసరం. తెలియని వ్యక్తులతో ఆన్‌లైన్ పరిచయాలు, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటివి మిమ్మల్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉంది. చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన ఉంటే ఏది తప్పు, ఏది రైట్ అనేది సులభంగా గ్రహించవచ్చు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎలాంటి తీవ్ర పరిణామాలు ఉంటాయో విద్యార్థులు చిన్న వయస్సు నుంచే తెలుసుకోవాలి. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యే మిమ్మల్ని ఉన్నత స్థానాల్లో నిలబెడుతుంది. మీ చదువుపై దృష్టి పెడుతూనే, సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి."ఈ ‘బాల సురక్ష అభియాన్’ సదస్సు ద్వారా విద్యార్థులలో ఉన్న ఎన్నో సందేహాలు నివృత్తి అయ్యాయి. వారిలో ఒక కొత్త నమ్మకం, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసం కనిపించాయి. సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయనీ యాజమాన్యం సంతోషం వ్యక్తపరచారు. భవిష్యత్తులో కూడా న్యాయశాఖ సహకారంతో ఈ సదస్సులో విద్యార్థులు న్యాయమూర్తులతో ముఖాముఖిగా మాట్లాడి తమకున్న పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సుదీర్ఘ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయ బృందంతో పాటు వందలాది మంది విద్యార్థులు మరియు జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోడు భూముల సాగుపై అటవీ అధికారులు వేధిస్తే సహించబోమని కదం తొక్కిన ఆదివాసులు

-జల్ జంగల్ జమిన్ నినాదంతో భారీ ర్యాలీ
-టైగర్ జోన్ పేరట ఆదివాసులు
గిరిజనేతురులపై అటవీ అధికారులు కుట్రలు

లింగాపూర్ అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర) లింగాపూర్ మండలంలో టైగర్ జోన్ పేరిట అటవీ భీములనులింగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి,వినతి పత్రాని అందజేశారు. అనంతరం,తహశీల్దార్ కు వినతి పత్రాని అందజేసి అటవీ హక్కు సాధన కమిటీ ఆధ్వర్యంలో జల్ జంగల్ జమిన్ నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు .ఆదివాసీ గిరిజన గిరిజనేతురుల పై అటవీ అధికారులు అన్యాయం చేస్తే అటవీ హక్కు సాధన కమిటీ సహించలేదని తెలిపారు.అటవీ హక్కు సాధన కమిటీ సభ్యులు.... ఈ సందర్భంగా మాట్లాడుతు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు గిరిజనేతురులు తాతా మూతల నుంచి ఈ ప్రాంతంలోమా భూములను సాగు చేస్తున్నాము,మా భూముల పై అటవీ శాఖ అధికారులుటైగర్ జోన్ పేరట దౌర్జన్యం చేస్తున్నారు.గిరిజన ప్రాంతంలో పేసా చటం ఉందని,దానికి పరిగణంలో తీసుకోకుండా అమాయక ఆదివాసులు గిరిజన గిరిజనేతరుల వద్ద సంక్షేమ పథకాలు ఋణలు ఇస్తామని సంతకాలు తీసుకోని ఈ ప్రాంత భూములను టైగర్ జూన్ పరిదిలోకి మార్చారాని వివరించారు.ఏజెన్సీ ప్రాంతంలో 14 గ్రామాల టైగర్ జోన్ పేరట అటవీ శాఖ అధికారులు దాడులకు పాల్పడుతున్నారు. న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగేది లేదని మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు

ఆదివాసీల హక్కులను గౌరవించాలి.. అడవుల సంరక్షణ అందరి బాధ్యత తుడుందెబ్బ నాయకులతో డీఎఫ్ఓ బాలమణి

ప్రత్యేక సమావేశం ఆదివాసీల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన అటవీ శాఖ అధికారి

ఆసిఫాబాద్, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర): ఆదివాసీల హక్కులను గౌరవిస్తూ, అటవీ సంపద పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా అటవీ అధికారిణి (డీఎఫ్ఓ) బాలమణి సూచించారు. శుక్రవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ముఖ్య నాయకులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ నిబంధనలు, ఆదివాసీల హక్కులు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, అటవీ సంరక్షణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ అధికారులు 1/70 చట్టం, పెసా చట్ట నిబంధనలను తప్పనిసరిగా గౌరవించాలని కోరారు. ఆదివాసీ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు అటవీ శాఖ నిబంధనల పేరుతో ఆటంకాలు కల్పించకూడదని విజ్ఞప్తి చేశారు. తరతరాలుగా ప్రకృతిని, అడవులను కాపాడుకుంటున్న ఆదివాసీలను నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేయవద్దని అన్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, దేవతల పండుగలు, పూజా కార్యక్రమాలకు అవసరమైన కట్టెల విషయంలో ఇబ్బందులు కల్పించకూడదని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ నియామకాలు, కాంట్రాక్టు పనుల్లో స్థానిక ఆదివాసీలకే ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తే అటవీ పరిరక్షణలో తుడుందెబ్బ తరఫున అటవీ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. తుడుందెబ్బ నాయకుల విజ్ఞప్తులపై డీఎఫ్ఓ బాలమణి సానుకూలంగా స్పందించారు. ఆదివాసీల సంస్కృతి, ఆచార వ్యవహారాలు, పండుగల ప్రాధాన్యత తమకు తెలుసని, దైవ కార్యక్రమాలకు అవసరమైన కట్టెల వినియోగానికి అభ్యంతరం లేదని తెలిపారు. వెదురు బొంగులను శాస్త్రీయ పద్ధతిలో కత్తిరించడం వల్ల వాటి పెరుగుదల, ఉత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని, అయితే నిర్దేశిత పరిమితులు, నిబంధనల మేరకే వినియోగించుకోవాలని సూచించారు. అటవీ సంపదను స్వార్థ ప్రయోజనాలకు, అక్రమ వ్యాపార కార్యకలాపాలకు తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో అటవీ సిబ్బంది వల్ల ఆదివాసీలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తన ఫోన్‌కు సమాచారం అందించాలని, వెంటనే విచారణ జరిపి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పర్యావరణం, అడవుల పరిరక్షణలో ఆదివాసీలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు కోట్నాక విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, ముఖ్య సలహాదారు కనక ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతి, ఉపాధ్యక్షులు కొట్నక రాంశావ్, వెడ్మ భగవంత్ రావు, జిల్లా కార్యదర్శి సిడాం నాగోరావు, లింగపూర్ మండల అధ్యక్షులు పెందోర్ ప్రకాష్, తిర్యాణి మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు రాయ్ సిడాం జంగు, నాయకులు అడ సోమేష్, మడవి పురుషోత్తం, కోట్నాక వినేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల యువతికి బ్రెయిన్ స్ట్రోక్

యశోదా వైద్యుల అధునాతన చికిత్సతో నిలిచిన ప్రాణం

కుడి చెయ్యి,కాలు చచ్చుబడటం,మాట కోల్పోవడంతో ఆస్పత్రికి.
బ్రెయిన్ లో 5 మి.మీ మిడ్ లైన్ షిఫ్ట్,తీవ్ర పొటాషియం లోపంతో సంక్లిష్ట పరిస్థితి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో,(విజన్ ఆంధ్ర)అకస్మాత్తుగా మాట కోల్పోవడం,కుడిచెయ్యి, కుడికాలు కదలకపోవడం వంటి తీవ్ర లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన 20 ఏళ్ల యువతికి హైదరాబాద్ మలక్ పేట్ లోని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అధునాతన చికిత్స అందించి ప్రాణాపాయం నుండి కాపాడారు. బ్రెయిన్ స్కానింగ్ లో ఎడమ యాంటీరియర్ సెరిబ్రల్ ఆర్టరీ (ఏసిఎ)పరిధిలో అక్యూట్ ఇస్కీమిక్ స్ట్రోక్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఎడమ పారాసాజిటల్ ఫ్రంటోపారియటల్ ప్రాంతంలో ఇన్ ఫార్క్ట్ ఏర్పడి,మాస్ ఎఫెక్ట్ కారణంగా మెదడు మధ్యరేఖ కుడివైపునకు 5 మిల్లీమీటర్లు మారినట్లు గుర్తించారు. ప్రారంభ పరీక్షల్లో యువతి కుడిచెయ్యి, కుడికాలు కండరాల శక్తి 0/5 గా నమోదైంది. అఫేసియా కూడా ఉన్నట్లు గుర్తించారు. దీంతో న్యూరో ఐసీయూలో నిరంతర పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందించారు. న్యూరోసర్జన్ పరీక్షల అనంతరం బ్రెయిన్ సర్జరీ అవసరం లేకుండా కన్జర్వేటివ్ మెడికల్ మేనేజ్ మెంట్ కొనసాగించారు. అదే సమయంలో రక్తంలోని పొటాషియం స్థాయి లీటరుకు 1.8 మిల్లీమోల్స్ కు పడిపోవడం,నియంత్రణకు కష్టమైన అధిక రక్తపోటు,సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి. దీంతో న్యూరాలజీ,క్రిటికల్ కేర్,నెఫ్రాలజీ,ఎండోక్రైనాలజీ సహా వివిధ విభాగాల నిపుణులు సమన్వయంతో చికిత్స అందించారు. హార్మోన్ల సంబంధిత సమస్య ఉండవచ్చనే అనుమానంతో ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. అయితే

కంజెనిటల్ అడ్రినల్ హైపర్ ప్లాసియా,17–ఆల్ఫా హైడ్రాక్సిలేస్ డెఫిషియెన్సీ నిర్ధారణ కాలేదు. చిన్న వయసులో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు ఇతర అంతర్లీన ఆరోగ్య సమస్యలను కూడా సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుందని,ఈ యువతికి తీవ్రమైన స్ట్రోక్ తో పాటు రక్తపోటు,ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఉండటంతో నిపుణుల సమన్వయంతో చికిత్స అందించినట్లు కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డా.సూరిశెట్టి భరత్ కుమార్ తెలిపారు. ఇటువంటి క్లిష్టతరమైన కేసుల్లో అనుమానిత హార్మోన్ల సమస్యపై మరిన్ని పరీక్షలు అవసరమని కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్ డా. జయాదిత్య ఘోష్ పేర్కొన్నారు. బ్రెయిన్ స్కానింగ్ ఫలితాలను పరిశీలించి కన్జర్వేటివ్ మెడికల్ మేనేజ్ మెంట్ సూచించినట్లు సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా.బి.గేయానంద్ సుధీర్ తెలిపారు. చికిత్స అనంతరం యువతి ఆరోగ్య పరిస్థితిలో సంతృప్తికరమైన మెరుగుదల కనిపించడంతో హీమోడైనమికల్ గా స్థిరమైన పరిస్థితిలో డిశ్చార్జి చేశారు. తదుపరి న్యూరాలజికల్ ఫాలోఅప్ అవసరమని వైద్యులు సూచించారు. వివిధ విభాగాల వైద్య నిపుణుల సమన్వయంతో సంక్లిష్టమైన కేసులకు సమగ్ర చికిత్స అందిస్తున్నట్లు యశోదా ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. అకస్మాత్తుగా శరీరంలో ఒకవైపు బలహీనత,మాట రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వయసుతో సంబంధం లేకుండా వెంటనే అత్యవసర వైద్య సేవలు పొందాలని సూచించారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట.. ట్రాక్టర్ దారిలో ట్రెంచ్ ఏర్పాటు

అనుమతులు లేని ట్రాక్టర్ల రాకపోకలకు చెక్

కాగజ్‌నగర్, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ మండల పరిధిలో అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మండలంలోని పెద్దవాగు సమీపంలో వంజీరి గ్రామ శివారులో ఉన్న మైసమ్మ ఆలయం వద్ద ట్రాక్టర్ల రాకపోకల కోసం ఉపయోగిస్తున్న దారిలో అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేయించారు. తహసీల్దార్ మధుకర్, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మహేష్, కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సందీప్ సంయుక్తంగా ఈ చర్యలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు, రాయల్టీ చెల్లింపులు లేకుండా ట్రాక్టర్లు అటువైపు నుంచి వెళ్లకుండా దారికి అడ్డంగా ట్రెంచ్ తవ్వించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఖనిజాలు, ఇతర వనరుల తరలింపునకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అక్రమ రవాణాను నియంత్రించడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటిస్తూ అనుమతులు పొందిన వాహనాల ద్వారానే రవాణా చేపట్టాలని అధికారులు సూచించారు

శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం

బ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్ ను,ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు త్వరలో జరగబోయే కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట, వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్లు ను, ఆహ్వానం పత్రికను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ముందుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. 9-11-2026 సోమవారం కళ్యాణ మహోత్సవం,10-11-2026 మంగళవారం రథోత్సవం మహోత్సవం,11-11-2026 బుధువారం స్వామివారి పల్లకి సేవ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ అంజనేయులు, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మాజీ ఆలయం కమిటీ డైరెక్టర్ అభిలాష్, నాయకులు అజయ్, గోవిందు, చంద్రశేఖర్ రెడ్డి, ఆలూర్ రామయ్య శెట్టి, కురమన్న, ప్రవీణ్, ధర్మ నాయడు , గోపి , వీరేష్, ఈవో పురేందర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

ఆన్లైన్ వేధింపులకు గురైతే భయపడొద్దు..
వెంటనే పోలీసులను ఆశ్రయించండి
గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30:(విజన్ ఆంధ్ర)కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదేశాల మేరకు,ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రోగ్రెస్ స్కూల్ మరియు బాయ్స్ హై స్కూల్ ల లో ఆసిఫాబాద్ షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి. అనుష, న్యాయమూర్తి హాజరై విద్యార్థులకు లీగల్ సర్వీసెస్, న్యాయ సహాయ సేవలు,వాటి ప్రాధాన్యత గురించి వివరించి, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మహిళలు మరియు బాలల భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు వంటి అంశాలను వివరించారు. సోషల్ మీడియాను అతిగా ఉపయోగించడం వల్ల విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరగడంతో పాటు చదువుపై ఏకాగ్రత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు పంచుకోవద్దని, ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధింపులకు గురిచేసినా, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణ సహాయం కోసం ఆసిఫాబాద్ షీ టీమ్ ఫోన్ నంబర్ 8712670564 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జ్ సునీత, సిబ్బంది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నాటుసారా తరలిస్తున్న మహిళపై ఎక్సైజ్ కేసు నమోదు

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 30 (విజన్ఆంధ్ర)ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జోన్, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు మహమ్మద్ గోరి, పవన్ మరియు ఇతర సిబ్బంది శుక్రవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం యెల్లంపేట గ్రామ పరిధిలో రూట్ వాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో యాక్టివా వాహనం (నంబర్: ౧+ 17 దీూ 5823)పై అక్రమంగా లిలి10 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న యెల్లంపేట గ్రామానికి చెందిన గుగులోత్ సుగుణ (భర్త: రాజు)లిలిను గుర్తించారు. ఆమెపై ఎక్సైజ్ అధికారులు ప్రొహిబిషన్ కేసు నమోదు చేశారు. అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తూ, ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని తెలిపారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట.. ట్రాక్టర్ దారిలో ట్రెంచ్ ఏర్పాటు అనుమతులు లేని ట్రాక్టర్ల రాకపోకలకు చెక్

కాగజ్‌నగర్, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ మండల పరిధిలో అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మండలంలోని పెద్దవాగు సమీపంలో వంజీరి గ్రామ శివారులో ఉన్న మైసమ్మ ఆలయం వద్ద ట్రాక్టర్ల రాకపోకల కోసం ఉపయోగిస్తున్న దారిలో అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేయించారు. తహసీల్దార్ మధుకర్, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మహేష్, కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సందీప్ సంయుక్తంగా ఈ చర్యలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు, రాయల్టీ చెల్లింపులు లేకుండా ట్రాక్టర్లు అటువైపు నుంచి వెళ్లకుండా దారికి అడ్డంగా ట్రెంచ్ తవ్వించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఖనిజాలు, ఇతర వనరుల తరలింపునకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అక్రమ రవాణాను నియంత్రించడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటిస్తూ అనుమతులు పొందిన వాహనాల ద్వారానే రవాణా చేపట్టాలని అధికారులు సూచించారు.

నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించేందుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) అక్టోబర్ 30,నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు, తెలకపల్లి మండల కాంప్లెక్స్ లో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు, శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి ఆయన సమీక్షించారు సభ్యులు గ్రామాల సమస్యలు వివరించగా సమన్వయం చేస్తూ సూచనలు సలహాలు చేశారు అదేవిధంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అందుబాటులో ఉండాలని సూచించారు, గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా విద్యుత్తు కోతలు నివారిస్తూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి వాడకాన్ని పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారికి సూచించారు, సమావేశంలో, మార్కెట్ చైర్మన్ రమణారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంద పర్వతాలు,ప్రత్యేక అధికారి ఉమాపతి,తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో తరుణ్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి , పిఏసిఎస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు యాదయ్య వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులలో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 30 విజన్ ఆంధ్ర : జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను టెండర్ ప్రక్రియ ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తిచేసి జూనియర్ కళాశాలకు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా గణిత పాఠ్యాంశాలను బోధించి, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, పడకలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య, ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవడానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించి గర్భిణులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, రెవెన్యూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై తహసిల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరాలు అడిగి నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

24వ విడత కిసాన్ సన్మాన్నిధి విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోడీ

రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 30 విజన్ ఆంధ్ర భారత ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం కిసాన్ సన్మానిధి 24వ విడత గుజరాత్ రాష్ట్రంలోని బిల్లి పట్టణం నుండి విడుదల చేశారని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ తెలిపారు. 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించిన కిసాన్ సమ్మాన్ నిధి పథకం నేడు అక్టోబర్ 30 2026 వరకు నిరంతరాయంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు రైతులకు అందజేశారని ఇప్పటివరకు మొత్తం 4.65 కోట్ల నిధులను కిసాన్ సమ్మాన్ నిధి కోసం కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని 24వ విడత వి 9.34 కోట్ల మంది రైతుల ఖాతాలో 18 680 కోట్ల నిధులను ఈరోజు విడుదల చేసిందని జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు నిరంతరాయంగా సమయానికి రైతుల పెట్టుబడి కి సహాయం అందజేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి జిల్లా రైతుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు..

ఆదిలాబాద్ రైతుల వినూత్న నిరసన

- ఎండిపోయిన పత్తితో రాహుల్ గాంధీకి సెల్ఫీలు

- కరువుకు కాంగ్రెసే కారణం, పంట నష్టానికి ప్రభుత్వమే బాధ్యత

- పత్తికి ఎకరాకు రూ. 25 వేలు, సోయాకు రూ. 20 వేలు పరిహారం ఇవ్వాలి

- సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో రైతులను తిప్పడం బాధాకరం: రైతుల ఆగ్రహం

తెలంగాణ స్టేట్ బ్యూరో విజన్ ఆంధ్ర,అక్టోబర్ 30: అన్నదాతల ఆవేదన ఒక వినూత్న రూపంలో వెలుగులోకి వచ్చింది. ఆదిలాబాద్ జిల్లా ముఖ్రా (కె) గ్రామానికి చెందిన రైతులు ఎండిపోయిన పత్తి మొక్కల వద్ద సెల్ఫీలు తీసుకుని, వాటిని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి పంపి తమ బాధను చెప్పుకోవాలని ప్రయత్నించారు. కరువు పరిస్థితికి కాంగ్రెస్ పార్టీయే పూర్తి బాధ్యత వహించాలని రైతులు ఆరోపించారు. నష్టపోయిన పత్తి పంటకు ఎకరాకు రూ. 25,000, సోయాబీన్ పంటకు ఎకరాకు రూ. 20,000 చొప్పున తక్షణ పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

పొలాల్లోనే నిరసన

శుక్రవారం ముఖ్రా (కె) గ్రామంలో రైతులు తమ పొలాల్లోకి చేరుకున్నారు. అక్కడ ఎండిపోయి, వాడిపోయిన పత్తి మొక్కలను చేతుల్లో పట్టుకుని, వాటి మధ్య నిలబడి సెల్ఫీలు తీసుకున్నారు. ఆ ఫోటోలను రాహుల్ గాంధీకి పంపి, తమ పరిస్థితిని చూసి అయినా స్పందించాలని కోరారు. రైతులు మాట్లాడుతూ, ఇది కేవలం ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ పార్టీ తప్పుడు విధానాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పంటలు దెబ్బతిని తాము తీవ్రంగా నష్టపోయామని, చేసిన పెట్టుబడి కూడా చేతికి అందకుండా పోయిందని వారు వాపోయారు.

నీళ్లు వదిలేసి రైతులను మోసం చేశారు

వరద నీటిని నిల్వ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు ఆరోపించారు. వచ్చిన వరద నీటిని కూడా నిల్వ చేయకుండా, ఆ నీటిని మొత్తం ఆంధ్రప్రదేశ్ కు వదిలేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని వారు అన్నారు. నీళ్లు ఉంటే తమ పొలాల్లో పత్తి, సోయా పంటలు బాగా పండేవని, నీళ్లనే వదిలేయడంతోనే తమ పొలాలు ఎండిపోయి, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రకృతి తప్పు కాదు, ప్రభుత్వ తప్పేనని వారు స్పష్టం చేశారు.

పరిహారం డిమాండ్

నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేశారు. పత్తి పంటకు ఎకరాకు రూ. 25,000, సోయా పంటకు ఎకరాకు రూ. 20,000 చొప్పున చెల్లించాలని వారు కోరారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు కోరడం ఎంతో బాధాకరమని వారు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే పంట పోయి కుంగిపోయి ఉన్న రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిప్పడం సరికాదని వారు అన్నారు. రైతులను నమ్మి, వారి పొలాలకు వచ్చి నేరుగా నష్టాన్ని అంచనా వేసి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరువుతో ప్రభావితమైన అన్ని మండలాల్లో ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతూనే ఉంటామని రైతులు హెచ్చరించారు.

సింగరేణి కార్మికులకు మరో బోనస్..

తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు మరో శుభవార్త అందించింది. ఇటీవల దసరా పండుగ సందర్భంగా భారీ బోనస్ అందుకున్న కార్మికులకు, ఇప్పుడు దీపావళి కానుకగా మరో భారీ బోనస్‌ను ప్రకటించింది. దీని కింద ఒక్కో కార్మికుడికి గరిష్ఠంగా రూ. 1,10,250 చొప్పున మొత్తం రూ. 419 కోట్లను చెల్లించనుంది. ఈ నిర్ణయంతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న సుమారు 38,000 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారు. నెల రోజుల వ్యవధిలోనే సింగరేణి కార్మికులు రెండు భారీ బోనస్‌లు అందుకోనుండటం విశేషం. ఇటీవల దసరా బోనస్‌గా ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.54 లక్షల వరకు చెల్లించారు. ఇప్పుడు ప్రకటించిన దీపావళి బోనస్‌తో కలిపి, కేవలం రెండు పండుగలకు ఒక్కో కార్మికుడు సగటున/గరిష్ఠంగా రూ. 2.65 లక్షల వరకు ప్రయోజనం పొందనున్నారు. ఈ రెండు బోనస్‌ల కోసం సింగరేణి సంస్థ మొత్తంగా రూ. 1,020 కోట్లకు పైగా వెచ్చిస్తోంది. ఇది కార్మికుల పట్ల యాజమాన్యం నిబద్ధతను తెలియజేస్తోంది. ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బోనస్ మొత్తాన్ని నవంబర్ 5వ తేదీన నేరుగా అర్హులైన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి సంబంధిత విభాగాలను ఆదేశించారు. ఈ బోనస్ నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (చీజాబా) పరిధిలోని కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని, అధికారులకు ఇది వర్తించదని యాజమాన్యం స్పష్టం చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల్లో కనీసం 190 రోజులు, ఓపెన్‌కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ విభాగాల్లో 240 రోజులు పనిచేసిన వారికి పూర్తి బోనస్ లభిస్తుంది. కనీసం 30 రోజులు పనిచేసిన వారికి, వారు పనిచేసిన దినాల నిష్పత్తి ప్రకారం బోనస్ చెల్లిస్తారు. ఒకదాని తర్వాత ఒకటిగా రెండు భారీ బోనస్‌లు ప్రకటించడంతో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వారిలో పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.

మంచిర్యాలలో డీఆర్‌యూ గోల్డ్ 25వ శాఖ ప్రారంభం.

అందుబాటులో కి బంగారం, వెండి కొనుగోలు, తాకట్టు బంగారం విడిపించే సేవలు.

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 30 విజన్ ఆంధ్ర హైదరాబాద్‌కు చెందిన బంగారం, వెండి కొనుగోలు, పునర్వినియోగం, తాకట్టు బంగారం విడిపించే సేవల సంస్థ డీఆర్‌యూ గోల్డ్ తన 25వ శాఖను మంచిర్యాలలో ప్రారంభించింది. శుక్రవారం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మేయర్ దర్శి మధుకర్, కార్పొరేటర్ మాడవెట్టి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేయర్ చేతుల మీదుగా నూతన శాఖ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వినియోగదారులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.వెంకటేశ్వర్ థియేటర్ చౌరస్తా సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా, చింతపండువాడలో ఈ శాఖను ఏర్పాటు చేశారు. వినియోగంలో లేని పాత బంగారం, వెండిని విక్రయించి నగదు పొందే సదుపాయాన్ని సంస్థ కల్పిస్తోంది. వినియోగదారుల సమక్షంలోనే బంగారాన్ని పరీక్షించి, కరిగించి, తూకం వేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్వచ్ఛతను నిర్ధారించిన అనంతరం మార్కెట్ ధరకు అనుగుణంగా విలువ చెల్లిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. నగదును నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేసే సదుపాయం ఉందన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, వడ్డీ వ్యాపారుల వద్ద తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించుకునేందుకు కూడా సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. శాఖ ప్రారంభోత్సవం సందర్భంగా తొలి మూడు రోజుల పాటు సాధారణంగా వసూలు చేసే మూడు శాతం సేవా రుసుమును 1.5 శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సంస్థ ఏవీపీ (ఆపరేషన్స్) శివకుమారి మాట్లాడుతూ తెలంగాణలో బంగారం మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, వినియోగదారుల విశ్వాసమే సంస్థ విస్తరణకు ప్రధాన బలమని అన్నారు. మంచిర్యాలలో 25వ శాఖను ప్రారంభించడం సంస్థ ప్రయాణంలో కీలక మైలురాయిగా అభివర్ణించారు. పారదర్శకత, న్యాయమైన ధరలు, నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 30 వేల మందికి పైగా వినియోగదారులకు సేవలందించిన సంస్థ, 2027 మార్చి నాటికి మరో 15 శాఖలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 30 విజన్ ఆంధ్ర : ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని, కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలకు సంబంధించి జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నం.76, 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి క్రింద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన వివిధ ధ్రువపత్రాల దరఖాస్తుల పరిష్కార స్థితిగతులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన కాలపరిమితి లోగా పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి, ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ఫైళ్లతో పాటు మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ విధులలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైస్పీడ్ రైళ్ల మార్గాల పనులు వేగవంతం చేయండి

సూచిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందని సీఎం తెలిపారు. ఈ మూడు కారిడార్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి భూ సేకరణ ప్రక్రియను ప్రారంభించలేదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అలైన్‌మెంట్ ఆమోదించిన తర్వాత భూ సేకరణను ప్రారంభిస్తామని సీఎం స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరగా అలైన్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ రైలు భవన్‌లో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధికి అవసరమైన కీలక రైలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. వికారాబాద్ కృష్ణా కొత్త రైలు మార్గాన్ని (130 కి.మీ.) వెంటనే మంజూరు చేయాలని సీఎం కోరారు. వికారాబాద్ జిల్లా టేకల్‌కోడ్ పరిసరాల్లో భారీ సున్నపురాయి నిక్షేపాలు బయటపడ్డాయని, దీంతో ఈ ప్రాంతాన్ని సిమెంట్, టెక్స్‌టైల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 360 కి.మీ మేర నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు (RRR) పక్కనే రీజినల్ రింగ్ రైలును అలైన్‌మెంట్ చేయాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం కోరారు. రీజినల్ రింగు రైలుతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. డోర్నకల్- గద్వాల్, కల్వకుర్తి మాచర్ల, కాచిగూడ కాచిగూడ జగ్గయ్యపేట (250 కి.మీ.), పటాన్‌చెరు ఆదిలాబాద్ (320 కి.మీ.), బోధన్ లాతూర్ (175 కి.మీ.), అక్కన్నపేట బైపాస్ లైన్ (8 కి.మీ.) మార్గాలను వెంటనే మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టదలచిన మెగా కోచింగ్, ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోను మహబూబాబాద్ సమీప అనంతారం గ్రామంలో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కోరారు. ఈ డిపో ఏర్పాటుకు అవసరమైన 409 ఎకరాల 1 గుంట భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు ఇప్పటికే అంగీకరించిన విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

మియాపూర్ 550 ఎకరాలపై సుప్రీం తీర్పు చారిత్రాత్మక విజయం

పోరంబోకు భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు, పెట్టుబడిదారులు కబ్జా చేయాలని చూశారని సీఎం ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్ చుట్టూ, రాష్ట్రవ్యాప్తంగా విలువైన భూములను కొల్లగొట్టే ప్రయత్నాలు జరిగాయన్నారు. ధరణి ముసుగులో రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం, అధికారులపై ఒత్తిడి తెచ్చి భూకబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించేలా చేయడం ద్వారా ప్రభుత్వ భూములను దోచుకోవడానికి ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. గత మూడేళ్లుగా నిరంతరం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతూ, న్యాయస్థానంలో ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించి ఈ రూ. 50 వేల కోట్ల ఆస్తిని కాపాడగలిగామని సీఎం వివరించారు.

కాపాడిన భూమి ప్రజలకే

మియాపూర్ భూములను రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్టు సీఎం చెప్పారు. కబ్జాదారుల నుంచి కాపాడుకున్న భూములను ప్రజాప్రయోజనాల కోసమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయస్థానాల్లో సమర్థవంతంగా పోరాడి ఇప్పటివరకు దాదాపు రూ. 1 లక్షా 50 వేల కోట్ల విలువైన భూములను కాపాడామని, మియాపూర్ తో కలిపి రాష్ట్రంలో మొత్తం 7 ప్రధాన ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూములను సాధించామని తెలిపారు. కాపాడిన భూములను అలాగే వదిలేస్తే మళ్లీ అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని, అందుకే ఆ భూముల్లో అటవీ శాఖకు చెందిన వాటిని అటవీ శాఖకు, రెవెన్యూ భూములను రెవెన్యూకు అప్పగిస్తామన్నారు. వనరుల సమీకరణ కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ భూముల విక్రయం, వచ్చే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై అధ్యయనం చేస్తుందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి, నిరుపేదల విద్యకు, ఇందిరమ్మ ఇండ్లకు, నీటిపారుదల ప్రాజెక్టులకు ఆ నిధులను వినియోగిస్తామని స్పష్టం చేశారు.

గత మూడేళ్లలో కాపాడిన 7 ప్రధాన భూములు

ఐఎంజీ భూముల కబ్జా ప్రయత్నాన్ని న్యాయపోరాటంతో అడ్డుకున్నామని, కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలు, మామిడిపల్లిలో 450 ఎకరాల భూములను హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో బలమైన వాదనలతో సాధించామని సీఎం చెప్పారు. హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్ కలాన్ లో సర్వే నెం. 201లో 140 ఎకరాల భూమిని రాష్ట్రానికి, అటవీ శాఖకు అనుకూలంగా తీర్పు తెచ్చి కాపాడామన్నారు. శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ లో సర్వే నెం. 59లోని 36 ఎకరాల, దాదాపు రూ. 3,600 కోట్ల విలువైన భూమిని కబ్జా నుంచి కాపాడి, సెప్టెంబర్ 3, 2025న హైకోర్టు తీర్పుతో స్వాధీనం చేసుకున్నామన్నారు. గండిపేట మండలం మంచిరేవులలో సర్వే నంబర్ 393లో 143 ఎకరాల భూమిని కాపాడి, అందులో 50 ఎకరాలను యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కోసం కేటాయించామని వివరించారు. ఇది మూసీ రివర్ ఫ్రంట్ ను ఆనుకుని, గ్రేహౌండ్స్ ప్రాంతంలో ఉన్న అత్యంత కీలకమైన భూమని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రూ. 400 కోట్ల విలువైన 106 ఎకరాల అటవీ భూమిని ఒక రాజకీయ నాయకుడికి నజరానాగా అప్పగిస్తే సుప్రీంకోర్టులో పోరాడి కాపాడామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 600 ఎకరాల అటవీ భూమిని ప్రైవేటు వ్యక్తుల కబ్జా నుంచి న్యాయస్థానాల ద్వారా రక్షించామని సీఎం వెల్లడించారు.

ముస్తాల గ్రామంలో గల 11 97 స్థలంలో ప్రభుత్వ భూమి ఎంత?

ప్రైవేట్ భూమి ఎంత? ప్రభుత్వ భూమి కబ్జాకు గురైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరిక

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర)30 అక్టోబర్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలచేర్యాల మండలం ముస్యాల గ్రామంలోని 1197 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ స్థలంను జిల్లా కలెక్టర్ కే.హైమావతి క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈ గ్రామంలో 1197 సర్వే నంబర్లు గతంలో ప్రభుత్వ స్థలం తెలిసినప్పటికీ ఈ సర్వే నెంబర్ గల భూమిలో ఇతర స్థలాలు ఉన్నాయా? ప్రస్తుతానికి ప్రభుత్వ స్థలం ఎంత ఉంది .అనే విషయాలను సంబంధిత రెవెన్యూ అధికారులు పాత రికార్డులను అన్ని పరిశీలించి. తేల్చాలని భూ సర్వే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేశాక సర్వే హద్దులు గుర్తించి బిసి వెంటనే ఫినిషింగ్ వేయాలని చేర్యాల మండలతహసిల్దార్ ను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కఠిన శిక్షలు విధిస్తామనిహెచ్చరించార రిజిస్ట్రేషన్ లో అక్రమ భూములు అని తేలిన వారిపై వేటు తప్పదని హెచ్చరించారు కలెక్టర్ హైమావతి వెంబడి తహసిల్దార్, సర్వే అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా,అక్టోబర్ 30,(విజన్ ఆంధ్ర); విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలం అర్లి - గొడిసెర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విబిజి రామ్ జీ కింద గ్రామంలో ప్రతి ఒక్కరు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు జాబ్ కార్డులు కలిగి ఉన్న వారిని కూలి పనులకు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. విబిజి రామ్ జీ కార్యక్రమం కింద విస్తృతంగా నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. నీటి సంరక్షణ చర్యల వల్ల భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలో స్వాధ్యాయి వృక్ష మందిరానికి స్థలం కేటాయింపు అంశంపై స్థానికులతో మాట్లాడారు. వృక్ష మందిరం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లీజు, ఇతర మార్గాల ద్వారా వృక్షాలు నాటేందుకు స్థలాన్ని కేటాయించే అంశంపై అధికారులకు సూచనలు చేశారు. సంబంధిత స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సదరు ప్రాంతంలో గ్రావెల్, స్టోన్ మెటీరియల్ ఉన్నదేమో తెలుసుకునేందుకు మైనింగ్ అధికారుల ద్వారా వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యారావు, సర్పంచ్ జంగం ప్రసన్న, గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం మాఫియా భయంకర దోపిడీ

బియ్యాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అదే బియ్యం ఇప్పుడు కిలో రూ.95కి అమ్ముతున్నారు. 25 కిలోల బ్యాగ్ ధర ఏకంగా రూ.2,700 దాటిపోయింది. ఇది సాధారణ ధర పెరుగుదల కాదు. ఇది ప్రణాళికాబద్ధంగా జరిగిన దోపిడీ. మిల్లర్లు, టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఒక పెద్ద గూడుపుఠానీగా ఇది కనిపిస్తోంది. ఈ దోపిడీ వల్ల అత్యంత నష్టపోతున్నది పేద, మధ్యతరగతి కుటుంబాలే. రోజుకు రూ.500 నుండి రూ.700 సంపాదించుకునే కూలీ కుటుంబాలకు ఈ ధరలు అందనంత ఎత్తులో ఉన్నాయి. ఒక నెలకు 25 కిలోల బియ్యం అవసరమైన కుటుంబం, దాని కోసమే రూ.2,700 ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో వారి నెలాఖరు బడ్జెట్ పూర్తిగా కుప్పకూలిపోతోంది. పిల్లల చదువుల ఖర్చు, మందుల ఖర్చు, ఇంటి అద్దె, కరెంటు బిల్లు అన్నీ పక్కన పెట్టేసి, ముందు కనీసం పొట్ట నింపుకోవడం కోసమే పరుగులు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. చిన్న చిన్న వ్యాపారులు, హోటళ్లు నడిపేవారు కూడా ఈ ధరల భారంతో తీవ్రంగా నష్టపోతున్నారు. భోజనం ధర పెంచితే వినియోగదారులు తగ్గుతారనే భయంతో, ధర పెంచలేక, పెంచకుండా ఉండలేక నలిగిపోతున్నారు. బియ్యం మాఫియా అనుసరిస్తున్న పద్ధతి చాలా స్పష్టంగా కనిపిస్తోంది. మొదట ఎల్ నినో వస్తుందని, వర్షాలు తగ్గుతాయని, వరి పంట దెబ్బతింటుందని విస్తృతంగా భయపెడతారు. ఆ భయంతోనే రైతుల నుండి, మిల్లర్ల నుండి చౌక ధరకు బియ్యాన్ని కొని, తమ గోడౌన్లలో నిల్వ చేస్తారు. ఆ తరువాత మార్కెట్లో సరఫరాను ఉద్దేశపూర్వకంగా తగ్గించి, బియ్యం దొరకడం లేదన్న భావనను కల్పిస్తారు. కొరత ఏర్పడినట్టు చూపించి, ధరలను దశలవారీగా పెంచుతూ పోతారు. చివరికి ప్రజలు ఎంత ధర చెప్పినా కొనక తప్పని పరిస్థితిని సృష్టిస్తారు. ఇది కేవలం వ్యాపారం మాత్రమే కాదు. ఇది ప్రజల ఆకలితో, వారి బతుకుతో ఆడుకునే అత్యంత దారుణమైన, క్షమించరాని కుట్ర. నిజానికి మార్కెట్లో బియ్యానికి ఎలాంటి కొరత లేదని పలువురు అధికారులు, మిల్లర్ల సంఘాలు సైతం అంగీకరిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న నిల్వలు ప్రజల అవసరాలకు పుష్కలంగా సరిపోతాయని చెబుతున్నారు. అయినప్పటికీ కొంతమంది దోపిడీ వ్యాపారులు మాత్రం తమ స్వలాభం కోసం అధికారుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని, తమ గోడౌన్లలో వేలాది బస్తాలను దాచి ఉంచి, కృత్రిమంగా ధరలను పెంచుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలు చేయాల్సిన అధికారులు కఠినంగా వ్యవహరించకపోవడం, కొన్ని చోట్ల పట్టించుకోకపోవడం వల్లే మాఫియా ఇంతగా రెచ్చిపోతోందని సామాన్య ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కష్ట పరిస్థితుల్లో సామాన్య ప్రజలు ప్రభుత్వం ముందు ఒకటే డిమాండ్ చేస్తున్నారు. బియ్యం మాఫియా అక్రమ నిల్వలపై వెంటనే దాడులు నిర్వహించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గోడౌన్లను తనిఖీ చేసి, అక్రమ నిల్వలను సీజ్ చేయాలి. సీజ్ చేసిన బియ్యాన్ని ప్రభుత్వం ద్వారా సరసమైన ధరకు పేద ప్రజలకు పంపిణీ చేయాలి. అంతేకాకుండా దోషులైన వ్యాపారులపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, కఠినమైన శిక్షలు విధించాలి. ఇలాంటి కఠిన చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ఈ మాఫియా మరింత బలపడి, పేదవాడి జీవితం మరింత దుర్భరం అవుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా తన బాధ్యతను గుర్తించి, మేల్కొని చర్యలు తీసుకుంటుందా? లేక మాఫియా చేతుల్లో సామాన్యుడు నలిగిపోవాల్సిందేనా? అన్నది ఇప్పుడు రాష్ట్రంలో ప్రతి పౌరుడు అడుగుతున్న ప్రశ్న.

చిలక మఠంలోని దేవాదాయ భూమిని కాపాడాలి

- జేపీసీ నాయకులు పటోళ్ల సురేందర్ రెడ్డి

అల్వాల్, అక్టోబర్ 30, విజన్ ఆంధ్ర: అల్వాల్ పురాతన రామాలయం చిలక మఠంలోని ప్రభుత్వ దేవాదాయ భూమిని కాపాడాలని స్థానిక జేపీసీ నాయకులు పటోళ్ల సురేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరిని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి ని కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పటోళ్ల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... కొందరు ప్రైవేట్ వ్యక్తులుచిలక మఠంలోని ప్రభుత్వ దేవాదాయ భూమిని ఆక్రమించి, ఇందులో నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. కాబట్టి ఆ భూమిని కాపాడి సదరు కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

భూముల రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా పానగల్ మండలంలోని జమ్మాపూర్, బండపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనుల పురోగతిని నిశితంగా పరిశీలించిన ఆయన, సర్వేయర్లకు పలు కీలక సూచనలు చేశారు. రీసర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. భూముల హద్దులను కచ్చితంగా గుర్తించి, సర్వే వివరాల్లో ఎటువంటి తప్పులు దొర్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రైతుల సమక్షంలోనే సర్వే పూర్తి చేయాలి

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ, వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో రీసర్వే పనులను విజయవంతంగా పూర్తి చేయాలని సర్వేయర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు రక్షణ కవచం 'పోక్సో' చట్టం

- సీనియర్ సివిల్ జడ్జి కె.కవిత

వనపర్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : బాలికలకు పోక్సో చట్టం బ్రహ్మాస్త్రం వంటిదని సీనియర్ సివిల్ జడ్జి కె.కవిత పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లభ్‌నగర్ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 'నల్సా - సురక్షిత్ బచ్పన్ అభియాన్-2026' (పోక్సో-2012)లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాలికలకు పోక్సో చట్టంపై పలు కీలక సూచనలు చేస్తూ, వారి పరిరక్షణ, హక్కులపై క్లుప్తంగా వివరించారు.

సైబర్ నేరాలు, ఆన్‌లైన్ వేధింపులపై అప్రమత్తత

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలకు ఎదురయ్యే ఆన్‌లైన్ అసభ్యకర వేధింపులు, సోషల్ మీడియా యాప్‌ల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్యవివాహాల నిరోధక చట్టం, అలాగే సైబర్ నేరాల పట్ల విద్యార్థినులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సహాయం కోసం సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నెంబర్లు

ఎవరైనా ఆకతాయిలు బాలికలను వేధింపులకు గురి చేస్తే భయపడకుండా ధైర్యంగా అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర సహాయం కోసం ఈ నెంబర్లను 1098,15100 సంప్రదించాలని సూచించారు: ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ డి.కృష్ణయ్య, రఘు, షీ టీమ్ ఎస్ఐ అమ్జాద్, వనపర్తి టౌన్ 2వ ఎస్ఐ రాము, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, మైనారిటీ పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో వేగవంతంగా రోడ్డు విస్తరణ పనులు..

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి, సమీక్ష ఫలితం

- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) ఎంతో కాలంగా నత్తనడకన నడుస్తున్న వనపర్తి జిల్లా కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులు ఒక్కసారిగా వేగవంతమయ్యాయి. స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశం మరియు అందులో తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ పనులు వేగం పుంజుకున్నాయి. ప్రజలకు, వాహనదారులకు రాకపోకల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా రహదారి విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. పనులన్నీ నిర్దేశిత సమయపాలనలోగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో అడుగులు వేస్తున్నారు.

టీజీఎస్‌ఆర్టీసీ రీజియన్లో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై శిక్షణ కార్యక్రమం

నిజామాబాద్ అక్టోబర్ 30:(విజన్ ఆంధ్ర) టీ.జీ.ఎస్. ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ కాన్ఫరెన్స్ హాల్ లో డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ పి. జ్యోతి అధ్యక్షత వహించి, డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివారణ చర్యలు, ప్రయాణికుల పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తన, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ ఏ.సీ.పీ . మస్తాన్ అలీ , మరియు ట్రాఫిక్ జ× సురేష్ కుమార్ హాజరై డ్రైవర్లకు విలువైన సూచనలు చేశారు. అలాగే నిజామాబాద్-2 డిపో మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ డ్రైవర్లు విధి నిర్వహణ సమయంలో తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ప్రయాణికుడి ప్రాణం ఎంతో విలువైనదని, సురక్షిత ప్రయాణం కల్పించడం ప్రతి ఆర్టీసీ ఉద్యోగి బాధ్యత అని తెలిపారు.

జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా కదంతొక్కాలి

టీయూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ పిలుపు

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే, ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటాలే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు మాధవరావు అధ్యక్షతన టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుగౌడ్ జర్నలిస్టుల సమస్యలపై దిశానిర్దేశం చేశారు.

ఎన్నికల హామీని నెరవేర్చాలి..

రాష్ట్రంలోనే అత్యంత పెద్ద జర్నలిస్టు సంఘంగా ఉన్న టీయూడబ్ల్యూజే.. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తోందని మధుగౌడ్ తెలిపారు. మండల, జిల్లా కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం లేకపోవడం ఆవేదనకరమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాల సమస్యపై సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ స్థలాల సాధన కోసం జర్నలిస్టులంతా రాజకీయాలకు అతీతంగా ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఇందులో భాగంగానే వచ్చే నెల 4వ తేదీన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి, భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల సాధనే లక్ష్యం..

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇప్పించేందుకు యూనియన్ నిరంతరం పోరాడుతుందని మధుగౌడ్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అత్యధికంగా వనపర్తి జిల్లాలో 409 మందికి అక్రిడేషన్ కార్డులు ఇప్పించడం జిల్లా కమిటీ కృషికి నిదర్శనమన్నారు. త్వరలోనే మిగిలిన అర్హులకు కూడా కార్డులు, హెల్త్ కార్డులు అందేలా అధికారులతో మాట్లాడుతామని హామీనిచ్చారు.

ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి..

మండల కేంద్రాల్లో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్‌లు ఉండాలని మధుగౌడ్ అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా రేవల్లి మండల కేంద్రంలోని సింగిల్ విండో కాంప్లెక్స్ షట్టర్‌లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు యూనియన్ తరఫున కృషి చేస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టులు వార్తా సేకరణలో పక్షపాతానికి తావులేకుండా, ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడమే ప్రధాన బాధ్యతగా పనిచేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ.. జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ఐక్యంగా ఉంటే ఎలాంటి సమస్యలనైనా సాధించుకోవచ్చని, యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ప్రశాంత్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రాజు, కోశాధికారి మన్యం, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు అంజి, సీనియర్ జర్నలిస్టులు నాగేంద్రాచారి, శ్రీనివాస్‌రావు, వనపర్తి పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ కార్యవర్గ సభ్యులు చిన్న రాజు, వివిధ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, బాలరాజు, హరీష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా మహాపాదయాత్రను విజయవంతం చేయాలి - బిజెపి నేతలు పిలుపు

శేరిలింగంపల్లి.అక్టోబర్ 30: (విజన్ ఆంధ్ర) : ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం... అరాచక వాదాన్ని అంతం చేద్దామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా తెలంగాణ బిజెపి ఆధ్వర్యంలో చేపడుతున్న మహా పాదయాత్రకు భారీగా తరలి రావాలని తారా నగర్ మార్కెట్ పర్యటించి ప్రజలను కోరిన .... బీజేపీ రాష్ట్ర సహ ఇంచార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్‌లి

నవంబర్ 2న జరిగే అమిత్ షా 'మహా పాదయాత్ర'ను విజయవంతం చేయాలి: బీజేపీ నేతల పిలుపు

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మసీదు బండ బీజేపీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాచరణ మరియు నవంబర్ 2న నిర్వహించనున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా 'మహా పాదయాత్ర' సన్నాహకాలపై ముఖ్య నాయకులతో ప్రత్యేక సమీక్షా సమావేశానికి హాజరై , అనంతరం చందానగర్ డివిజన్ పరిధిలోని తారా నగర్ మార్కెట్ ప్రాంతంలో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించిన... బీజేపీ రాష్ట్ర వ్యవహారాల సహ ఇన్చార్జ్ అభయ్ పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఆలే భాస్కర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభయ్ పాటిల్ మాట్లాడుతూ నవంబర్ 2న అమిత్ షా చేపట్టనున్న మహా పాదయాత్ర చారిత్రాత్మకం కానుందని పేర్కొన్నారు. ఈ పాదయాత్రపై కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా అసత్యాలు, దుష్ప్రచారం చేస్తోందని, ఆ తప్పుడు ప్రచారాలను ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గట్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ మహా పాదయాత్రకు లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలను, బీజేపీ సిద్ధాంతాలను ప్రతి పట్టభద్రుడి వద్దకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి నవంబర్ 2న జరిగే పాదయాత్రకు భారీ ఎత్తున జనసమీకరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కృషి తెలిపారు. డివిజన్, బూత్ స్థాయిల నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా కదిలిరావాలని కోరారు, రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి, అలాగే అమిత్ షా పాదయాత్రను చారిత్రక విజయంగా తీర్చిదిద్దడానికి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు,అజిత్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పద్మ, బీజేవైం జాతీయ కార్యవర్గ సభ్యురాలు సింధు రెడ్డి, ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ బాల్దా అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రంను సందర్శించిన కలెక్టర్

- **సమీకృత సేంద్రియ సాగు విధానం భేష్**
- **ఆదర్శ రైతు నవీన్ కుమార్ కృషిని అభినందించిన జిల్లా పాలనాధికారి**
- **ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు హితవు**
- **నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపు**

నిజామాబాద్, అక్టోబర్ 30 :(విజన్ ఆంధ్ర) ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, సేంద్రియ వ్యవసాయం, సమీకృత పంటల సాగు విధానాలను అవలంభించడం ద్వారా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు రైతులు ఆర్థికంగా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని హితవు పలికారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆర్మీ మాజీ ఉద్యోగి సీహెచ్.నవీన్ కుమార్ 'జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్' పేరిట నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో అమలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, సమీకృత పంటల సాగు విధానాలను స్వయంగా పరిశీలించి, ఆదర్శ రైతు నవీన్ కుమార్ చేస్తున్న వినూత్న ప్రయోగాలను, కృషిని అభినందించారు. క్షేత్రంలో ఆకు కూరలు, వివిధ రకాల కూరగాయలు, పూల తోటలు, పండ్ల మొక్కలు, గానుగ, ఆయిల్‌పామ్, అరటి, కొబ్బరి సాగుతో పాటు చేపల పెంపకం, నాటుకోళ్ల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలతో వివిధ ఉత్పత్తులను స్వయంగా తయారు చేసి, ఆన్‌లైన్ వేదికల ద్వారా విక్రయాలు చేపడుతున్న విధానాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం చేపడుతూ, వాటి పేడ, మూత్రంతో జీవామృతం తయారు చేసి పంటలకు వినియోగిస్తున్న విధానం, భూగర్భ జలాల పెంపు కోసం వర్షపు నీటి సంరక్షణకు వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం వంటి వాటిని గమనించిన కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్మీలో దేశానికి సేవలందించిన అనంతరం వ్యవసాయ రంగంలోకి అడుగుపెట్టి, ఆధునిక సాంకేతికతను సేంద్రియ వ్యవసాయంతో సమన్వయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నవీన్ కుమార్‌ను ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై శెనగ, మినుములు వంటి పప్పు దినుసు పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రాయితీపై అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఆదర్శ రైతు నవీన్ కుమార్ తన వ్యవసాయ అనుభవాలను, సేంద్రియ సమీకృత వ్యవసాయంలో అనుసరిస్తున్న విధానాలను కలెక్టర్‌కు వివరించారు. నవీన్ కుమార్ మాతృమూర్తి పుష్ప సైతం సేంద్రీయ సాగులో భాగస్వామ్యం అవుతూ ఎంతో అవగాహన కలిగి ఉండడం పట్ల కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ తరహా వ్యవసాయ పద్ధతులపై ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించేందుకు వారిని ఇక్కడికి క్షేత్ర సందర్శనకు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. నవీన్ కుమార్, అతని కుటుంబ సభ్యులు వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ, ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయంపై తోటి అన్నదాతల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. తక్కువ నీటి వినియోగం, సేంద్రియ సాగు, సమీకృత వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణపై రైతులకు ఆదర్శంగా నిలిచేలా జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రం ఉందని, జిల్లాలో ఇప్పటివరకు తాను జరిపిన క్షేత్ర సందర్శనలో ఇది తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ దత్తాద్రి, రైతులు పాల్గొన్నారు .

వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత విస్తృతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 30 విజన్ ఆంధ్ర : వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత విస్తృతం చేయడంతో పాటు రైతులకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సులభంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రిస్టాక్ డిజిటల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అగ్రిస్టాక్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం అగ్రీ స్టాక్ డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని, ఇందులో రైతు గుర్తింపు సంఖ్య, భౌగోళిక సమాచారంతో కూడిన గ్రామ మ్యాపుల నమోదు, పంట సాగు నమోదు రిజిస్ట్రీలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో రైతు ఐడిల నమోదులో 70.4 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, జిల్లాలోని గ్రామాల మ్యాపులను జియో రిఫరెన్స్ చేయడం జరిగిందని తెలిపారు. వానాకాలం 2026 సీజన్‌కు సంబంధించి జిల్లాలో వ్యవసాయ ప్లాట్లు డిజిటల్ క్రాప్ సర్వేకు గుర్తించగా, స్వచ్ఛంద కార్యకర్తల ద్వారా పంటల వివరాలను 88.63 శాతం నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు మార్కెటింగ్, పౌరసరఫరాలు, ఎరువుల నిర్వహణ, విత్తన పంపిణీ, పంటల బీమా, బ్యాంకింగ్, వ్యవసాయ రుణాలు, పిఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ తదితర రంగాలలో అగ్రిస్టాక్ అప్లికేషన్‌ను వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుల వివరాల ఆధారంగా ఎరువుల బుకింగ్, విక్రయాలు, విత్తనాల పంపిణీ, ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లు, పంటల బీమా, వ్యవసాయ రుణాలు వంటి సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని వివరించారు. అగ్రిస్టాక్ ద్వారా వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి రైతులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన రంగంలో మెరిసిన ముగ్గురు యువ అధ్యాపకులు

ములుగు అక్టోబర్ 30, విజన్ ఆంధ్ర ప్రతినిధి : దుబ్బాక (జి) కళాశాలలో, చెన్నూర్ లోని ఉభయ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న ఆర్.జె.బి. సంగీత, గొడుగు శిరీష, సర్వర్ పాషా మహమ్మద్‌లు పీహెచ్.డీ డిగ్రీని సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. యం.వి. పట్టాభి ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు. రాజస్థాన్ లోని సెంట్రల్ యూనివర్సిటీలిలో వీరు పీహెచ్.డీ పూర్తి చేశారు. – టీజేబీ సంగీత (ఆంగ్లశాస్త్ర విభాగం హెడ్ డా. సునీత కుమారి పర్యవేక్షణలో) – "వేగంగా అమ్ముడయ్యే వినిమయ వస్త్రాల వైపు గ్రామీణ వినియోగదారుల కొనుగోలు ప్రవర్తనను ప్రభావితం చేసే అంశాల సమగ్ర విశ్లేషణ" అనే అంశంపై – గొడుగు శిరీష (చరిత్ర విభాగం హెడ్ డా. నవనీత్ సింగ్ పర్యవేక్షణలో) – "టిప్పు సుల్తాన్ పరిపాలన , వచేసరమైన ప్రవృత్తుల్లో ఒక అధ్యయనం: మలబార్ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి" – సర్వర్ పాషా మహమ్మద్ (రాజనీతి శాస్త్ర విభాగం హెడ్ డా. సతీష్ కుమార్ పర్యవేక్షణలో) – "తులనాత్మక ఎన్నికల వ్యవస్థలు , ప్రజాస్వామిక పాలనలో వాటా తంత్రం" అనే అంశాలపై పరిశోధన చేశారు. వీరికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పట్టాభి మాట్లాడుతూ డాక్టరేట్ పట్టా అనేది అన్ని విధాలా కళాశాల అకడమిక్ అభివృద్ధికి మరియు పరిశోధన వైపు విద్యార్థులను ఉపయోగపడుతుందని తెలిపారు.

మీసేవ కేంద్రాలపై విచారణకు డిమాండ్

ములుగు అక్టోబర్ 30, విజన్ ఆంధ్ర ప్రతినిధి : శుక్రవారం మంగపేట మండలంలో మీసేవ కేంద్రాల నిర్వహణపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం, ఎస్ ఎఫ్ ఐ నాయకులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మంజూరైన గ్రామాల్లోనే కేంద్రాలు నడుస్తున్నాయా, లొకేషన్ మార్పులకు అనుమతులు ఉన్నాయా అనే అంశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గొప్ప వేణుగోపాల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి డిమాండ్ చేశారు.

ఘనంగా ప్రారంభమైన "సీకా" సంగీత, నృత్య ఉత్సవం

హైదరాబాద్ అక్టోబర్ 2026 విజన్ ఆంధ్ర (అకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ సాంస్కృతిక సంస్థ "సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్" (సీకా) తన 68వ వార్షిక సంగీత, నృత్యోత్సవ సాంస్కృతిక వైభవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. వారం రోజుల పాటు రస రమ్యంగా, నేత్రపర్వంగా నిర్వహించే ఈ సాంస్కృతిక కళా ఉత్సవం గురువారంనాడు రవీంద్ర భారతి మెయిన్ హాల్ సైఫాబాద్ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. సంగీత, నృత్య కళలను వ్యాప్తి చేయడంలో "సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్" చేస్తున్న కృషిని ఆయన ప్రశంశించారు. "సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్" అధ్యక్షులడు, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్. ఎస్. చక్రవర్తి 'సీకా' కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రముఖ కర్ణాటక సంగీత గాయని నిత్యాశ్రీ మహాదేవన్‌కు 'సంగీత సరస్వతి' బిరుదును ప్రదానం చేసి సత్కరించారు. ఈ సంగీత, నృత్యోత్సవంలో మొదటి సంగీత కచేరీని నిత్యాశ్రీ మహాదేవన్ చేసి అద్భుత భక్తి గీతాలను, కీర్తనలను సుమధురంగా పాడి ప్రేక్షకుల ప్రశంశలను అందుకున్నారు. నిత్యాశ్రీ మహాదేవన్‌కు వయోలిన్‌పై ఎం.ఎ. కృష్ణస్వామి, మృదంగంపై పరుపల్లి ఫల్గుణ్, ఘటంపై టి.పి. బాలసుబ్రహ్మణ్యం సహకారం అందించారు. ఆమె గంభీరనాట రాగంలోని 'శ్రీ విఘ్నరం భజే'తో కచేరీని ప్రారంభించి, ఆ తర్వాత భావ, రాగ యుక్తంగా గీతాలను ఆలపించి ఆహుతులను భక్తిపారవశ్యంలో విహరింపజేశారు. 'సీకా' ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.వి. రమణ వందన సమర్పణ చేయగా, కార్యదర్శి రంగనాథన్ ఈ కార్యకమాన్ని సమన్వయ పరిచారు.

కాప్రా, నాచారం సర్కిల్ పరిదిలో అడ్డు అదుపు లేని అక్రమ నిర్మాణాలు..!

- అక్రమ నిర్మాణాలన్ని అధికారుల అండదండలతోనే అంటున్న ప్రజలు..

- అక్రమ నిర్మాణాలు వెనుక బడా నాయకుల పేర్లు వాడుకుంటున్న యజమానులు..!

కాప్రా/ జూన్ 30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఉప్పల్ నియోజకవర్గం కాప్రా,నాచారం,సర్కిల్ పరిధిలలో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఈ అక్రమ కట్టడాలకు దాదాపు నాయకులు ఎం.ఎం.సి. అధికారుల అండదండలతోనే అంటూ ప్రజలు అభిప్రాయపడుతున్నారు ఎం.ఎం.సి. నిబంధనలకు తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ పెంట్ హౌస్ లు, అక్రమ నిర్మాణాలు చేస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మౌనం వెనుక మతలబ్ ఏమిటి అని వాపోతున్నారు బిల్డింగ్ నిర్మాణ అనుమతుల కొరకు దరఖాస్తు చేసి అనుమతులు రాకముందే నిర్మాణాలను ప్రారంభించటం విరుద్ధంగా ఉందని ఫిర్యాదులు చేసిన చలనం లేని అధికారులు అప్పుడప్పుడు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు కొన్ని నిర్మాణాలను కొనసాగిస్తున్నారన్నారు కొన్ని నిర్మాణాలను స్థానికుల ఒత్తిడి మేరకు పాక్షికంగా కూల్చిన వెంటనే తిరిగి నిర్మాణాలను కొనసాగిస్తున్నారు అధికారుల నుండి అనుమతులు రాకుండానే నిర్మాణాలు ప్రారంభించడం ఏమిటి అని స్థానికులు అధికారులను నిలదీస్తే వారికి నాయకుల అండదండలు ఉన్నాయని బహటంగానే అధికారులు బయట చెప్పటం విచిత్రంగా ఉందన్నారు అంతేకాదు వారు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులే వాకల్త పుచ్చుకోవడం చూస్తే మ్యామ్య ల మత్తులో జోగుతున్నారని అవగతమవుతున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

మియాపూర్ 100,101 సర్వే నంబర్ లలో భూములు ప్రభుత్వానివే అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల యం సి పి ఐ (యు)హర్షం

శేరిలింగంపల్లి. అక్టోబర్ 30: (విజన్ ఆంధ్ర ప్రతినిధి)ఎస్. విజయ్ కుమార్: మియాపూర్ రెవెన్యూ సర్వేనెంబర్ 100,101లో 550.39 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల యం సి పి ఐ (యు)పార్టీ హర్షాన్ని వ్యక్తపరుస్తుందని యం సి పి ఐ (యు)నాయకత్వం మియాపూర్,ముజాఫర్ అహ్మద్ నగర్ లోని యం సి పి ఐ (యు)కార్యాలయంలో పెట్టిన ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు.రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 100,101 లోని ఇది ఖచ్చితమైన ప్రభుత్వ భూమిని MCPI(U)పార్టీ నాలుగు దశాబ్దాలుగా భావ్య ప్రపంచానికి తెలియజేస్తూ వస్తుందని వీజూ×(ఖ) నాయకత్వం ప్రెస్ మీట్ లో తెలియజేశారు. 1986లో శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములు భూకబ్జాదారుల చేతులు అన్యా క్రతం అవుతున్నాయని, ప్రభుత్వ భూములను పేదలకు ఇళ్లస్థలా కింద పంపిణీ చేయాలని ప్రజా పోరాటం చేస్తున్న క్రమంలోని మియాపూర్ 100,101 లోని 550 ఎకరాల భూమి ప్రభుత్వాన్ని దేనని ఇటి భూమి ని భూ కబ్జాదారులు, కొందరు రియల్ ఎస్టేట్ వ్యక్తులు తప్పుడు డాక్యుమెంటు సృష్టించి రెవెన్యూ అధికారులతో కుమ్మకై పహాణి లో ప్రభుత్వ రికార్డులలో తమ పేర్లను నమోదు చేసుకొని ఇట్టి భూమి తమ దేదని భూ కబ్జాలకు పాల్పడ్డారు.ఈ భూమి ని భూ కబ్జాదారుల నుండి రక్షించాలని అనేకసార్లు నాయకత్వం అధికారులను ప్రభుత్వాలను విన్నవించుకున్నది అని గుర్తు చేశారు. 1994 లో MCPI(U)వ్యవస్థాపక నేత, ఆనాటి శాసనసభ్యులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ కబ్జాలకు గురి అవుతున్న ఇట్టి భూములపై శాసనసభలో చర్చ పెట్టిన క్రమంలో ఈ భూమి వ్యవహారం భూమి హక్కుదారులమంటూ రఫీ మునిసా బేగం వారసులు రహీమున్నీసా బేగం వారసుల మధ్య వివాదం వెలుగులోకి వచ్చింది.అప్పటికి ఈ ఇరువురి ఈ భూమిని వివిధ భాగాలుగా ప్రైవేటు సొసైటీ పేరుతో ఏర్పడ్డ వారికి విక్రయించారని ఇట్టి విషయాన్ని అనేకసార్లు ప్రభుత్వాలకు MCPI(U) తెలియజేసిందని గుర్తు చేశారు. 1994 – 95 లలో ఇరువురు అండ్ ప్రైవేట్ సొసైటీలు కోర్టుకు వెళ్లిన తర్వాత తదనంతరం ప్రభుత్వం ఇన్వాల్వ్ అయ్యి 2003లో ప్రభుత్వ భూమి అనీ ఉమ్మడి రాష్ట్ర హై కోర్ట్ తీర్పు వచ్చిందని తెలియజేశారు. ఇట్టి భూమి విషయాన్ని కోర్టులో ప్రభుత్వం కంటే ముందే MCPI(U) ప్రభుత్వ భూమి అని ఆనాడే తెలియజేసిందని దీని కాపాడుకోవడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించిన చరిత్ర MCPI(U) పార్టీకి ఉందని అన్నారు. కబ్జాదాల నుంచి ఈ భూమిని కాపాడే క్రమంలో 100 సర్వే నంబర్ లో స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ లాలో ఇంటి స్థలాల కింద అమర జీవులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్, తాండ్ర కుమార్ నాయకత్వంలో అనేకమందికి ఇళ్ల స్థలాలు కల్పించబడ్డాయని తెలియచేశారు. వాటికి చట్ట ప్రకారంగా గుర్తించేందుకు ప్రభుత్వాలతో పోరాడుతూ వస్తున్నామని గుర్తు చేశారు. మిగిలిన వందలాది ఎకరాలలో వివిధ సొసైటీల పేరుతో మరియు వ్యక్తిగత కబ్జాదారులు కూడా భూమిని కబ్జా చేశారని వారు ఆరోపించారు. 23 ఏళ్ల తర్వాత ఇట్టి భూమి ప్రభుత్వానికి అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల MCPI(U) పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందని తెలియజేశారు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి భూమిని ప్రజలకు ఇళ్ల స్థలాల కింద పంపిణీ చేయాలని, ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని ప్రైవేటు వ్యక్తులకు,సంస్థలకు, పెట్టుబడిదారులకు అంటకట్ట రాదని 100 సర్వే నెంబర్లో దశాబ్దాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఉన్న పేదల ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలని చట్టబద్ధత చేయాలని వారు డిమాండ్ చేశారు. కానీ ఈ 550 ఎకరాల భూమిని విక్రయిస్తామని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 24 గంటలు గడవక ముందే ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భూమిని అమ్మేసి అయిన ప్రజా పాలన కొనసాగిస్తామని ప్రకటించడం చాలా విచార కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఇంతటి ప్రభుత్వ భూమి ఇన్ని ఎకరాలలో ఉండి అది రాష్ట్ర ప్రజలకు ప్రజాప్రయోజనాలకు కాకుండా ప్రైవేటు వ్యక్తులకు సొమ్ము చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు. ప్రైవేటు వ్యక్తులకు కొమ్ము కాస్తూ కోట్లాది రూపాయల ఆదాయం సమకూర్చే వైపు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకుండా భవిష్యత్తు తరాలకు ప్రజా ప్రయోజనాల కోసం ఈ భూమిని కాపాడుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనియెడల ప్రజలకు ఈ భూమి దక్కే వరకు MCPI(U) ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ లో MCPI(U) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరత్ నాయక్, పల్లె మురళి, కమిటీ సభ్యులు జి శివాని,బి కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థానం తీర్పును గౌరవిస్తూ అమాయక కుటుంబాలకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి.అక్టోబర్ 30: (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఎస్. విజయ్ కుమార్ : మియాపూర్ సర్వే నంబర్ 100 భూములపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రశాంత్ నగర్ కాలనీ లో నివసిస్తున్న నివాసితులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నివసిస్తున్నాం అని, సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఆందోళనకు కు గురవడం జరిగినది అని, మా అందరి సమస్య ను మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య ను పరిష్కరించి మాకు అండగా నిలవాలని పిఎసి చైర్మన్ కి వినతిపత్రం ద్వారా తెలియచేయడం జరిగినది అదేవిధంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల తప్పులకు సామాన్య ప్రజలు బలికావాలా? మియాపూర్ సర్వే నంబర్ 100 భూములపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కొన్ని ఆవేదనతో కూడిన ప్రశ్నలు... మియాపూర్ సర్వే నంబర్ 100 భూముల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనే, ఈ భూములను నమ్ముకుని తమ జీవితకాల కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టిన వేలాది సామాన్య కుటుంబాల పరిస్థితిని కూడా మనం ఆలోచించాలి. 1954 నుంచి 1979 మధ్య కాలంలో రెవెన్యూ రికార్డుల్లో జరిగిన మార్పులు, అవకతవకలకు బాధ్యులు ఎవరు? వాటిని అప్పటి ప్రభుత్వ అధికారులు ఎందుకు గుర్తించలేకపోయారు? ఒకవైపు రెవెన్యూ శాఖ భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లను అనుమతించింది. మరోవైపు ప్రభుత్వ సంస్థ అయిన హుడా (నఖణూా) లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వ శాఖలు ఇచ్చిన అనుమతులను నమ్మి 1993 ప్రాంతంలో ఎంతోమంది సామాన్యులు ఈ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేశారు. వారిలో అధిక శాతం మంది సింగరేణి, హెచ్‌ఎంటీ, ఆల్విన్, హెచ్‌ఏఎల్, ఐడీపీఎల్, బీడీఎల్ ,ఝశ్రీ వంటి సంస్థల్లో పనిచేసిన కార్మికులు, చిన్న ఉద్యోగులు, దిగువ మధ్యతరగతి కుటుంబాలవారే. వారేమీ భూకబ్జాదారులు కాదు. భూముల చరిత్ర తెలియని సామాన్యులు. తమ జీతాల్లో నుంచి రూపాయి రూపాయి కూడబెట్టి, అప్పులు చేసి, పదవీ విరమణ ప్రయోజనాలను వెచ్చించి, తమ పిల్లలకు ఒక చిన్న ఇల్లు ఉండాలనే ఆశతో ప్లాట్లు కొనుగోలు చేసినవారు. ప్రభుత్వ రికార్డులను నమ్మడం వారు చేసిన తప్పా? ప్రభుత్వ సంస్థలు ఇచ్చిన అనుమతులను విశ్వసించడం నేరమా? దశాబ్దాల తర్వాత ఆ భూములు ప్రభుత్వానివని తేలితే, వాటిని కొనుగోలు చేసిన అమాయకుల జీవితకాల పొదుపు పరిస్థితి ఏమిటి? ప్రభుత్వ శాఖల స్థాయిలో జరిగిన తప్పులు, రికార్డుల అవకతవకలు, పర్యవేక్షణ లోపాలకు సామాన్య ప్రజలే మూల్యం చెల్లించాలా? ఈ రోజు ఎంతోమంది కుటుంబాలు తమకు ఉన్న ఏకైక ఆస్తిని కోల్పోయే భయంతో ఉన్నాయి. కొందరికి సొంత ఇల్లు తప్ప మరో ఆధారం లేదు. జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తి ప్రశ్నార్థకమైతే, ఆ కుటుంబాల భవిష్యత్తుకు భరోసా ఎవరు? సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వ భూముల యాజమాన్యాన్ని నిర్ధారించింది. కానీ ప్రభుత్వ వ్యవస్థను నమ్మి భూములు కొనుగోలు చేసిన అమాయక ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే కాదా? ప్రభుత్వం ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, అప్పటి రికార్డుల మార్పులు, అనుమతులు, రిజిస్ట్రేషన్లలో జరిగిన లోపాలను గుర్తించాలి. నిజమైన కొనుగోలుదారులను గుర్తించి, చట్టపరంగా సాధ్యమైన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలాలు లేదా ఇతర న్యాయమైన పునరావాస మార్గాలను పరిశీలించాలి. ప్రభుత్వ భూములను కాపాడటం ఎంత ముఖ్యమో, ప్రభుత్వ వ్యవస్థను నమ్మి తమ కష్టార్జితాన్ని కోల్పోయిన అమాయక కుటుంబాలను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యం.

చివరిగా ఒకే ఒక్క ప్రశ్న...

నాడు ప్రభుత్వ అధికారుల తప్పిదాల కారణంగా నేడు వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తే, అదే ప్రభుత్వం వారికి న్యాయం చేయదా? న్యాయస్థానం తీర్పును గౌరవిద్దాం... అమాయక కుటుంబాలకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కాలనీ వాసులు పిఎసి చైర్మన్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ మాట్లాడుతూ న్యాయస్థానం తీర్పు ను గౌరవించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని, అమాయక కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రశాంత్ నగర్ కాలనీ వాసుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళతానని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని, ఎవరు ఆందోళన చెందవద్దు అని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చైర్మన్ గాంధీ తెలిపారు

డాక్టర్. హోమి.జే. బాబా 117వ. జయంతి సంస్మరణ సభ..!

- తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో..!

కాప్రా/అక్టోబర్ –30(విజన్ ఆంధ్ర ప్రతినిధి) డాక్టర్. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ హోమీ జే బాబా ఫంక్షన్ హాల్ లో డాక్టర్. హోమి జే బాబా 117వ. జయంతి కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డాక్టర్. హోమి జే బాబా భారతదేశం అణురంగంలో శాంతియుత ప్రయోజనాల కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. దేశ స్వావలంబన కొరకు జీవితకాలం కృషి చేశారని అన్నారు. అణు శక్తి రంగంలోనే కాకుండా ఎలక్ట్రానిక్స్ రంగులోను, భౌతిక శాస్త్రంలోనూ ఎన్నో ప్రయోగాలు చేసి నూతన ఆవిష్కారాలు చేశారని చెప్పారు. వారి కృషి ఫలితంగా వచ్చిన ఎన్.ఎఫ్.సి, ఈ..సీ.ఐ.ఎల్ సంస్థల ద్వారా మొత్తం మన ఏరియా అంతా సుభిక్షంగా తయారైందని అన్నారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ డాక్టర్.హోమీ జే బాబా ఉన్నతమైన పార్సీ కుటుంబంలో జన్మించినప్పటికీ భారతదేశ ఔన్నత్యాన్ని నిలపడం కోసం సామాన్య ప్రజలకు విజ్ఞాన ఫలాలు అందించడం కొరకు సుదీర్ఘకాలం కృషి చేశారని చెప్పారు. లండన్ లో ఉన్నత చదువు చదివినప్పటికీ భారతదేశంలో పూర్తి సామర్థ్యం తోటి ప్రజా అనుకూల ఆవిష్కరణలు చేశారని చెప్పారు. డాక్టర్. ఏ.ఎస్.రావు హోమి.జే.బాబా ను తన గురువుగా అన్ని సందర్భాల్లో చెప్పే వారిని చెప్పారు. స్వాతంత్ర అనంతరం దేశాన్ని అభివృద్ధి పరచాలంటే అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించాలని దాని కోసం అహర్నిశలు కృషి చేశారు. భారతదేశం అణురంగంలో అభివృద్ధి ఇవ్వడం ఇష్టపడని అమెరికా సీఐఏ కుట్రతో విమాన ప్రమాదంలో చంపేశారని చెప్పారు. హోమీ జయంగీర్ బాబా విజ్ఞానం ఒకటే కాకుండా కళా రంగంలోనూ కూడా ఆయనకు ప్రవేశం ఉందని చెప్పారు. భారతదేశంలో ప్రసిద్ధి చెందిన కళాకారుల సంస్థ ఇష్టా పేరును ఆయనే ప్రతిపాదించారని చెప్పారు. ప్రజా జీవనంలో ప్రజలకు అందుబాటులో ఉండే జీవనశైలి గలిగిన గొప్ప దార్శనీకుడని అన్నారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ దేశం గౌరవించదగ్గ గొప్ప మహనీయునికి భారతరత్న ఇవ్వాల్సింది పోయి ఇప్పటికీ అమెరికా లాంటి ప్రభుత్వాలకు వెరసి ఆయనకు ఇప్పటివరకు భారతరత్న ఇవ్వలేదని అన్నారు. ఈసీఐఎల్ నిర్మాత డాక్టర్. ఏ.ఎస్ రావు కూడా డాక్టర్.హోమీ.జే. బాబాకు భారతరత్న రాలేదని ఎంతో బాధపడ్డారు అని అన్నారు. అనంతరం హాజరైన పెద్దలు స్కూలు విద్యార్థులు హోమియో బాబా విగ్రహానికి పూలను వేసి నివాళు లర్పించారు. అమర్ రహే డాక్టర్ హోమీ జే బాబా అని నినాదాలు చేశారు. అనంతరం స్ఫూర్తి గ్రూప్ నాయకులు జి. శివరామకృష్ణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.నాయకులు కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి , చల్లా లీలావతి, శారద, శ్రావణ్ కుమార్, బాలు, ప్రభాకర్, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ, పాషా, సత్యనారాయణ, సదాశివ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాయి-సుధీర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహనా సదస్సు..!

కాప్రా/అక్టోబర్–30 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : సాయి–సుధీర్ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, రోజువారీ జీవితంలో ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కోవడంపై అవగాహన కల్పించేందుకు "దైనందిన జీవితంలో మనస్తత్వశాస్త్రం: ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన" అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్నాలిస్ మెంటల్ వెల్నెస్ సెంటర్ వ్యవస్థాపకురాలు శ్రీమతి శ్రావ్య రాగ పెంమెత్స , సాయిరాం రామావత్, క్లినికల్ సైకాలజిస్ట్ శివాంగి, క్లినికల్ సైకాలజిస్ట్ పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన మధ్య ఉన్న సంబంధాన్ని వివరిస్తూ, అతిగా ఆలోచించడం, ప్రతికూల ఆలోచనలు, ఆత్మవిశ్వాస లోపం, స్వీయ అవగాహన, భావోద్వేగ నియంత్రణ, నిర్ణయాలు తీసుకోవడంలో ఎదురయ్యే సవాళ్లు, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల చైర్పర్సన్ డా. ఆర్. ఉషారాణి విద్యార్థులకు ఈ సదస్సులో నేర్చుకున్న మానసిక పద్ధతులను తమ దైనందిన జీవితంలో ఆచరిస్తూ ఒత్తిడిని తగ్గించుకోవాలని, ప్రతికూల ఆలోచనలను అధిగమించి సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సంపూర్ణ వికాసం, మానసిక ఆరోగ్యం, భావోద్వేగ శ్రయస్సుకు ప్రధాన్యత నిస్తూ సాయి–సుధీర్ కళాశాల చేపడుతున్న కార్యక్రమాల్లో ఈ సదస్సు ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

పట్టభద్రుల ఓటర్ల నమోదు పారదర్శకంగా జరగాలి

- సిఈఓ సుదర్శన్ రెడ్డి

అల్వాల్, అక్టోబర్ 30 , విజన్ ఆంధ్ర: పట్టభద్రుల ఓటర్ల నమోదు పారదర్శకంగా జరగాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఈఓ) సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేం దర్ రెడ్డిలతో కలిసి ఆయన, పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ మపై సమీక్షించారు. ఈ సదర్భంగా సిఈఓ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటర్ల నమోదు సజావుగా నిర్వహించడం జరుగు తుందా అని ప్రశ్నించారు. దీని పురోగతిపై ఆయన ఆరా తీసారు. క్షేత్రస్థాయిలో నమోదు ప్రక్రియ పరిశీలన లో బిఎల్ ఓలకు ఏవైనా సమస్యలు ఎదురవు తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పట్ట భద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించా లని సూచించారు. దరఖాస్తు దారులు సమర్పించిన ఫారం 18, డిగ్రీ సర్టిఫికెట్, తత్సంబ ధమైన ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ఓటరుగా నిర్ణారించాల న్నారు. తప్పుడు ధృవ పత్రాలను సమర్పించి నట్లయితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుం టామని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్,అల్వాల్ ఎంఆర్ఓ రాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చిత్తరయ్య కాలనీలో రోడ్లు వేయిస్తాం

- ఎంఎంసీ అధికారులు

అల్వాల్, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30: చిత్తరయ్య కాలనీలో రోడ్లు వేయిస్తామని ఎంఎంసీ అధికారులు తెలిపారు. శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంఎంసీ అధికారులు చిత్తరయ్య కాలనీని సందర్శించారు. ఇకనైనా తమ కాలనీలో రోడ్లు వేయించాలని చిత్తరయ్య కాలనీ సభ్యులు, అధికారులను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన అధికారులు మాట్లాడుతూ...తప్పకుండా మీ కాలనీలో త్వరలో రోడ్లు వేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నవీన్, కాలనీ వాసులు కృష్ణారావు, నాయర్, బాలమల్లు, ప్రకాష్ గౌడ్, జనార్దన్, విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఈ పాపానికి బాధ్యులు ఎవరు?

మూగజీవాల ప్రాణాలంటే అంత నిర్లక్ష్యమా?

- కుక్కల దాడిలో లేత దూడ మృతి..
- ఫోన్ చేసినా స్పందించని సంచార పశు వైద్యశాల సిబ్బంది
- వస్తున్నాం.. వస్తున్నాం.. చివరకు దూడ ప్రాణమే పోయింది!
- తల్లి ఆవు కళ్లముందే బిడ్డ మృతి.. మృతదేహం వద్దే తల్లి నిరీక్షణ..
- మున్సిపల్ సిబ్బందితో పూడ్చిపెట్టించిన కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ

15వ డివిజన్‌లో హృదయవిదారక ఘటన..

కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర) మనుషుల నిర్లక్ష్యానికి మూగజీవాలు ఎంతటి మూల్యం చెల్లించుకోవాలి? బాధ్యత ఎవరిది? తప్పు ఎవరిది? ఎన్నిసార్లు హెచ్చరించినా మారని పశువుల యజమానుల తీరు.. సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం.. అత్యవసర సమయంలో స్పందించాల్సిన సేవల కాలయాపన.. వెరసి మరో అమాయక జీవి ప్రాణం గాలిలో కలిసింది. అప్పుడే ఈ లోకంలోకి అడుగుపెట్టిన ఓ లేత దూడ వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.

రోడ్లపైనే పశువులు.. యజమానులకేమీ పట్టదా?

పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో ఆవులను యథేచ్ఛగా వదిలేస్తున్న పరిస్థితి నిత్యకృత్యంగా మారింది. రోడ్లపై పశువులను వదలకూడదని అధికారులు పలుమార్లు హెచ్చరించినా కొందరు యజమానుల తీరు మాత్రం మారడం లేదు. తమ పశువులను ఇళ్ల వద్ద లేదా తగిన ప్రదేశాల్లో ఉంచుకోవాల్సిన బాధ్యతను విస్మరించి రోడ్లపైనే వదిలేస్తున్నారు. దీంతో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు ఎదురవడమే కాకుండా పశువుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. మున్సిపల్ అధికారులు అప్పుడప్పుడు రోడ్లపై తిరుగుతున్న పశువులను పట్టుకుని తీసుకెళ్తున్నప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు. పట్టుకున్న పశువులను తిరిగి వదిలేయడం, యజమానులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల అదే పరిస్థితి మళ్లీ పునరావృతమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇదే నిర్లక్ష్యానికి నిదర్శనంగా 15వ డివిజన్‌లో చోటుచేసుకున్న ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. అప్పుడే జన్మించిన ఓ లేత దూడపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దూడ ప్రాణాపాయ స్థితిలో ఉందని సమాచారం తెలుసుకున్న 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ వెంటనే స్పందించారు. ఆలస్యం చేయకుండా దూడకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో 1962 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. అయితే ఇక్కడే అసలు నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. కార్పొరేటర్ ఎన్నిసార్లు ఫోన్ చేసినా హెల్ప్‌లైన్ సిబ్బంది నుంచి వస్తున్నాం.. వస్తున్నాం అనే సమాధానమే వచ్చిందని సమాచారం. దూడ ప్రాణాపాయ స్థితిలో ఉందని పదేపదే తెలియజేసినా సకాలంలో అక్కడికి చేరుకుని చికిత్స అందించలేకపోయారు. చివరకు ఆ లేత దూడ ప్రాణాలు కోల్పోయింది. దూడ మరణించిన తర్వాత కూడా హెల్ప్‌లైన్ సిబ్బంది అక్కడికి చేరుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

ఫోన్ చేసినా ప్రయోజనం లేకపోయిందా?

అత్యవసర పరిస్థితుల్లో మూగజీవాలకు వైద్య సహాయం అందించేందుకు అందుబాటులో ఉండాల్సిన హెల్ప్‌లైన్ సేవలు సమయానికి స్పందించకపోతే ఇక వాటి ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న దూడకు సకాలంలో చికిత్స అందించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదా? సమాచారం అందుకున్నప్పటి నుంచి సిబ్బంది అక్కడికి చేరుకునే వరకు ఎంత సమయం పట్టింది? ఎందుకు ఆలస్యమైంది? ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడానికి కారణాలేమిటి? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

బిడ్డ మృతదేహం వద్దే తల్లి ఆవు.. కంటతడి పెట్టించిన దృశ్యం!

ఇంకా లోకాన్ని పూర్తిగా చూడని ఆ పసిప్రాణం కుక్కల దాడికి బలవడం అత్యంత బాధాకరం. తన బిడ్డను కాపాడుకోలేని పరిస్థితిలో తల్లి ఆవు దూడ మృతదేహం పక్కనే నిలబడిపోయింది. తన కళ్లముందే ప్రాణాలు కోల్పోయిన బిడ్డను విడిచిపెట్టలేక, దూడ మృతదేహం వద్దే కాపలాగా నిలిచిన తల్లి ఆవు దృశ్యం అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. మనుషులైనా, మూగజీవాలైనా తల్లికి బిడ్డపై ఉండే ప్రేమ ఒకటేనని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది. తన బిడ్డను కోల్పోయిన ఆ తల్లి ఆవు బాధను మాటల్లో చెప్పలేకపోయినా, దూడ మృతదేహం వద్ద నుంచి కదలకుండా నిలబడిన తీరు ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది.

యజమాని ఎక్కడ? బాధ్యత తీసుకునేవారు లేరా?

మరోవైపు, దూడకు సంబంధించిన యజమాని అక్కడికి వచ్చి కనీసం పట్టించుకోకపోవడం స్థానికులను మరింత ఆవేదనకు గురిచేసింది. పశువులను పెంచుతున్నప్పుడు వాటి సంరక్షణ బాధ్యతను కూడా యజమానులు తీసుకోవాలి. పశువులను రోడ్లపై వదిలేసి తమ బాధ్యత తీరిపోయిందనుకోవడం ఎంతవరకు సమంజసం? పశువుల వల్ల ఏదైనా ప్రమాదం జరిగినా, అవి అనారోగ్యానికి గురైనా, ఇతర జంతువుల దాడికి గురైనా బాధ్యత తీసుకోవాల్సింది ఎవరు? పశువులను పెంచడం అంటే కేవలం వాటి ద్వారా ప్రయోజనం పొందడమే కాదు.. వాటి ఆహారం, ఆరోగ్యం, భద్రతను చూసుకోవడం కూడా యజమానుల బాధ్యతేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

చివరకు మున్సిపల్ సిబ్బందే దూడకు అంతిమ వీడ్కోలు..

దూడ మరణించిన తర్వాత కూడా యజమాని పట్టించుకోని పరిస్థితిలో 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ చొరవ తీసుకున్నారు. మృతదేహాన్ని అక్కడి నుంచి తొలగించి తీసుకెళ్లి పూడ్చిపెట్టేలా మున్సిపల్ సిబ్బందితో చర్యలు చేపట్టారు. కనీసం దూడ మృతదేహాన్ని కూడా పట్టించుకునే వారు లేకపోవడంతో మున్సిపల్ సిబ్బందే దానిని తీసుకెళ్లి పూడ్చిపెట్టాల్సి వచ్చింది. ప్రాణాలతో ఉన్నప్పుడు ఆదుకునేందుకు సకాలంలో స్పందించని వ్యవస్థ.. ప్రాణాలు కోల్పోయిన తర్వాత మృతదేహాన్ని తొలగించే పరిస్థితి రావడం విచారకరం.

బాధ్యత ఎవరిది.. సమాధానం చెప్పాల్సింది ఎవరు?

ఈ ఘటనలో అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

1. పశువులను రోడ్లపై వదిలేస్తున్న యజమానులపై అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు?
2. ఎన్నిసార్లు పట్టుకున్నా మళ్లీ పశువులు రోడ్లపైకి ఎలా వస్తున్నాయి?
3. పశువులను పట్టుకుని వదిలేయడమేనా మున్సిపల్ అధికారుల బాధ్యత?
4. ప్రాణాపాయ స్థితిలో ఉన్న దూడ గురించి సమాచారం ఇచ్చినా హెల్ప్‌లైన్ సిబ్బంది ఎందుకు సకాలంలో స్పందించలేదు?
5. వస్తున్నాం అని చెప్పిన సిబ్బంది దూడ చనిపోయే వరకు ఎందుకు చేరుకోలేకపోయారు?
6. అత్యవసర సమయంలో మూగజీవాలకు వైద్యం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయా?
7. వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
8. మూగజీవాల సంరక్షణకు యజమానుల్లో బాధ్యత పెంచేందుకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

ఇప్పటికైనా మేల్కొనాలి.. మరో మూగజీవి ప్రాణం పోకుండా చూడాలి!

ఒకవైపు రోడ్లపై పశువుల సంచారం, మరోవైపు వీధి కుక్కల బెడద.. ఈ రెండింటి మధ్య మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. మనుషుల నిర్లక్ష్యానికి మూగజీవాలు బలికాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉంది. రోడ్లపై పశువులను వదిలే యజమానులను గుర్తించి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలి. పట్టుకున్న పశువుల వివరాలను నమోదు చేసి, వాటి యజమానుల నుంచి బాధ్యత తీసుకోవాలి. వీధి కుక్కల నియంత్రణకు చట్టబద్ధమైన, మానవతాపూర్వక చర్యలు చేపట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో మూగజీవాలకు తక్షణ వైద్యం అందించే వ్యవస్థను బలోపేతం చేయాలి. అనిమల్ హెల్ప్‌లైన్‌కు వచ్చిన ఫిర్యాదులపై సకాలంలో స్పందించేలా పర్యవేక్షణ ఉండాలి. ఒక అమాయక దూడ ప్రాణం పోయిన తర్వాత స్పందించడం కాదు.. మరో మూగజీవి ప్రాణం పోకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి, అనిమల్ హెల్ప్‌లైన్ స్పందనలో జరిగిన జాప్యంపై వివరణ ఇవ్వాలి. చివరిగా ఒక్క ప్రశ్న.. ఆవులను రోడ్లపై వదిలేసే యజమానుల నిర్లక్ష్యానికి, అత్యవసర సమయంలో స్పందించని వ్యవస్థకు మూగజీవాలు ఇంకా ఎన్ని ప్రాణాలు బలివ్వాలి? మూగజీవాల ప్రాణాలకు విలువ లేదా? ఈ పాపానికి బాధ్యులు ఎవరు?

'విజన్ ఆంధ్ర' కథనానికి సంచలన స్పందన...

పెన్‌పహాడ్‌లో బెల్ట్ షాపుల బంద్!

- దీపావళి నుంచి సంపూర్ణ మద్యపాన నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే ₹25,000 జరిమాన
- చిన్న ఊరిలో 14 బెల్ట్ షాపులపై సర్పంచ్ ఆగ్రహం
- యువత ప్రాణాలు, ఆరోగ్యం కాపాడటమే ధ్యేయం

విజన్ ఆంధ్ర

బడి, గుడి పక్కనే 'బెల్టు' భాగోతం!

పెన్‌పహాడ్, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర): "బడి గుడి ప్రక్కనే బెల్టు బాగోతం" శీర్షికన 'విజన్ ఆంధ్ర' దినపత్రికలో ప్రచురితమైన కథనం క్షేత్రస్థాయిలో పెను సంచలనం సృష్టించింది. ఈ అక్రమ మద్యం దందాపై 'విజన్ ఆంధ్ర' సామాజిక బాధ్యతతో నిలదీసిన తీరుకు పెన్‌పహాడ్ గ్రామ పంచాయతీ తక్షణమే స్పందించింది. గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శుక్రవారం పాలకవర్గం అత్యవసరంగా సమావేశమై చారిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదించింది. 'విజన్ ఆంధ్ర' పత్రిక ఎత్తిచూపిన బెల్టు బాగోతాన్ని పూర్తిగా నిర్మూలిస్తూ, గ్రామంలో సంపూర్ణంగా మద్యపానాన్ని నిషేధిస్తున్నట్లు సర్పంచ్ ఒగ్గు రవి స్పష్టం చేశారు. అర్ధరాత్రి వరకు, మళ్లీ తెల్లవారుజామున 5 గంటల నుంచే యువత బెల్ట్ షాపుల వైపు వెళ్తూ ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 2200 ఓట్లు ఉన్న గ్రామంలో 14 బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే అక్రమ మద్యం ఎంత జోరుగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. 'విజన్ ఆంధ్ర' వార్త ద్వారా ఈ దారుణ పరిస్థితి వెలుగులోకి వచ్చిందని, మద్యానికి బానిసలై అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్న తరుణంలో ఈ కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదని తెలిపారు. రాబోయే దీపావళి పండుగ నుంచి గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే ₹25,000 భారీ జరిమానా విధిస్తామని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. కేవలం జరిమానాతోనే ఆగకుండా, అక్రమంగా మద్యం అమ్మేవారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఊరిని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు యువత, మహిళలు,గ్రామ పెద్దలు ఈ నిర్ణయానికి సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలపై గళం విప్పి, గ్రామంలో ఇంతటి సామాజిక మార్పునకు కారణమైన 'విజన్ ఆంధ్ర' దినపత్రిక యాజమాన్యానికి, విలేకరుకు గ్రామ ప్రజల తరపున సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీ కార్యదర్శి జి.నాగరాజు, వార్డు సభ్యులు ఎడవల్లి సతీష్, షేక్ గులాం హుస్సేన్, సన్నాయిల సైదులు, ఒగ్గు వీరయ్య, ఒగ్గు తిరుపతమ్మ, కరోబార్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే భవిష్యత్తు అంధకారమే

- కఠిన చర్యలు తప్పవని ఎస్పీ జానకి హెచ్చరిక

- సీనియర్లు దార్శనికులు కావాలి, దండనాధికారులు కాదు
- ర్యాగింగ్ రహిత క్యాంపస్ మన బాధ్యత
- భయపడకుండా ఫిర్యాదు చేయండి

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 30: వైద్య విద్యను అభ్యసించే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన పవిత్రమైన క్యాంపస్‌లో ర్యాగింగ్‌కు ఏమాత్రం తావు లేదని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ ఖరాఖండిగా హెచ్చరించారు. స్నేహం పేరుతో, పరిచయం పేరుతో తోటి విద్యార్థులను అవమానించడం, మానసికంగా, శారీరకంగా వేధించడం అనేది చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. శుక్రవారం ఎస్.వి.ఎస్. డెంటల్ కాలేజీలో మొదటి మరియు రెండవ సంవత్సరం డెంటల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల జీవితాలపై పడే తీవ్ర ప్రభావం, చట్టపరమైన పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు.

సస్పెన్షన్ నుంచి బహిష్కరణ వరకు, పోలీసు కేసులు కూడా

ర్యాగింగ్‌కు పాల్పడినట్లు నిర్ధారణ అయితే కళాశాల యాజమాన్యం తరపున కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని, నేర తీవ్రతను బట్టి పోలీసు కేసులు కూడా నమోదు చేస్తామని ఎస్పీ జానకి స్పష్టం చేశారు. యాంటీ ర్యాగింగ్ నిబంధనల ప్రకారం సస్పెన్షన్, పరీక్షలకు అనర్హత, హాస్టల్ నుంచి తొలగింపు, భారీ జరిమానా, కళాశాల నుంచి పూర్తి బహిష్కరణ వరకు శిక్షలు ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా దాడి, బెదిరింపు, అసభ్య ప్రవర్తన, వేధింపులకు పాల్పడితే భారతీయ న్యాయ సంహితతో పాటు సంబంధిత ప్రత్యేక చట్టాల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఒక్క క్షణం సరదా కోసం చేసే పని, జీవితాంతం పశ్చాత్తాపపడేలా చేస్తుందని విద్యార్థులను హెచ్చరించారు.

సీనియర్లే మార్గదర్శకులు కావాలి

విద్యార్థి దశ అనేది జీవితంలో అత్యంత కీలకమైన, నిర్ణయాత్మకమైన సమయమని ఎస్పీ అన్నారు. ముఖ్యంగా డాక్టర్లు కావాలనుకునే విద్యార్థుల్లో క్రమశిక్షణ, మానవత్వం, సేవాభావం, పరస్పర గౌరవం అనే విలువలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు అన్నదమ్ముల్లా, అక్కచెల్లెళ్లల్లా మార్గదర్శకులుగా నిలవాలే తప్ప, వారిని భయపెట్టేవారిగా, అవమానించేవారిగా మారకూడదన్నారు. బలవంతంగా పనులు చేయించడం, వింత పేర్లతో పిలవడం, బహిరంగంగా అవమానించడం, శారీరకంగా, మానసికంగా హింసించడం ఏ రూపంలోనూ చేయకూడదని ఆదేశించారు. పరిచయం చేసుకోవడం, స్నేహపూర్వకంగా మాట్లాడటం, చదువులో, ప్రాక్టికల్స్ లో సహకరించడం అనేది మంచి సంప్రదాయమని, అయితే ఆ పేరుతో హద్దులు దాటితే అది నేరుగా ర్యాగింగ్ కిందికే వస్తుందని వివరించారు. ర్యాగింగ్ కు గురైన విద్యార్థిలో భయం, ఆత్మన్యూనతాభావం, తీవ్ర మానసిక ఒత్తిడి ఏర్పడి, చదువు పూర్తిగా దెబ్బతింటుందని, కొన్నిసార్లు విద్యార్థులు కాలేజీనే మానేసే దుస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

భయం వదిలి, ఫిర్యాదు చేయండి

ర్యాగింగ్‌కు గురైన ఏ విద్యార్థి అయినా భయపడాల్సిన అవసరం లేదని, వెంటనే ధైర్యంగా కళాశాల యాజమాన్యానికి, యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. బాధితుడి పేరు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ర్యాగింగ్ జరుగుతుంటే చూసి చూడనట్లు వెళ్లిపోవడం కూడా అంతే తప్పని, అది పరోక్షంగా నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుందని పేర్కొన్నారు. ర్యాగింగ్ రహిత విద్యాసంస్థను నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్నేహం, సహకారం, క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తయారు చేయడంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని ఆమె ఆకాంక్షించారు. మీరంతా మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆశీర్వదించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్.వి.ఎస్. ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ కె. వెంకట్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మునిశేఖర్, అడ్వకేట్ రవికుమార్ యాదవ్, అధ్యాపకులు, మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు కలిపి సుమారు 200 మంది పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లపై బియ్యం డీలర్ల పై ఉక్కు పాదం

- హద్దులు మీరితే లైసెన్సులు రద్దు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 30 అక్టోబర్ (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లాకలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ ప అధ్యక్షతన ప్రైస్ మానిటరింగ్ కమిటీ సమావేశము జరిగినది అట్టి సమావేశమునకు కమిటీ సభ్యులైన జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజరు పౌరసరఫరాల సంస్థ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి తదితరులు అలాగే జిల్లాలోని బియ్యం హోల్సేల్ డీలర్లు రిటైల్ డీలర్లు రైస్ మిల్ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో బహిరంగ మార్కెట్లో బియ్యం యొక్క ధరలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఏ వ్యాపారి అయినా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసి అధిక ధరలకు అమ్మినట్లయితే అట్టివారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారము తగు చర్య తీసుకొనబడుతుందని హెచ్చరించారు అలాగే రైస్ మిల్ సంఘ ప్రతినిధులను కూడా బియ్యం ధరలు పెరగకుండా చూడాలని ఇట్టి విషయంలో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరినారు బియ్యం ట్రేడర్లను వారిని కూడా అధిక మొత్తంలో స్టాకును అక్రమ నిల్వ చేయకుండా చూడాలని వారి వద్ద ఉన్న స్టాక్ వివరములు అన్ని కూడా తగు రిజిస్టర్ లో పొందుపరచాలని ఇట్టి ఆదేశంలు పాటించని వారిపై చట్ట ప్రకారం తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.